: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
శ్రీకాకుళం

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

26-6-2025
గురువారం సంపుటి: 31
సంచిక: 145 పేజీలు: 16
వెల: 6.50



# శుభాంశు శుక్లా అంతరిక్ష యానం

## మరో ముగ్గురితో కలిసి వ్యోమయాత్ర

## నేడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం

## రాకేష్ శర్మ తర్వాత చరిత్ర సృష్టిస్తున్న శుభాంశు

## అభినందలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

**న్యూయార్క్,జూన్ 25:** భారత అంతరిక్ష యాత్రల చరిత్రలో మరో మైలురాయి ఆవిష్కృతమైంది. భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా యాక్సియం4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా పయనమయ్యారు. ఈ అంతర్జాతీయ బృందానికి ఆయన సారథ్యం వహిస్తున్నారు. ఈ చారిత్రాత్మక ప్రయోగం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేస్తూ శుభాంశుశుక్లాకు, మిషన్ బృందానికి అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ, "భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా >>2

# పెట్టుబడులు రావాలి, పేదరికం పోవాలి



- వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే భారీ ప్రోత్సాహకాలు
- సమాజంలో అసమానతలు తొలగించడమే లక్ష్యం
- రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి
- ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు



బుధవారం విజయవాడలో ఫిక్కీ జాతీయకార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, పాల్గొన్న ఫిక్కీ ప్రతినిధులు

**విజయవాడ.జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ పురోగతిలో ఐటీ కీలక పాత్ర పోషిస్తోందని సిఎం చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీని ముందుకు తీసుకెళ్లడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. రానున్న రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ రకాల డ్రోన్స్ అభివృద్ధితో మానవాళికి అనేక రకాలైన సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో సిఎం పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏయే రంగా లపై ఉన్నాయనే విషయాన్ని కూడా పెట్టుబడి దారుల దృష్టికి తీసుకెళ్లారు. పాలసీ మేకర్‌గా పేద రికం లేని సమాజాన్ని భావితరాలకు అందివ్వడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పేదలకుధనవంతులకు మధ్య అంతరాలను తగ్గిం చాలంటూ చంద్రబాబు భావోద్వేగంగా ప్రసంగిం చారు. గత ఐదేళ్ల పాలనను పెట్టుబడిదారులు మరిచిపోవాలని.. ఆభూతం మళ్లీరాదని.. పెట్టుబ డిదారులకు ఎటువంటి భయాలు లేకుండా పెట్టుబడులు పెట్టుకోవచ్చని భరోసానిచ్చారు. పెట్టుబడులు మొదలుకుని.. రాజకీయాల వరకు.. చరిత్ర మొదలుకుని.. భవిష్యత్తు అంచనాల వరకు ఇలా వివిధ అంశాలపై చంద్రబాబు తన అంతరంగాన్ని పారిశ్రామిక వేత్తలకు వివరించారు. వందేళ్ల తర్వాత టెక్నాలజీలో ఎవరూ అందుకోలేని భవిష్యత్ నగరంగా రాజధాని అమరావతి ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. నేను ఈసారి ఏమరు పాటుగా లేను. ప్రభుత్వం కొనసాగేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాను. స్వర్ణాంధ్ర విజన్ 2047ను సాకారం చేసేందుకు తమ వైపు నుంచి పూర్తి మద్దతు ఉంటుందని ఫిక్కీ జాతీయ కార్యవర్గం వెల్లడించింది. సమావేశానికి హాజరైన సిఎం చంద్రబాబుకు ఆసంస్థ ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి సమావేశాన్ని ప్రారంభించారు. ఇందులో వివిధ కంపెనీల యాజ మాన్యాలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఎపిసర్కార్ చేపడుతున్న చర్యలు, చేస్తున్న పాల సీలు ఇండస్ట్రీ ఫ్రెండ్లీగాఉంటున్నాయని ఫిక్కీ ప్రతి నిధులు తెలిపారు. ఎంఎస్ఎంఇల విష యంలో సిఎం చంద్రబాబు నేతృత్వంలో >>2

# సిఎంతో నాస్కామ్ ప్రతినిధిబృందం భేటీ

**విజయవాడ,జూన్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఐటీ, సేవల రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విస్తృత అవకాశా లను వినియోగించుకునేలా...పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాస్కామ్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఐటీ, సేవల రంగంలో రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వా ములు కావాలని బుధవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన నాస్కామ్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. బిఎఫ్ఎస్ఐ (బ్యాకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు, నూతన సాంకేతికతను అందించేందుకు నాస్కామ్ ప్రతినిధులు ఆసక్తి చూపించారు. రాష్ట్రంలో ప్రజలకు సాంకేతిక ఆధారిత సేవలు అందించేలా కృషి >>2



# రెండు రోజుల సిట్ కస్టడీకి కాకాణి

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రావెల్ అక్రమ తవ్వకాల కేసులో వైఎస్సార్సీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కస్టడీకి ఇవ్వాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అయన్ను 2 రోజుల కస్టడీకి అనుమతించింది. డిఎస్సీ రామాంజనేయులు నేతృత్వంలోని సిట్ బృందం ఆయన్ని ప్రశ్నించనుంది. మరోవైపు కాకాణి అక్రమాలుపై రోజుకొక్క అభియోగం వెలుగు చూస్తోంది. అధికార అండతో దోచుకునేందుకు కృష్ణపట్నం పోర్టు దగ్గర ఏర్పాటుచేసిన అనధికార టోల్‌గేటు గుట్టు వీడిందని పోలీసులు చెబుతున్నారు. స్వలాభం కోసం సొంతంగా లాజిస్టిక్ కంపెనీ ఏర్పాటు చేసి తద్వారా రూ.కోట్లు దండుకున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు.

# సిట్ విచారణకు మోహిత్ రెడ్డి గైర్హాజరు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితునిగా ఉన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సిట్ వాచారణకు గైర్హాజరయ్యారు. సిట్ నోటీసులను అనుసరించి బుధవారం మోహిత్‌రెడ్డి విచారణకు హాజరు కావాల్సి ఉంది, ఎపి మద్యంకుంభకోణం కేసులో సిట్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ కేసులో తొమ్మిది మందిని అరెస్ట్ చేసి.. వారిని విచారిస్తున్నారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. లిక్కర్ స్కామ్ కేసులో బుధవారం సిట్ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే విచార >>2

# మంత్రి నారాయణతో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ భేటీ

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు మంచి విజన్ ఉన్న నాయకుడని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ప్రశంసించారు. ఎపి రాజధాని రూపకల్పనకు, అంతర్జాతీయ దృష్టిని అమరావతిపై కేంద్రీకరింపచేయడంలో ఆయన చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు రెండు తెలుగు రాష్ట్రాల్లో బ్రిటన్ ప్రభుత్వం వ్యవహారాలు చూస్తున్న డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ పురపాలక శాఖమంత్రి మంత్రి నారాయణతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న యూకే గ్రూప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్పర్ట్ చైర్ పర్సన్ పర్వీస్, మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్‌లు పలు అంశాలపై గారెన్‌విత్‌తో మాట్లాడారు, అమరావతి నిర్మాణం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు

# క్యాడర్ త్యాగాలే పార్టీకి జవజీవాలు!

- ఉత్తమ కార్యకర్తల సదస్సులో ఐటీ,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్
- జులై 2 నుంచి ఇంటింటి ప్రచారం
- కూటమి సర్కారుకు ప్రధాని సహకారం



**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ... కార్యకర్తల ప్రతిస్పం దన తెలుసుకొని, తదనుగుణంగా పార్టీ,ప్రభుత్వ కార్యకర్తల అంకింత భావం,నిబద్ధత,త్యాగం తెలుగుదేశం పార్టీకి జవజీవాలుఅని,గ్రామ స్థాయి నుంచి పార్టీ పటిష్ఠతకు సరికొత్త పద్ధతిలో కార్యచరణ చేపట్టనున్నట్లు ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.మచిలీపట్నంలో బుధవారం నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు,తానూ ప్రతిరోజు 5గురు ప్రజలు, 5గురు కార్యకర్తలతో మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలుతీరును పరిశీలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. సమాచార లోపంవల్ల పార్టీలో అంతర్గతంగా కొన్ని సమ స్యలు తలెత్తుతున్నాయని, వాటిని సరిదిద్ది.. కార్యకర్తల అసంతృప్తి, అభ్యంతరాలను చక్కదిద్దా ల్సిన బాధ్యత తమపైఉందని లోకేష్ పేర్కొన్నారు. ఇన్నేళ్లుగా పార్టీ కోసం కష్టపడుతూ వస్తున్న ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదని, తప్పనిసరి వారిసేవలను గుర్తిస్తామని.. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు బాబు సూపర్ - 6, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ, ఎన్నికల తర్వాత మన టిడిపితో పాటు,పార్టీ సభ్యత్వం కార్యక్రమాల్లో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొని విజయవంతం చేశారన్నారు. వీటిని ఆమేరకు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**పార్టీ క్యాడర్ త్యాగాలను మరవబోం**

పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధా నించి, పనిచేసిన వారిని గుర్తించాలన్నదే తమ విధానంగా ఆయన చెప్పారు. అనేక కష్టనష్టాలు ఎదొర్కొని పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ శ్రేణుల త్యాగాలను, కృషిని మరువకుండా,అన్నింటా సము చిత స్థానం కల్పించాలన్నదే తమ అభిమతమ న్నారు. తెలుగుదేశంపార్టీ ఒక సమష్టి కుటుంబ మని, పార్టీ అంతర్గత సమస్యలన్నింటినీ అధినేత దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి, తగురీతిన పరిష్కరించేందుకు తాను నిత్యం కృషి చేస్తున్నట్లు మంత్రి లోకేష్ చెప్పారు. కొన్ని నిర్ణయాల్లో ఏమరు పాటుగా తప్పులు దొర్లే అవకాశం ఉందని,వాటిని సకాలంలో తమ దృష్టికి తెస్తే, పునరావృతం కాకుండా సరిదిద్దుతామన్నారు.

**జులై 2నుంచి గడపగడపకు కార్యక్రమం**

జులై 2వతేదీ నుంచి ప్రతిఒక్క కార్యకర్త గడపగడపకు వెళ్లి, గత ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన ఘన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లా లని లోకేష్ సూచించారు. బాబు సూపర్ -6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా >>2



ఫలితాలు విడుదల చేస్తున్న కన్వీనర్ వెంకటేశ్వర్లు తదితరులు

# పిజిసెట్‌లో 88.60% ఉత్తీర్ణత

## మహిళా అభ్యర్థులదే పైచేయి

**తిరుపతి విద్య, జూన్ 25 ప్రభాత వార్త :** ఎస్వీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 31 పరీక్షా కేంద్రాలలో ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు జరిగిన ఎపిపిజిసెట్ 2025 ఫలితాలు బుధవారం విద్యాశాఖ మంత్రి అమరావతి నుంచి ఆన్లైన్ ద్వారా విడుదల చేశారు. అనంతరం ఎస్వీయూలో పిజిసెట్ ఛైర్మన్, విసి అప్పారావు, సెట్ కన్వీనర్ పిసి వెంకటేశ్వర్లు, రిజిస్ట్రార్ భూపతినాయుడు ఫలితాల సరళిని మీడియాకు వివరించారు. >>2

# ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'

## రాష్ట్రమంతా ఐదువారాల బృహత్తర కార్యక్రమం

## పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో జగన్



**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు. అమలు చేయకపోవ డాన్ని ప్రజల్లో ఎండగడుతూ.. 'రీకాలింగ్ చంద్ర బాబూస్ మ్యానిఫెస్టో" కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వైయస్సార్‌సి కేంద్ర కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో జగన్ ఉద్వేగంతో మాట్లాడుతూ చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకుతెస్తూ.,'రీకాలింగ్ చంద్ర బాబూస్ మ్యానిఫెస్టో' పేరుతో వైయస్సార్‌సి 5 వారాల బృహత్తర కార్యక్రమంచేపడదామన్నారు. ఇందుకు సంబంధించి క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ జగన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఇంటింటికీ చేర్చేలా కార్యక్రమం చేపట్టాలన్నారు,ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సరం అవుతోంది. ఇంత తక్కువ వ్యవధిలో ఒక ప్రభుత్వంపై వ్యతిరేకత ఈ స్థాయిలో గతంలో ఏనాడూ లేదు.

అంత తక్కువ కాలంలోనే ఇంత దారుణమైన ప్రజా వ్యతిరేకత కనిపిస్తోంది.చంద్రబాబునాయుడు ఈ వ్యతిరేకత మధ్య, ప్రజలకు మంచి చేయాల్సింది పోయి, ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తు న్నారు. అందుకే ఈరోజు రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్‌తో పాటు, అణిచివేత చూస్తున్నాం. రెడ్ బుక్ పాలన చూస్తున్నాం. గత వైయస్సార్‌సి ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం మధ్య స్పష్టంగా తేడా కనిపిస్తోంది. మన 5 ఏళ్ల పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందించాం. పార్టీ చూడకుండా మంచి చేశాం. అదే ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో కనిపిస్తోంది ఏమిటంటే, కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, విచ్చలవిడిగా అన్యాయాలు కనిపిస్తున్నాయి. మన ప్రభుత్వంలో ఎప్పుడూ చూడని విధంగా విద్య, వైద్యం, వ్యవసా యంలో విప్లవాత్మక మార్పులతో పాటు, పాలనలో పూర్తి పారదర్శకత చూపాం. దిశ యాప్ ద్వారా మహిళలకు రక్షణకల్పించాం. ఇలాఎన్నో మార్పులు చూశాం.

కానీ చంద్రబాబు ఈ ఏడాది పాలనలో మోసం, దగా తప్ప ఏమీ లేదు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీకూడా నిలబెట్టుకోలేదు. ఈ ప్రభుత్వంవచ్చి ఏడాది పూర్తవుతుంది. ఏడాది పాలనలో చంద్రబాబు వల్ల ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎం? ఈఏడాది కూడా పథ కాలు లేవు కాబట్టి, ఇంకా ఎంత నష్టం >>2



# కల్తీనెయ్యితో భోలేబాబా డెయిరీకి రూ.240కోట్లు లబ్ధి!

## రసాయనాలు కలిపిన నెయ్యినే సరఫరా

## 60లక్షల కిలోల నకిలీ నెయ్యి టిటిడికి పంపిణీ

**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తొలినుండి అంతా అనుకున్నట్లే కలియుగప్రత్యక్షదైవం తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి రసాయనాలు వాడిన నకిలీ నెయ్యి సరఫరాతో ఉత్తరాఖండ్‌లోని బోలేబాబాడెయిరీ 240కోట్ల రూపాయలు లబ్ధిపొందిందని సిబిఐ సిట్ అధికారులు తేల్చారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వ హాయంలోని పాలకమండలి నేతృత్వంలో టిటిడికి 60లక్షల కిలోల నకిలీనెయ్యిని బోలేబాబా డెయిరీ డైరెక్టర్లు పొమిల్‌జైన్, విపిన్‌జైన్ ప్రధాన నిందితులని సిట్ హైకోర్టుకు నివేదించింది. ఇప్పుడు ఈ నకిలీ నెయ్యి వ్యవహారం న్యాయస్థానాన్ని కూడా విస్తుబోయే రీతిలో మారింది. ఆవునెయ్యి మాదిరి రంగు, సువాసన వచ్చేందుకు పామా యిల్‌లో రసాయనాలు కలిపారనే నిర్ధారించి న్యాయస్థానానికి తెలిపింది. ఉత్తరాఖండ్‌లోని డెయిరీ నుండి వచ్చిన ట్యాంకర్ల కల్తీ నెయ్యిని తమిళనాడులోని ఎఆర్ డెయిరీ, శ్రీకాళహస్తి సమీపంలోని వైష్ణవీ డెయిరీల ద్వారా టిటిడికి సరఫరా చేశారని తెలిపింది. ఈ తతంగం పూర్తిగా బోలేబాబా డెయిరీనే నడిపించిందని ఇందుకు పొమిల్‌జైన్, విపిన్ జైన్ కీలక పాత్రపోషించారని, నకిలీ నెయ్యి సరఫరాకు సహకరించిన ఏఆర్ డెయిరీ, వైష్ణవీ డెయిరీలకు కిలోకు 3రూపాయలు కమీషన్ ముట్ట జెప్పారనే సంచలన విషయాలు దర్యాప్తులో వెల్లడైందని సిట్ తెలిపింది.

తొలుత నెయ్యిటెండర్లలో పాల్గొనేందుకు కూడా చెల్లించే ఇఎండి నగదును బోలేబాబా డెయిరీ బ్యాంకు ఖాతానుండి ఏఆర్ డెయిరీ బ్యాంకు ఖాతాకు బదిలీ అయినట్లు విచారణలో తేలిందని చెప్పారు. ఇదేగాక వివిధ ఏజెన్సీల ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ఆలయాలకు కాణిపాకం, శ్రీకాళ హస్తి, విజయవాడ, ద్వారకాతిరుమల, శ్రీశైలం, తిరుపతమ్మఅమ్మవారి ఆలయాలకు కూడా నకిలీ నెయ్యినే సరఫరాచేసిందని తాజాదర్యాప్తులో తేలిం దని పేర్కొంది.ఈ సమయంలో నకిలీ నెయ్యి నిందితులు, వారి తరపు కీలక వ్యక్తులు సాక్షులను బెదిరిస్తున్నారని వారిపై కూడా కేసులు నమోదు చేశామని సిట్ పేర్కొంది. నిందితుల బెయిల్ పిటిషన్లను కొట్టివేయాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నిందితులుగా రిమాండ్‌లో ఉన్న పొమిల్‌జైన్, విపిన్‌జైన్, అపూర్వవినయ్‌కాంత్ చావడా హైకోర్టులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. నిందితులకు బెయిలిస్తే సాక్షులకు ప్రమా దమని,బెయిల్ పిటిషన్లను కొట్టివేయాలని సిబిఐ తరపున న్యాయవాది సురేశ్‌కుమార్ >>2

# 'జల హారతి' కార్పొరేషన్ ఏర్పాటు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లో వివాదంగా మారిని బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్టును స్థాపించేందుకు పునాది వేస్తూ.. ప్రాజెక్టు నిర్మాణం కోసం తాజాగా 'జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్‌చి' అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి జలాలను రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. అమరావతిని జలవనరుల కేంద్రంగా తీర్చిదిద్దడం.. ఈ కొత్త జలహారతి కార్పొరేషన్" ద్వారా అమరావతి, గవర్నర్ పేట ప్రాంతంలో ఉన్న జలవనరుల శాఖ కార్యాలయం ఆధారంగా నడపబడుతుంది. ఇది పొలవరం ప్రాజెక్టులను సమర్థవంతంగా నిర్వర్తించగల సామర్థ్యాన్ని అందిస్తోంది. అమరావతి కేంద్రంగా ఏర్పాటు చేసిన ఈ జలహారతి కార్పొరేషన్ ఎస్‌పీవీ స్థాపన..గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని సమర్థంగా వినియోగించేందుకు పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. జలవనరుల శాఖచే 'జలహారతి కార్పొరేషన్' అనే వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ సంస్థగా ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ సంస్థని స్థాపించింది. ఈ సంస్థను పోలవరంబనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌గా విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాటు చేయవచ్చని స్పష్టంగా అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ సంస్థకు ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, జలవనరుల మంత్రి వైస్ ఛైర్మన్‌గా, ముఖ్య కార్యదర్శి బాధ్యతలు చేపట్టనున్నారు.



'ఆపరేషన్ సింధు'లో భాగంగా, ఇజ్రాయెల్ నుంచి వచ్చిన భారతీయులకు న్యూఢిల్లీలో స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి శోభాకరండ్లజె

# మోహిత్ రెడ్డి గైర్హాజరు

>> ఇకు హాజరు కావటానికి మూడు రోజుల సమయం కావాలని కోరారు. ఈ కేసులో ఆయన ఏ39గా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఇప్పటికే ఏసీబీ కోర్టులో మోహిత్ రెడ్డి పిటిషన్ వేశారు. ఈరోజు ఈ పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేయనుంది.

మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అతని బినామీగా చెప్పుకుంటున్న వెంకటేశ్ నాయుడును సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో వారి పాత్ర ఉన్నట్లు రిమాండ్ రిపోర్టులో అధికారులు నిర్ధారిస్తూ కోర్టుకు నివేదికను సమర్పించారు. చెవిరెడ్డిని అరెస్ట్ చేసిన సమయంలోనే అతడి కుమారుడు మోహిత్ రెడ్డిని కూడా ఏ39గా ఇందులో చేర్చారు.

మద్యం కుంభకోణం కేసులో తండ్రీ కొడుకుల పాత్ర ఉన్నట్లు నిర్ధారించారు. అయితే ముందస్తు బెయిల్ కోసం గత శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పిటిషన్ వేశారు.ఈ కేసులో బుధవారానికి మోహిత్ రెడ్డిని విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు.



ఉత్తరాఖండ్‌లో యమునోత్రి వద్ద అదృశ్యమైన యాత్రికుల కోసం అన్వేషణ జరుగుతున్న దృశ్యం

# శుభాంశు శుక్లా అంతరిక్ష యానం

>> భారత అంతరిక్ష చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించారు. మీ ప్రయాణం పట్ల దేశం మొత్తం గర్వంగా, సంతోషంగా ఉంది. మీరు, యాక్సియం4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు వసుధైక కుటుంబం అనే భావనను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పారు. నాసా, ఇస్రో మధ్య నెలకొన్న శాశ్వత భాగస్వామ్యానికి ఈ మిషన్ అద్దం పడుతోంది. ఈ యాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు నిర్వహించే ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా ఈ అంతరిక్ష యాత్ర విజయంపై స్పందించారు. భారత్, హంగేరీ, పోలాండ్, అమెరికా దేశాలకు చెందిన వ్యోమగాములతో కూడిన ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయుల కలలు, ఆశలు, ఆకాంక్షలను శుభాంశు తనతో పాటు మోసుకెళ్లారని ఆయన అభివర్ణించారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:01 గంటలకు ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం జరిగిన నిమిషాలకే, వ్యోమగాములు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్‌నుంచి విజయవంతంగా విడిపోయి, భూకక్ష్యలోకి ప్రవేశించింది. సుమారు 28 గంటల ప్రయాణం అనంతరం, గురువారం సాయంత్రం భారతకాలమానం ప్రకారం 4:30గంటలకు ఈవ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం కానుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం 14 రోజుల పాటు బస చేస్తుంది. ఈ సమయంలో వారు భారరహిత స్థితిలో పలు కీలక ప్రయోగాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షం నుంచే ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో, పాఠశాల విద్యార్థులతో, ఇతర ప్రముఖులతో సంభాషించనున్నారు. ఈ యాత్ర ద్వారా అంతరిక్ష విజ్ఞాన రంగంలో మరిన్ని కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భారత గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను అంతరిక్షంలోకి సాగనంపిన ఫాల్కన్ 9 రాకెట్ భూమికి తిరిగి చేరుకుంది. ప్రయోగం మొదలైన 8 నిమిషాల్లోనే డ్రాగన్ క్యాప్సూల్‌ను అంతరిక్షంలో వదిలి తిరిగి వచ్చింది. శుక్లాతో పాటు నలుగురు వ్యోమగాములున్న డ్రాగన్ క్రూ క్యాప్సూల్ నిర్ణీత సమయానికి ఫాల్కన్ 9 రాకెట్ నుంచి విడిపోయింది. ఆ తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) వైపు తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ క్యాప్సూల్ దాదాపు 28 గంటల పాటు ప్రయాణించి రేపు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోఉన్న ఐఎస్ఎస్‌కు చేరుకుంటుంది. సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానమవుతుందని స్పేస్ ఎక్స్ శాస్త్రవేత్తలు తెలిపారు.



శుభాంశు శుక్లా

**8 నిమిషాల్లోనే తిరిగి రాక..**

భారత కాలమానం ప్రకారం ఈ రోజు మధ్యాహ్నం 12:01 గంటలకు డ్రాగన్ క్రూ క్యాప్సూల్ తో ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి ఎగిసింది. కెన్నెడీ స్పేస్ సెంటర్‌లోని 39ఏ లాంచ్ కాంప్లెక్స్ నుంచి ఈప్రయోగం జరిగింది. నింగికెగిరిన ఫాల్కన్ రాకెట్ షెడ్యూల్ ప్రకారం ప్రయాణించింది. డ్రాగన్ క్యాప్సూల్‌ను అంతరిక్షంలోకి వదిలి తిరిగి భూమి వైపు ప్రయాణం మొదలుపెట్టింది. ప్రయోగం ప్రారంభించిన తర్వాత 8 నిమిషాలకు రాకెట్ తిరిగి భూమిని చేరుకుంది. స్పేస్‌ఎక్స్ కంపెనీ తయారుచేసిన ఈఫాల్కన్ 9 రాకెట్ ప్రపంచంలోనే తొలి ఆర్బిటల్‌క్లాస్ పునర్వినియోగ రాకెట్ అని శాస్త్రవేత్తలు తెలిపారు.

# సింగయ్య మృతి కేసులో హైకోర్టులో జగన్ క్వాష్ పిటిషన్ దాఖలు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** సింగయ్య మృతికేసులో వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుతో తమకు సంబంధం లేదంటూ తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై రేపు (గురువారం) విచారిస్తామని న్యాయస్థానం తెలిపింది. పల్నాడుజిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా గుంటూరులో ర్యాలీ నిర్వహించగా ఏటుకూరు బైపాస్ ఆంజనేయస్వామి విగ్రహంవద్ద జగన్ ప్రయాణిస్తున్న వాహనం కింద నలిగి సింగయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. సింగయ్య మృతి కేసులో జగన్ ఎ2గా ఉన్నారు. జగన్‌తో పాటు మాజీ మంత్రులు, వైఎస్సార్సీపీ నేతలు పేర్ని నాని (ఏ5), విడదల రజిని (ఏ6) లను నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే పేర్నినాని, విడదల రజనిలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలన్నీ కలిపి హైకోర్టు గురువారం విచారణ జరపనుంది. సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో పోలీసులు జగన్‌ను ఏ2 నిందితుడిగా చేర్చారు.

# ప్రతినిధిబృందం భేటీ

>> చేస్తున్నామని... ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా డేటా లేక్ రూపొందించామని, దీని ఆధారంగా సేవలు విస్తృతం చేయాలని భావిస్తున్నట్టు నాస్కామ్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. గత తనపాలనలో ఐటీని ప్రమోట్ చేసినట్టే ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని సంకల్పించామని.. అందరి స్కిల్ అప్‌గ్రేడ్ చేయడం ద్వారా పెట్టుబడిదారులకు కావాల్సిన మానవ వనరులు రాష్ట్రంలో అందిస్తున్నామని చెప్పారు. మరోవైపు, చంద్రబాబు నేతృత్వంలో ఏపి అభివృద్ధి దిశగా పురోగమిస్తోందని నాస్కామ్ ప్రతినిధులు ఈ సందర్భంగా కొనియాడారు.

# పిజిసెట్‌లో 88.60% ఉత్తీర్ణత

>> వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17 వర్సిటీలలో 143 పిజి సబ్జెక్టులలో సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ఎపిపిజిసెట్‌కు 21,995 మంది హాజరుకాగా 19,488 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇందులో ఎయు రీజన్ నుంచి 15,740మంది పరీక్షలకు హాజరుకాగా 14,005 మంది ఉత్తీర్ణత సాధించగా, ఎస్వీయూ రీజన్‌లో 5764మంది పరీక్ష రాయగా 5,019మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. మొత్తం 88.60 శాతం ఉత్తీర్ణత నమోదైందని,ఈ ఏడాది పురుషుల కంటే మహిళా అభ్యర్థులే పైచేయి సాధించారని తెలియజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని వర్సిటీలలో పలు పిజి కోర్సులకు సంబంధించి 25వేలు సీట్లు ఉన్నాయి. దీంతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వాస్తవ సీట్ల సంఖ్యకు భారీతేడా కనబడుతోంది.ఈ ఏడాది పిజి ప్రవేశాలు భారీ స్థాయిలో పడిపోనున్నాయి.

**టాపర్స్ వీరే...**

ఎపిపిజిసెట్ వివిధ సబ్జెక్టులో మొదటి ర్యాంక్ సాధించిన అభ్యర్థులు బోటనీలో ఒడిశాకు చెందిన హారిక,కెమిస్ట్రీలో వైజాగ్‌కు చెందిన ఎం సత్య వెంకట యశస్విని, కామర్స్‌లో వైఎస్సాఆర్ కడపకు చెందిన చిన్మయి వెంకట సాయి,కంప్యూటర్ సైన్స్‌లో విజయవాడకు చెందిన వేద అరుణ్, ఎకనామిక్స్‌లో శ్రీకాకుళంకు చెందిన శంకర్ రావు, ఎడ్యుకేషన్‌లో అనంతరపురానికి చెందిన కంబగిరి స్వామి, ఎలక్ట్రానిక్స్‌లో కర్నూలుకు చెందిన హర్షిత,ఇంగ్లీష్ లో వైఎస్సాఆర్ కడపకు చెందిన షేక్ రుస్కర్, హిస్టరీలో వైజాగ్‌కు చెందిన రవిశంకర్,ఫుడ్ అండ్ న్యూట్రిషన్‌లో వైజాగ్‌కు చెందిన గౌరి శివలిఖిత,గణితంలో కాకినాడకు చెందిన సాయివైష్ణవి,లైఫ్సెన్స్‌లో వైజాగ్‌కు చెందిన కావ్య, ఫిజిక్స్‌లో అమలాపురంకు చెందిన మనోహర్, జువాలజీలో అనంతపురానికి చెందిన సింధుప్రియ ఉన్నారు.

# త్యాగాలే పార్టీకి జవజీవాలు!

>> అమలు చేస్తున్నామని, తల్లికి వందనం పథకం కింద ఒక్క జిఓ తో రూ.8,745 వేల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ నిర్ణీత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశామన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించడం ద్వారా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నామని చెప్పారు.దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా వృద్ధులకు 4వేల పెన్షన్ అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

**ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15నుంచి రాష్ట్రంలోని మహిళలందరికి కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతుందని లోకేష్ వివరించారు. మహిళందరికి ఎంతో ఉపయుక్తమైన ఈ పథకాన్ని కార్యకర్తలు విస్తృతంగా జనాల్లో ప్రచారం చేయాలని కోరారు. కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అహంకారం, ఇగోలను విడనాడాలని ఆయన కోరారు. గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే 151 కాస్త 11కి పడిపోయి చతికిల పడ్డారన్నారు. ఎవరైనా నాయకులు తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుందని, ప్రజల్లో చిరస్థాయిగా మంచి పేరు నిలుపుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రధాని మోడీజీ కూటమి సర్కారుకు అన్నివిధాలా సహకరిస్తూ.. చతికిల పడ్డ రాష్ట్రం తిరిగి కోలుకునే విధంగా ఆక్సిజన్ అందిస్తున్నారని లోకేష్ వివరించారు. అమరావతి, విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్ వంటి అన్ని కోర్కెలను ప్రధాని తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు తమవంతు సహకారం అందజేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టిడిపి, జనసేన, బిజెపిల కూటమి ఏర్పాటైందని, కూటమిలో మనది పెద్దన్న పాత్ర అని లోకేష్ వివరించారు.కూటమి నేతలు,శ్రేణుల మధ్య సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్‌తో పాటు ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'

>> జరుగుతోంది. మరోవైపు మన ప్రభుత్వం ఉండి ఉంటే, ఎంతెంత ప్రయోజనాలు అనేది చెప్పాలి.చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలి. చంద్రబాబు తానిచ్చిన హామీల రిబ్బన్ కూడా కట్ చేయకుండా, అన్నీ అమలు చేశామని చెబుతున్నాడు. ఎవరైనా ప్రశ్నిస్తే, నాలుక మందం అంటున్నాడు. ఈరోజు ఇక్కడ ఒక కార్యక్రమం ప్రారంభం. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఏం చెప్పాడు? ఇప్పుడు ఎలా మోసం చేస్తున్నాడు? అన్నింటిపై గ్రామ గ్రామాన, తీసుకుపోయేదే ఈ కార్యక్రమం.దీని పేరు.. 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెసో'. అదే తెలుగులో.. చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ. ఎన్నికల ముందు చంద్రబాబు ఏమన్నాడు? జగన్ చేస్తున్నవే కాకుండా. అంతకు మించి ఇస్తానన్నాడు. జగన్‌కన్నా ఎక్కువ చేస్తానన్నాడు. ఆ మాటలు చెప్పడమే కాకుండా, ప్రతి ఇంటికి తన నాయకులు, కార్యకర్తలను పంపించి.. ఆ కుటుంబం వద్దనే వారు కూర్చుని, మిస్డ్ కాల్ ఇప్పించారు. దాంతో ఒటిపి వచ్చింది. దాన్ని ఎంటర్ చేయగానే, ఆ కుటుంబంలో ఎవరెవరికి ఏ పథకం వర్తిస్తుంది. దాని వల్ల ఎంతెంత వస్తుంది? అన్న వివరాలతో బాండ్ వస్తుంది. దానిపై ఏమని ఉంటుంది అంటే.. చంద్రబాబునాయుడు అనే నేను, మన రాష్ట్ర ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంటూ ఆయన, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ సంతకం చేశారు.ఇంకా ఏయే పథకాల ద్వారా ఆ ఇంటికి ఎంతెంత వస్తుంది.. అంటూ పథకాలు వివరించారు. తల్లికి వందనం కింద ఇంత, అన్నదాతా సుఖీభవ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి.. ఈ పథకాల కింద మీరు అర్హులయ్యారు. మీకు 2024 జూన్ నుంచే ఆ మొత్తం అందుతుంది.అలా బాండ్లు ఇచ్చి, ప్రలోభాలు పెట్టి, పచ్చి మోసం చేశారు. అవన్నీ ఇప్పుడు ప్రజల్లో ప్రస్తావిస్తున్నాం. అందుకే ప్రజలంతా డిమాండ్ చేయాలి. మాకు జూన్ 2024 నుంచి ఇస్తామన్నావు. కానీ ఇవ్వలేదు. మాకు ఇంత బాకీ ఉన్నావు. మరి ఈ ఏడాది ఎప్పుడిస్తున్నావు? అంటూ ప్రజలు చంద్రబాబును నిలదీయాలి. అడగాలి.

ఒకవైపు అన్ని పథకాలు ఎగ్గొట్టిన చంద్రబాబు, మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. ప్రతి త్రైమాసికానికి ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్. ఆరు త్రైమాసికాలు పెండింగ్. అలా రూ.700 కోట్ల చొప్పున మొత్తం రూ.4200 కోట్లు. కానీ ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు.వసతి దీవెన కింద ఏటా రూ.1100 చొప్పున రెండేళ్లకు రూ.2,200 కోట్లు. పెండింగ్. ఆరోగ్యశ్రీ నెలకు రూ.300 కోట్లు. అలా ఏడాదికి రూ.3,600 కోట్లు బకాయిలు. దీంతో నిరుపేదలకు పథకంలో వైద్య సేవలు అందడం లేదు. ఆరోగ్య ఆసరా లేనే లేదు. చేయూత, ఆసరా.. ఇలా ఏ పథకం లేదు. వ్యవసాయం తిరోగమనం. ఎక్కడా పంటలకు కనీస గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ లేనే లేదు.ప్రజా సమస్యలపై మనం పోరాడాలి. వారితో మమేకం కావాలి. ఎందుకంటే ఇది రాక్షస రాజ్యం. ప్రజలకు సమస్యలు పరిష్కారం కావడం లేదు. కలెక్టర్ల దగ్గరకు పోయినా, ప్రయోజనం ఉండడం లేదని అన్నారు.

# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

## నైపుణ్యాభివృద్ధి,శిక్షణ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రంలో నైపుణ్య శిక్షణ అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉన్నతవిద్యలో తీసుకురావాల్సిన కొత్త కోర్సులపై అధ్యయనం చేయాలని సూచించారు. ఈ మేరకు సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. 'కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగించి రాష్ట్రం,దేశం,ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగావకాశాలు ఎక్కడ ఉనానయో తెలుసుకొని నైపుణ్యం పోర్టల్‌లో పొందుపర్చాలి. యువతకు ఈ సమాచారం అందేలా చూడాలి. యువత తమ వివరాలు నమోదు చేయగానే ఆటోమేటిక్‌గా రెజ్యూమే వచ్చేలా పోర్టల్‌ను డిజైన్ చేయాలి. ఇప్పటికే రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటి ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. ఐటీ కోర్సులు చేసిన విద్యార్థుల నైపుణ్యాలను సైతం అంచనా వేయాలి' అని సూచించారు.'ఏపి యువతకు గ్లోబల్ స్థాయిలో ఉద్యోగాలు లభించే లక్ష్యంతో పని చేయాలి. జర్మనీ, ఇటలీ, సింగపూర్ సహా వేర్వేరు దేశాల్లో వైద్యారోగ్యం, నిర్మాణం, పర్యాటకం, ఐటీ,లాజిస్టిక్స్,ఉత్పత్తి రంగాల్లో ఉన్న విస్తృతమైన అవకాశాలు దక్కించుకునేందుకు విదేశీ భాషా నైపుణ్యాలను పెంచాలి. ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్,ఆన్‌లైన్ ప్రత్యామ్నాయాలను పరిశీలించాలి. ఆంగ్లంతో పాటు విదేశీ భాషల విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో క్లస్టర్ల వారీగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ చేపడుతున్నట్లు ముఖ్యమంత్రికి మంత్రి నారా లోకేష్ వివరించారు.

రాష్ట్రంలో ఐదు క్లస్టర్లతో నైపుణ్యాలు అందించేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. నైపుణ్య శిక్షణ,ఉద్యోగాల కల్పనలో టోనీ బ్లెయిర్ ఫౌండేషన్‌తో కలిసి ఏపీ పనిచేస్తోందన్నారు.ఐటీఐ,పాలిటెక్నిక్‌లలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లో 1,164 ఉద్యోగ మేళాలు నిర్వహించగా....ఇప్పటి వరకు 61,991 మందికి ఉద్యోగాలు లభించినట్లు లోకేష్ వివరించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారిలో 74,834 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. నైపుణ్య పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లు,శిక్షణ,సర్టిఫికేషన్,ఉపాధి కల్పనతో పాటు పరిశ్రమలో అనుసంధానం,విదేశీ భాషల్లో శిక్షణ వరకు వివరాలు పొందుపరుస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# పెట్టుబడులు రావాలి, పేదరికం పోవాలి

>> ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు ఫిక్కీ అభినందనలు తెలిపింది. టెక్నాలజీతో మనం డ్రైవింగ్ చేసే విధానాన్ని సైతం కనిపెట్టగలమని చంద్రబాబు పేర్కొన్నారు. డ్రోన్స్‌తో రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, నాలెడ్జ్‌తో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నామని వెల్లడించారు. మోడీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ ఆశయాన్ని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికతకు చిరునామాగా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్రంలో ఎన్డీఏ కొనసాగుతోంది కాబట్టే దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పారిశ్రామికవేత్తలు, ధనవంతులు ముందుకు రావాలి. మిలియన్, ట్రిలియన్ డాలర్ల ఆస్తిపరులు ఓవైపు, పూట గడవని పేదలు మరోవైపు. ఈ అసమానతలు తొలిగేలా పనిచేస్తున్నాం. సమాజానికి సేవ చేసే సమయమిది. పారిశ్రామిక వేత్తల సదస్సులో అసమానతలను రూపు మాపాలి. పెట్టుబడిదారులకు గత ప్రభుత్వ పాలన ఓ చీకటి అధ్యాయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆ ఐదేళ్ల పాలన గురించి ఆలోచించవద్దని చెప్పారు. ఈమేరకు పరోక్షంగా వైఎస్సార్సీపీపై విమర్శలు చేశారు. భూతాన్ని మళ్లీరాకుండా చూసుకుంటామంటూ పారిశ్రామిక వేత్తలకు సీఎం హామీ ఇచ్చారు. ఏపీకి తాను సాధించిన బ్రాండ్‌ను గత సర్కార్ ధ్వంసం చేసిందన్నారు. మళ్లీ ఆ భూతంవస్తే పరిస్థితి ఏంటని కొంతమంది తనను అడుగుతున్నారని చెప్పారు. అది మళ్లీ రాదని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తనదీ హామీ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**పెట్టుబడులు రావాలి... పేదరికం పోవాలి**

రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా అవకాశాలు ఉన్నాయని ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పని చేస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుబడులు వచ్చేలా పాలసీలు తెస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే కంపెనీలకు ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబుడులు పెట్టండి. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ ఇండస్ట్రీస్, ఏరో స్పేస్ రంగాలకు అనువుగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయి. అలాగే విశాఖకేంద్రంగా సీ కేబుల్ వేయనున్నారు. సింగపూర్‌విశాఖకు సీకేబుల్ వేస్తున్నారు. ఇక ఈ ప్రాంతంలో కెమికల్, ఫార్మా, టూరిజం, స్టీల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉంటుంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు అవకాశం ఉంటుంది. అమరావతి, ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఏఐ, క్వాంటం వ్యాలీ.. ఇన్నోవేషన్స్ వంటి అంశాలపై ఫోకస్ పెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీకు అనువైన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టండి. రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయండి.. మీరు అభివృద్ధి చెందండి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వానికి సంపద సృష్టి మీ ద్వారా జరుగుతుంది. ఆ సంపదను పేదలకు సంక్షేమ రూపంలో అందిస్తాం. ప్రభుత్వాధినేతగా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందించడం నా ముందున్న ఏకైక లక్ష్యం." అని చంద్రబాబు అన్నారు.

**సాయం చేయండి..**

ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పారిశ్రామికవేత్తలు.. ధనవంతులు ముందుకు రావాలంటూ ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. మిలియన్, ట్రిలియన్ డాలర్ల ఆస్తిపరులు ఓవైపు... పూట గడవని పేదవాడు మరోవైపు అన్నట్టుగా ఉన్న అసమానతలు తొలిగేలా పని చేస్తున్నాం. సంపన్నులు సమాజానికి సేవ చేసే సమయమిది. సమాజం నుంచి ఎంతో తీసుకుని.. అభివృద్ధి చెందారు.. ఇప్పుడు పేదలకు సేవ చేయాల్సిన సమయం వచ్చింది. సమాజంలో ఆర్థిక అసమానతలు పోయేలా చేయడమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ఒకే సమాజంలో మిలియన్ డాలర్ల ఆస్తిపరులు.. పూటకు అన్నం దొరకని నిర్భాగ్యులు ఉన్నారు. ఈ అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం వారధిలా వ్యవహరిస్తోంది. అసమానతలను రూపుమాపేందుకు ప్రభుత్వం పి4 విధానాన్ని ప్రమోట్ చేస్తోంది. దీనికి పారిశ్రామిక వేత్తలంతా సహకరించాలి." అని ముఖ్యమంత్రి పిలుపిచ్చారు.

**డిజిటల్ కరెన్సీ రావాలి**

పారిశ్రామిక వేత్తల సదస్సులో ఎన్నికల్లో డబ్బు ప్రభావం మీద చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ కరెన్సీపై నేనే నివేదిక ఇచ్చాను. 500 నోట్లు రద్దు చేయాలని కోరుతున్నా. దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల్లో డబ్బులు పంపిణీ ఎక్కువగా ఉంది. రాజకీయాలు కలుషితం అవుతున్నాయి.. దీంతో అన్ని వ్యవస్థలు కలుషితం అవుతున్నాయి. కేవలం 100, 200 నోట్లే ఉండాలి. అప్పుడు ఎన్నికల్లో డబ్బు ప్రభావం తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఏపికి నేను తీసుకొచ్చిన బ్రాండును గత ప్రభుత్వం ధ్వంసం చేసింది. వాళ్లు వస్తే.. మా పరిస్థితి ఏంటని కొంత మంది అడుగుతున్నారు. నాదీ హామీ...నేను ఈసారి ఏమరుపాటుగా లేను.. ప్రభుత్వం కంటిన్యూ అయ్యేలా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాను. కేంద్రంలో ఎన్డీఏ కంటిన్యూ అయింది కాబట్టే దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. గత ప్రభుత్వం మళ్లీ వస్తుందనే విషయం గురించి భయపడకుండా.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి." అని చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు.

**స్వర్ణాంధ్ర విజన్ 2047కు సంపూర్ణ మద్దతు - ఫిక్కీ**

స్వర్ణాంధ్ర విజన్-2047ను సాకారం చేసేందుకు తమ వైపు నుంచి పూర్తి మద్దతు ఉంటుందని ఫిక్కీ జాతీయ కార్యవర్గం వెల్లడించింది. విజయవాడలో నిర్వహించిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వివిధ కంపెనీల యాజమాన్యాలు ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలు,పాలసీలు ఇండస్ట్రీ ఫ్రెండ్లీగా ఉంటున్నాయని ఫిక్కీ ప్రతినిధులు తెలిపారు. ఎంఎస్ఎంఈల విషయంలో చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వంతీసుకుంటున్న చొరవకు ఫిక్కి అభినందనలు తెలిపింది.ఫిక్కీ నేతలు హర్షవర్ధన్ అగర్వాల్, ఎం ప్రభాకరరావు,అనంత గొయింకా, విజయశంకర్,జ్యోతి విజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
శుక్ల పాడ్యమి మ.1.29
ఆరుద్ర ఉ.8.48
వర్జ్యం రా.8.06-9.36
దు.ఉ.10.00-10.52, 2) మ.3.15-సా.4.07
శుభసమయం: సా.6.15-7.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. వస్తు, వస్త్రా సేకరణ.

**వృషభం :** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వాహనయోగం.

**మిథునం:** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంతానంనకు నూతన అవకాశాలు.

**కర్కాటకం :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోనివారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** వత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్ప ధనలాభం.

**తుల :** సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:**రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహనాలు, గృహాలు కొనుగోలుచేస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో ఉన్నత హోదాలు పొందుతారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**మీనం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ.240కోట్లు లబ్ధి!

>> న్యాయస్థానాన్ని కోరారు. కాగా ఈ కేసు విచారణ నేడు(గురువారం)న్యాయస్థానంలో న్యాయమూర్తి చేపట్టనుండటంతో బెయిల్ అంశాలపై ఎలాంటి తీర్పు వస్తుందనేది ఉత్కంఠరేపుతోంది. ఇదిలా ఉండగా తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాచేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గోన్న సంస్థలు ఏవీ,ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరా చేశారు అనే వివరాలు రాబట్టారు.అసలు ఆవునెయ్యి సరషరా కిలో 319రూపాయలకు సరఫరా చేయడం కూడా నకిలీనెయ్యిగానే తేలింది. గత పాలకమండలి పెద్దలు, అధికారులు పాత్ర లేకుండా ఇంత నకిలీ తతంగం జరిగేదా అనే వ్యాఖ్యలు గుప్పుమంటున్నాయి. టిటిడికి నకిలీ నెయ్యి సరఫరా విషయంలో పూర్తి ఆధారాలతో సిబిఐ సిట్ కూడా ముందుకు కదులుతోంది. కీలక పాత్రధారులను గాక దేవునికి మోసం చేసి ఖజానాకు గండికొట్టిన అసలైన సూత్రధారులను పట్టుకునే దిశగా కూడా దర్యాప్తు వేగం పెంచారు.పవిత్రమైన లడ్డూలను కలుషితంచేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరిని విచారణ చేయనున్నారనేది ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. ఈ కేసులో క్లైమాక్స్‌లో శిక్ష ఎవరికి పడనుందనేది త్వరలోనే తేలిపోనుంది. ఇప్పటికే తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే కేసులో గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబ్ పరీక్షల నివేదికల ఆధారంగా జంతువుల కొవ్వునూనె కల్తీజరిగిందనే నిర్ధారణకు వచ్చారు. నెయ్యినాణ్యతలేదని దీనివల్లే లడ్డూలు నాణ్యతలేదని 2022లోనే కీలకంగా సమాచారం ఇచ్చిన పోటు వైష్ణవబ్రాహ్మణులు సాక్ష్యాలను సిట్ బృందం సేకరించింది. నకిలీ నెయ్యి సరఫరా జరగడంపై కీలకంగా ముగ్గురు పెద్దలకు తాజాగా నోటీసులు ఇవ్వనున్నారనేది సమాచారం. గతంలోనే నకిలీనెయ్యిపై ఆయా డెయిరీలు కూడా అసలు విషయాన్ని కప్పిపుచ్చుకునే రీతిలో వ్యవహరించిన ఘటనలను ఇప్పుడు టిటిడి వర్గాలు చర్చించుకుంటున్నాయి.



## రాజధానిలో అదనపు భూ సమీకరణకు జులైలో నోటిఫికేషన్

### - మంత్రి నారాయణ

**విజయవాడ.జూన్25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి అవసరాలకు అదనపు భూ సమీకరణకు సంబంధించి వచ్చే నెలాఖరులో సీఆర్‌డీఏ నోటిఫికేషన్ ఇస్తుందని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. భూ సమీకరణపై 2015లో జారీ చేసిన నిబంధనలే అమలు చేసేలా మంత్రివర్గం ఆమోదించిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం అనంతరం సచివాలయంలో నారాయణ విలేకర్లతో మాట్లాడారు.'రాజధాని అమరావతిలో 5వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం,2,300 ఎకరాల్లో స్మార్ట్ పరిశ్రమలు,మరో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు 10వేల ఎకరాలు అవసరం.ఇందుకోసం రైతుల నుంచి 45 వేల ఎకరాలు సమీకరించాలి. అభివృద్ధి చేసిన ప్లాట్లు రైతులకు తిరిగి ఇవ్వాల్సి ఉన్నందున ఎక్కువ భూమి అవసరమవుతుంది. ఇందుకు సంబంధించి రాజధాని ప్రాంతం లోని ఎంఎల్ఏలు,కలెక్టర్‌లకు ఆదేశాలిచ్చాం.గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించాం. రాజధానిలోని 29 గ్రామాలను ఆనుకొని అటు జాతీయ రహదారి,ఇటు కృష్ణానది ఇవతల,ఔటర్ రింగ్ రోడ్డు మధ్యలో అదనంగా భూ సమీకరణ చేయనున్నాం. 2014-19లో సమీకరించిన భూములకు సంబంధించి రైతులకు 98% ప్లాట్లు కేటాయించాం. మిగిలిన 2% అన్నదమ్ముల మధ్య గొడవలు,కోర్టు కేసుల కారణంగా పెండింగ్‌లో ఉన్నాయి'అని వివరించారు. రాజధానిలో 2018లో ఏడాది వ్యవధిలో 360 కి.మీ.ట్రంక్ రోడ్లు,లే అవుట్ల రోడ్లు,ఐకానిక్ భవనాల పనులకు రూ.9వేల కోట్లు ఖర్చుచేశాం. మరో ఏడాదిన్నరలో ప్రాజెక్టు పూర్తయ్యేది.వైకాపా ప్రభుత్వం ఆడిన మూడు ముక్కలాటతో మొత్తం నాశనమైంది.

## హైదరాబాద్-విజయవాడ హైవే గొల్లపూడి వరకు విస్తరించండి

### - కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి



చంద్రబాబు, నితిన్‌గడ్కరి

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ హైవే-65ను గొల్లపూడి వరకు విస్తరించాలని సిఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. విస్తరణను కంచికచెర్ల వరకే పరిమితం చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) భావిస్తోంది. సలహా సంస్థ రూపొందించిన ఫ్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్‌లో అమరావతి ఓఆర్ఆర్ వరకు విస్తరణ చాలని ప్రతిపాదించడంతో ఈ మేరకే ఎన్‌హెచ్ఏఐ పరిశీలిస్తోంది. దీనిపై సిఎం చంద్రబాబు స్పందించారు. గతంలో ఉన్న ప్రతిపాదన ప్రకారం గొల్లపూడి వద్ద విజయవాడ బైపాస్ వరకు హైవేను ఆరు వరుసలుగా విస్తరించాల్సి ఉందేనని కోరుతూ కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీకి తాజాగా లేఖ రాశారు. ఈ హైవే హైదరాబాద్-విజయవాడ కనెక్టివిటీకి సంబంధించినదని,గొల్లపూడి వరకు విస్తరిస్తేనే ప్రయోజనం ఉంటుందని తెలిపారు.హైదరాబాద్ నుంచి మల్కాపూర్ వరకు 40కి.మీ.ఆరు వరుసలుగా ఉంది. మల్కాపూర్ నుంచి విజయవాడ శివారు గొల్లపూడి వద్ద పశ్చిమ బైపాస్ వరకు 226 కి.మీ.ఇప్పుడున్న నాలుగు వరుసల స్థానంలో ఆరు వరుసలుగా విస్తరించేలా గతంలోనే ప్రతిపాదన ఉంది. గత ఏడాది వరకు ఈ హైవే గుత్తేదారుగా ఉన్న జీఎంఆర్ సంస్థతో ఎన్‌హెచ్ఏఐకి వివాదాలు నెలకొనడం,కోర్టు కేసుల కారణంగా విస్తరించలేదు. గత ఏడాది జీఎంఆర్ సంస్థ కాంట్రాక్ట్ గడువు ముగియడంతో విస్తరణకు సిద్ధమయ్యారు.ప 226 కి.మీ. ఆరు వరుసలుగా విస్తరించేందుకు రూ.8,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. దీనికి డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. గొల్లపూడి వరకు కాకుండా అమరావతి ఔటర్ రింగ్ క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించే ప్రతిపాదనను ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల మొత్తం 226 కి.మీ బదులు 198 కి.మీ మాత్రమే విస్తరిస్తారు. కంచికచర్ల నుండి గొల్లపూడి వరకు 28 కి.మీ. ఇప్పుడున్నట్లు నాలుగు వరుసలుగానే ఉంటుంది. దీనిపై ఎన్టీఆర్ జిల్లా ప్రజా ప్రతినిధులు అభ్యంతరం తెలిపారు. ఎన్టీఆర్ కలెక్టర్ వద్ద జరిగిన సమావేశంలో ఎన్‌హెచ్ఏఐ అధికారులను నేతలు ప్రశ్నించారు. ఈ విషయం సిఎం చంద్రబాబు దృష్టికి వెళ్ళడంతో ఆయన తాజాగా గడ్కరీకి లేఖ రాసి...గొల్లపూడి వరకు ఆరు వరుసలు చేయాల్సి ఉందేనని కోరారు. విజయవాడ-మచిలీపట్నం (బందరు) హైవేని నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరించే విషయంలోనూ ఎన్‌హెచ్ఏఐ వింత వాదన తెరపైకి తెచ్చింది. విజయవాడ బెంజి సర్కిల్ నుంచి మచిలీపట్నం వరకు 65 కి.మీ. ఉండగా, ఇందులో కానూరి నుంచి మచిలీపట్నం వరకు 61 కి.మీ విస్తరించేలా తొలుత ప్రతిపాదన ఉంది. బెంజి సర్కిల్ నుంచి కానూరు వరకు ఎక్కడ భవనాలు ఉండటం,అక్కడ ఈ ఎన్‌హెచ్‌కు సేకరించిన భూమి వెడల్పు (ఆర్ఓడబ్ల్యూ)30 మీటర్లే ఉండటంతో...ఈ నాలుగు కి.మీ.ఆరు వరుసలు చేయడం సాధ్యం కాదని తేల్చారు. కానూరు నుంచి ఆర్ఓడబ్ల్యూ 60 మీటర్ల మేరకు ఉంది.

## తిరుమల సమాచారం

### కొండపై మోస్తరుగా భక్తులు



**తిరుమల,జూన్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం గత ఇరవైరోజులుగా భక్తులతో కిటకిటలాడిన తిరుమల బుధవారం ఉదయానికి కొంత మేరకు తగ్గింది. ఉదయం 6గంటలకు వైకుంఠమ్‌లోని 21కంపార్టుమెంట్లలో భక్తులు దర్శనానికి వేచివున్నారు. సర్వదర్శనానికి 14గంటల సమయం నిరీక్షిస్తున్నారు. సాయంత్రానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లు నిండాయి. భక్తులకు సంతోషకరమైన మహాలఘు దర్శనం చేయించేలా అధికారులు ఏర్పాట్లుచేశారు. క్యూలైన్లలో భక్తులకు సకల సౌకర్యాలు అందుతున్నాయి. సాయంత్రం వరకు 41వేలమంది భక్తులు శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. ఎస్ఇడి దర్శనాలకు నాలుగు గంటల సమయం, టైమ్‌స్లాట్ దర్శనాలకు మూడుగంటల సమయం పడుతుంది.

### అందరికీ మంచి జరగాలి : ఎమ్మెల్సీదువ్వాడ



**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం సంతృప్తిగా చేసుకున్నామని, స్వామివారిఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన దువ్వాడ మాదురితో కలసి స్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నకిలీ ఇ స్టాంప్స్ రాకెట్ పై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలి

### ఎస్సార్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యశ్వంత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సార్సీ ఇన్ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ యశ్వంత్

**అనంతపురం, జూన్ 25, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం లో నకిలీ ఈ స్టాంపులు వ్యవహారం బయటపడిందని, ఇలాంటి నకిలీ స్టాంపుల రాకెట్ పై రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కళ్యాణ్ దుర్గం శాసనసభ్యుడు అమిలినేని సురేంద్రబాబు తనయుడు, ఎస్సార్ ఇన్ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అమిలినేని యశ్వంత్ విజ్ఞప్తి చేశారు. నూరు రూపాయల ఈస్టాంపులను లక్ష రూపాయల విలువ గల ఈ స్టాంపులుగా మార్ఫింగ్ చేసి ఈస్టాంపు లను అమ్మకాలు చేసిన ముఠా చర్యలు కళ్యాణ్ దుర్గం లో బయటపడ్డాయని, ఇదేవిధంగా రాష్ట్రంలో జరిగి ఉండే అవకాశం ఉందన్నారు. ఈ స్టాంపు వ్యవహారంలో రాకెట్ చర్యలను ఎదుర్కొనే విధంగా సిస్టంలో లోపాలుంటే సరిచేయాలని ఆయన రాష్ట్ర ఉన్నతాధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం అనంతపూర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్సార్ ఇన్ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ ఏజీఎం సతీష్, సంస్థ ఆడిటర్ బాలాజీ తో కలిసి అమిలినేని యశ్వంత్ మాట్లాడారు. ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ నిర్మాణ రంగంలో 27 ఏళ్ల నుంచి పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుందని, ఎక్కడ మచ్చ లేదని ఆయన వెల్లడించారు. వాస్తవాలు తెలుసుకోకుండా తమ సంస్థపై అనవసరంగా ఆరోపణ చేసినా, సంస్థకు చెడ్డపేరు వచ్చే విధంగా ఎవరు వ్యవహరించినా న్యాయపరంగా చర్యలు తీసుకుంటావని ఆయన వెల్లడించారు. ఈ స్టాంపుల వ్యవహారంలో మా సంస్థ ఎక్కడ తప్పులు చేయలేదని, బ్యాంకుల ద్వారా డబ్బులు చెల్లించిన తర్వాతే ఈ స్టాంపులు కొనుగోలు చేశామని, డబ్బులు చెల్లించకపోతే తమది తప్పు అవుతుందని ఆయన వెల్లడించారు. తమ సంస్థ తరఫున బ్యాంకు రుణాలు తదితర వాటికోసం కళ్యాణ్ దుర్గం లో ఎర్రప్ప సతీమణి ఏజెంట్గా ఉన్న సంస్థ వద్ద ఈ ఈ స్టాంపులను 2023 జనవరి నుంచి కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆ సంస్థ తమకు ఈ స్టాంపులు స్థానంలో నకిలీ ఈ స్టాంపులు అమ్మినట్లు ఇటీవల సంస్థ ఆడిట్ రిపోర్ట్ లో తేలిందని, వెంటనే అందుకు బాధ లేని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. నకిలీ ఈ స్టాంపులు వ్యవహారంలో మేమే పోలీసులకు ఫిర్యాదు చేసి రాకెట్ను బయటికి లాగితే ఈ విషయంలో మాదే తప్పు ఉందని అవాస్తవాలతో ఆరోపణ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. వందల కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేస్తున్న మా సంస్థ చిన్న మొత్తాలలో ఉన్న ఈ స్టాంపులను నకిలీ ఎందుకు తీసుకుంటున్నది? బ్యాంకులు, అధికారులు, ఇతర కాంట్రాక్టర్ల వద్ద మేము ఎలా తల ఎత్తుకొని నిలబడతామని ఆయన ప్రశ్నించారు. అందుకే నకిలీ ఈ స్టాంప్స్ వ్యవహారంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయాలని తాము కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు. 463 లో 19 నకిలీ ఈ స్టాంపులు అని గుర్తించాం ఆడిటర్ బాలాజీ వెల్లడి ఎస్సార్ ఇన్ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ సంస్థ తరఫున అనంతపురం, కళ్యాణ్ దుర్గం, సింగనమల, గుంతకల్లు తదితర ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులు చేసేందుకు బ్యాంకు నుంచి రుణాలు తీసుకునే విషయంలో గత మూడేళ్ల కాలంలో కళ్యాణ్ దుర్గం లోని ఎర్రప్ప, ఆయన సతీమణి నిర్వహిస్తున్న ఏజెన్సీ నుంచి 463 ఈ స్టాంప్స్ తీసుకున్నామని అందులో 19 ఈ స్టాంప్స్ లు నకిలీవని తమ ఆడిట్లో తేలినట్లు ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ ఆడిటర్ బాలాజీ వెల్లడించారు.

## ఎమర్జెన్సీ చీకటిరోజులు గుర్తుంచుకునేలా యువతలో అవగాహన : బిజెపి



**తిరుపతి,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** మన రాజ్యాంగాన్ని బలహీన పరిచి దేశంలో అత్యవసర పరిస్థితి విధించడంఒక చీకటి అధ్యాయమని, దీన్ని మనం ఎప్పటికీ మరచిపోలేమని బిజెపి కేరళ రాష్ట్ర కో ఇన్‌ఛార్జి అపరాజిత సారంగి తెలిపారు. 1975లో అప్పటి అత్యవసర పరిస్థితిని వ్యతిరేకించిన వ్యక్తులను జైల్లో పెట్టిన అదే పార్టీ ఇప్పుడు ఏవేవో మాట్లాడుతుందన్నారు.దేశంలో అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి 50ఏళ్ళు పూర్తయిన సందర్భంగా బుధవారం తిరుపతిలో ఓ సమావేశం హాలులో తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రనేత భానుప్రకాశ్‌రెడ్డి, జల్లిమధుసూదన్, జిల్లా సాంస్కృతిక విభాగం గుండాల గోపీనాథరెడ్డి, నాయకులు సుబ్రమణ్యంయాదవ్, మల్లారపురవిప్రసాద్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి తదితరులతో కలసి అపరాజిత సారంగి మేధావుల సదస్సులో పాల్గొన్నారు. ఆనాటి పరిస్థితులు ప్రదర్శనను తిలకించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనంపాటించారు. చీకటి అధ్యాయాన్ని ఎవరూ మరచిపోలేరన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**కోవూరు (నెల్లూరు), జూన్ 25, ప్రభాతవార్త :** వేసి ఉన్న గేటు లోంచి దూరివచ్చిన ఎస్.కె హుస్సేన్ భాష (68) రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి పడుగుపాడు రైల్వే గేట్ ప్రాంతంలో జన శతాబ్ది రైలు ఢీకొనడంతో ఈ పరిస్థితిచోటు చేసుకుంది. పెద్ద పడుగుపాడు ప్రాంతానికి చెందిన ఎస్కే హుస్సేన్ భాష స్థానిక బజాజ్ సెంటర్లో మంచాలు అల్లుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి పని ముగించుకొని మోపెడ్ లో ఇంటికి వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

## నిరంతర శ్రమతోనే నిర్దేశిత లక్ష్యసాధన

### - టికెట్ చెకింగ్ సిబ్బందికి మ్యాన్ ఆఫ్ ది మంత్ అవార్డులు ప్రదానం చేసిన డిఆర్ఎం గుప్తా



డిఆర్ఎం గుప్తాచే అవార్డులు తీసుకుంటున్న టిక్కెట్ చెకింగ్ సిబ్బంది

**గుంతకల్లు రైల్వే, జూన్ 25,ప్రభాతవార్త** నిరంతర శ్రమ అంకితభావంతో పనిచేయడం ద్వారా మాత్రమే నిర్దేశిత లక్ష్యాలను సాధించగలమని గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. స్థానిక ఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన మ్యాన్ ఆఫ్ ద మంథ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గత ఏడాది నవంబరు నుంచి ఈ ఏడాది మార్చి నాటికి డివిజన్ పరిధిలోని స్క్వాడ్ విభాగంలో తిరుపతి,రేణిగుంట, కడప, గుంతకల్లు, రాయచూరు స్క్వాడ్ డిపోలలో పనిచేస్తున్న టిక్కెట్ చెకింగ్ సిబ్బంది, డివిజనల్ స్క్వాడ్ ఒన్నూరమ్మలతో పాటు స్లీపర్ విభాగంలో తిరుపతి,రేణిగుంట,గుంతకల్లు,ధర్మవరం స్లీపర్ డిపోలలో పనిచేస్తున్న మొత్తం 31మంది టిక్కెట్ చెకింగ్ సిబ్బందికి డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అవార్డులను అందచేశారు. కార్యక్రమంలో సీనియర్ డిసిఎం మనోజ్,ఏసిఎం ధనుంజయ కుమార్ సింగ్,సిటిఐలు, సిసిఐలు తదితరులు పాల్గొన్నారు.

## పి4లో మార్గదర్శుల సంఖ్య పెంచాలి

### - మంచి ఫలితాలు చూపిన మార్గదర్శులకు గుర్తింపు, గౌరవం : పి4పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు..

**విజయవాడ, జూన్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** జీరో పావర్టీ లక్ష్యంగా ప్రభుత్వం తీసుకువచ్చిన పీ4 విధానంపై అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై సిఎం సమీక్షించారు. పీ4 విధానంలో మేలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19,15,771 బంగారు కుటుంబాలను గుర్తించగా వారిలో ఇప్పటి వరకు 87,395 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని అధికారులు వివరించారు. సమాజంలో చాలామంది ఏదో ఒక రూపంలో పేదలకు సాయం చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని, అలాంటి వారికి పీ4ను వేదికగా మార్చాలని సిఎం అన్నారు. మార్గదర్శకులుగా ఉండేవారిని సంప్రదించేందుకు...బంగారు కుటుంబాలను వారితో అనుసంధానం చేసేందుకు మరింత ఎక్కువ దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిత్యం మోనిటరింగ్ చేసేందుకు కాల్ సెంటర్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. మార్గదర్శకులుగా ఉండాలనుకునే వారికి అసవరమైన సమాచారాన్ని, గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసంధానించిన తరవాత.... అంతకుముందు వారి పరిస్థితి, బంగారు కుటుంబంగా ఎంపికైన తరువాత వారి జీవన ప్రమాణాలను తెలుసుకునేందుకు సర్వేలను కూడా నిర్వహించాలని సిఎం సూచించారు. కార్యక్రమం అమలుపై విధిగా ఆడిటింగ్ నిర్వహించడం, మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం, శ4 ప్రభావాన్ని నివేదకల ద్వారా ఎప్పటికప్పుడు మార్గదర్శకులకు కూడా అందించాలన్నారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఐఆర్‌లు, సెలబ్రిటీలు, ఉన్నత వర్గాలవారితో ప్రత్యేక కార్యక్రమాలు పీ4 కాన్సెప్ట్‌ను వివరించి...వారిని మార్గదర్శులుగా ఉండేందుకు ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శుల భాగస్వామ్యం పెంచేందుకు టాప్ 100 కంపెనీలకు చెందిన సీఈఓలు, సివోవోలు, సీఎఫ్ఓ, ఎండిలు, చైర్మన్‌లతో నేరుగా తానే మాట్లాడి పిలుపు నిస్తానని సిఎం అన్నారు. దీంతో పాటు దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారితో వర్చువల్ విధానంలో సమావేశమై కార్యక్రమ ప్రాధాన్యత, ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించి మార్గదర్శులుగా ముందుకొచ్చేందుకు వారిని ఆహ్వానిస్తానని అన్నారు. ఎన్ఆర్ఐలను పీ4 అడ్వైజర్లుగా పెట్టి....ఎన్ఆర్ఐలను మార్గదర్శకులుగా చేర్చేందుకు ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉన్నట్లు సిఎం తెలిపారు.

### ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో

## ఒక విద్యార్థికి.. ఇద్దరు ఉపాధ్యాయులు

**ఆత్రేయపురం.జూన్ 25,(ప్రభాత వార్త)** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు నేడు వెల వెలబోతున్నాయి.జూన్ 1వ తేదీన తల్లికి వందనం ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి వేయడం జరిగింది. మరో ప్రక్క స్కూల్ యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగ్, మధ్యాహ్నం భోజనం ఎంతో ఆధునికరణతో తరగతిగదులు ఇన్ని సౌకర్యాలు ఉన్నా విద్యార్థుల రాక కోసం ఎదురుచూస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఆత్రేయపురం మండలం లొల్ల బీసీ కాలనీలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక 1 నెంబరు పాఠశాలలో ఒకటి నుండి రెండో తరగతి వరకు విద్యాబోధన చేస్తున్నా విద్యార్థులు లేక పోవడం విశేషం. ఇద్దరు టీచర్లు ఉండగా ఇద్దరూ కలిపి ఒక విద్యార్థికి చదువు చెబుతుండడం విశేషం. అలాగే తాడిపూడి ఎస్సీ కాలనీలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండో నాలుగో తరగతి చదివే ఇద్దరు మాత్రమే చదువుతున్నారు. వారికి ఒకరే ఉపాధ్యాయులు. కానీ కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఉన్న ఉపాధ్యాయులు లేరు. ఉపాధ్యాయులు ఉన్నచోట విద్యార్థులు లేరు ఎందుకు ప్రభుత్వ పాఠశాలకు ఎన్నో మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నా విద్యార్థులు రావడంలేదంటే.. ఉపాధ్యాయులకు చదువు చెప్పక రావడంలేదా.. లేదంటే ప్రైవేట్ స్కూల్ లో పిల్లలను చదివించడానికి ప్రజలు మొగ్గుచూపుతున్నారా. అన్నది దేవుడికే ఎరుక... అంకంపాలెం గ్రామ శివారు పాటి చెరువుదగ్గర స్కూలు ఉన్నప్పటికీ అది శిదిలావస్థకు చేరడంతో గత వైసీపీ ప్రభుత్వం లో కూల్చివేసి నూతన భవనం నాడు నేడు10లక్షలతో నూతనంగా భవనం చేపట్టారు. అక్కడ విద్యార్థులను కొంతకాలం బిసి కమ్యూనిటీ భవనలో చదువులు నిర్వహించేవారు.. కొంతకాలం నిర్వహించకా విద్యారలు లేక పూర్తిగా మూసివేశారు. అలాగే తాడపూడి ప్రాథమిక పాఠశాల వైకాపా హయాంలో నాడు నేడు లో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన పాఠశాల భవనం నిర్మాణం పనులు నిలిచిపోవడంతో పక్కన ఉన్న కమ్యూనిటీ హాల్లో భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. దీంట్లో ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఒకప్పుడు ఈ స్కూల్లో 15 నుండి 20 మంది దాకా చదివే వారు. జూన్ 14న ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్ అయిన తర్వాత కొన్ని పాఠశాలల్లో రిలీవర్ రాలేదన్న కారణంగా ఉపాధ్యాయులని బదిలీ అయిన ప్రాంతాలకు రిలీవ్ చేయలేదు. దాని తర్వాత ఆ స్థానాలలో కొత్తగా ఎం టి ఎస్ ఉపాధ్యాయరాలు వచ్చినా లొల్ల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల 1 రెగ్యులర్ ఉపాధ్యాయరాలుతో పాటు ఆ ఇద్దరు టీచర్లు అదే పాఠశాలలో కొనసాగుతున్నారు.ఇది అధికారులు నిరక్ష్య ్యంగా గా చెప్పవచ్చు. వల్ల ఒకచోట ఉపాధ్యాయుల అధికంగానూ విద్యార్థులు తక్కువగాను మరొకచోట విద్యార్థులు అధికంగాను ఉపాధ్యాయులు తక్కువగాను ఉన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేయాలి.

## రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం : ముఖ్యమంత్రి చంద్రబాబు

### - నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ సమీక్షలో సిఎం

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రంలో నైపుణ్య శిక్షణ అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉన్నత విద్యలో తీసుకురావాల్సిన కొత్త కోర్సులపై అధ్యయనం చేయాలని సూచించారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. 'కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగించి రాష్ట్రం,దేశం,ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగావకాశాలు ఎక్కడ ఉనానయో తెలుసుకొని నైపుణ్యం పోర్టల్‌లో పొందుపర్చాలి. యువతకు ఈ సమాచారం అందేలా చూడాలి. యువత తమ వివరాలు నమోదు చేయగానే ఆటోమేటిక్‌గా రెజ్యూమే వచ్చేలా పోర్టల్‌ను డిజైన్ చేయాలి. ఇప్పటికే రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటి ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. ఐటీ కోర్సులు చేసిన విద్యార్థుల నైపుణ్యాలను సైతం అంచనా వేయాలి' అని సూచించారు.'ఏపీ యువతకు గ్లోబల్ స్థాయిలో ఉద్యోగాలు లభించే లక్ష్యంతో పని చేయాలి. జర్మనీ,ఇటలీ,సింగపూర్ సహా వేర్వేరు దేశాల్లో వైద్యారోగ్యం,నిర్మాణం,పర్యాటకం,ఐటీ,లాజిస్టిక్స్,ఉత్పత్తి రంగాల్లో ఉన్న విస్తృతమైన అవకాశాలు దక్కించుకునేందుకు విదేశీ భాషా నైపుణ్యాలను పెంచాలి. ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్,ఆన్‌లైన్ ప్రత్యామ్నాయాలను పరిశీలించాలి. ఆంగ్లంతో పాటు విదేశీ భాషల విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో క్లస్టర్ల వారీగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ చేపడుతున్నట్లు ముఖ్యమంత్రికి మంత్రి నారా లోకేష్ వివరించారు. రాష్ట్రంలో ఐదు క్లస్టర్లతో నైపుణ్యాలు అందించేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. నైపుణ్య శిక్షణ,ఉద్యోగాల కల్పనలో టోనీ బ్లెయిర్ ఫౌండేషన్‌తో కలిసి ఏపీ పనిచేస్తోందన్నారు.ఐటీఐ,పాలిటెక్నిక్‌లలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లో 1,164 ఉద్యోగ మేళాలు నిర్వహించగా....ఇప్పటి వరకు 61,991 మందికి ఉద్యోగాలు లభించినట్లు లోకేష్ వివరించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారిలో 74,834 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు.

## కృష్ణా గోదావరి జలాల్లో రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాటం

### - గోదావరి బనకచెర్ల పథకాన్ని విరమించుకోండి: ఎబి వెంకటేశ్వరరావు




సమావేశంలో మాట్లాడుతున్న విజయవాడ ఆలోచనాపరుల ప్రతినిధులు ఎబి వెంకటేశ్వరరావు

**విజయవాడ, జూన్ 25, ప్రభాతవార్త :** పోలవరం బనకచర్ల అనే ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనగా, వాస్తవానికొస్తే కెసిఆర్ - జగన్ - మెగా కృష్ణారెడ్డి బుర్రల్లో ఉన్నప్పటికి ముందుకు వచ్చి దాన్ని అత్యంత వేగంగా కేంద్ర జల సంగంతోఆమోదింపచేసుకోవాలని, కేంద్ర ఆర్థిక సాయంతో నిర్మించాలని అంటూ పరుగులెత్తుతున్న నేపథ్యంలో ఇది తెలంగాణలో రాజకీయ పార్టీల మధ్య ఒక ఫుట్‌బాల్‌గా మారింది. దీనిమీద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలను ఈ మధ్యనే విన్నాం. అసలీ బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ అవసరాలకు ప్రయోజనాలకు కృష్ణాజాలాల్లో రాష్ట్ర వాటా పరిరక్షణకు అనుగునంగా ఉన్నదా ! లేదా ! అని ప్రశ్నించుకోవాలి. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని కేవలం కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులకు లబ్ధి చేకూరుస్తూ రాష్టానికి ఒక గుదిబండలా మారనున్నదని మా అభిప్రాయం. ఉమ్మడి రాష్ట్రంలో బచావత్ ట్రిబ్యునల్, తర్వాత బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ రెండు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 800టిఎంసిల పునరుత్పత్తి జలాలతో కలిపి 811 కృష నికర జలాలని కేటాయించాయి. రాష్ట్రం విడిపోకముందు ఇందులో 512 టిఎంసి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులకు 299టిఎంసి తెలంగాణాలో ఉన్న ప్రాజెక్టులకు వినియోగంలో ఉండేవి. విభజన తర్వాత ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉన్న ఆ జాబితాను మొదటి అపెక్స్ కౌన్సిల్ కేంద్ర జలశక్తి మంత్రి, ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. నాటి ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, కెసిఆర్ మినిట్స్‌పై సంతకాలు చేశారు. కానీ తర్వాత కాలంలోదాన్ని తాత్కాలిక ఒప్పందమని కెసిఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తూ వచ్చారు. రాజకీయ కారణాలతో తెలంగాణ ఎన్నికలకు కాస్త ముందు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ లేవనెత్తిన నీటి వివాదంపై బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ గడువు పొడిగించి ఆ పని అప్పగించింది. ప్రాజెక్టుల వారీగా ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేసిందా లేదా తేల్చి రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదానికి పరిష్కారం చూపెట్టాలని ఆదేశించింది.

## వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..

### ప్రియుడితో భర్తను చంపించిన భార్య - స్క్రూడ్రైవర్‌తో పొడిచి హత్య

**అనంతపురం, జూన్ 25, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం నగర సమీపంలో బుధవారం జరిగిన సురేష్ బాబు దారుణ హత్య కేసులో నిందితులను ఆరు గంటల్లోపు అనంతపురం రూరల్ పోలీసులు పట్టుకున్నారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 2 No. of works with a total ECV of **Rs.88.03 Lakhs** with last dates varying from 07-07-2025 & 10-07-2025.

For further details logon **to www.apeprocurement.gov.in**

**Sd/-Metropolitan Commissioner, VMRDA**

వార్త

పోగొట్టుకున్న ధనాన్ని తిరిగి సంపాదించుకోవచ్చు. కానీ పోగొట్టుకున్న కాలాన్ని తిరిగి సంపాదించలేం. కనుక ధనం కన్నా కాలం విలువైనది.

-సైరన్

# ఆర్థిక పంపకాల్లో కేంద్రానికి సమదృష్టి అవసరం!

**భారత్ అవలంబిస్తున్న ప్రజాస్వామ్య విధానానికి పాలనలోని పద్ధతులకు ఒక విలువా, గౌరవమూ, అన్ని దేశాలలో కేవలం ప్రజాస్వామ్యం ఉన్న వాటిల్లోనే కాదు, మరో పాలనాపద్ధతి అవలంబిస్తున్న దేశాల్లో కూడా ఉంది. దానికి కారణం అంతర్గతంగా దేశంలో ఎన్ని పార్టీలు ఉన్నా ఎంతగా విభిన్న దృక్పథాలున్నా దేశం బయట మాత్రం అందరి నాయకుల, ప్రజల ధోరణి ఒక్కటే అని భారతదేశం కులమతాలకు అతీతంగా ప్రవర్తిస్తుందని ఆ గొప్ప పేరును తాత్కాలిక అవరోధాలతోటి, వైషమ్యాలతోటి, మేము గొప్ప అంటే మేము గొప్ప అనే అహంకార ధోరణులతోటి పోగొట్టుకోకూడదు. గౌతమ బుద్ధుడు, శంకరాచార్యులు, జాతిపిత మహాత్మాగాంధీ వారసులు అని ప్రపంచమంతటా భారతీయతనూ, భారతీయులను గౌరవిస్తూ విలువనిస్తూ, శ్లాఘిస్తున్నప్పుడు మనను మనం తక్కువ చేసుకోకూడదు. అందుకే ఏ పార్టీ అటు కేంద్రంలో కానీ ఇటు రాష్ట్రాల్లోకానీ, ప్రభుత్వంలోనూ అధికారంలో ఉన్నా అందరికీ పాలనాపరంగా, ఆర్థికంగా సమదృష్టితో చూడకతప్పదు.**



రావులపాటి సీతారాంరావు

కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సామరస్య ధోరణి పొరపొచ్చాలు లేకుండా ఉండాలంటే ఆర్థిక వెసులుబాటు ఇరు ప్రభుత్వాలకూ మేలు చేకూర్చే విధంగా ఉండాలి. అప్పుడే 'డబుల్ ఇంజన్' ప్రణాళిక విభిన్న పార్టీలు, ప్రభుత్వాలలో ఉన్నా, సర్దుకొనిపోయే 'ధోరణి' ప్రజల హితవు కోసం ఏర్పడుతుంది, ఫలిస్తుంది. పదహారవ ఫైనాన్స్ కమిషన్ (ఎస్.ఎఫ్,సి) చేసే ఆర్థిక వనరులను పంచే రికమెండేషన్స్ ఏప్రిల్ ఒకటి 2026 నుంచి ఆమోదించబడితే పరిగణనలోకి వస్తాయి. అరవింద్‌పనగారియా ఈ కమిషన్ ఛైర్మన్. 28 రాష్ట్రాలలో 22 రాష్ట్రాలు (బిజెపి ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలతోసహా) టాక్స్ కలెక్షన్ల నుంచి ఎక్కువ షేర్‌ను అంటే 41శాతం నుంచి 50శాతం వరకు కోరాయని అనటం గమనార్హం. వారు ఆవిధంగా కోరటం సమంజసమే! అయితే కేంద్ర ప్రభుత్వం ఈ 'డివిజబుల్ పూల్'ను కుదించి తమ టాక్స్ రెవెన్యూ వనరులను 'నాన్ షేరబుల్ సెసెస్, సర్‌చార్జీల ద్వారా పెంచుకోవటం విశేషం. 2015-16 నుంచి 2019-20 (పాండమిక్ సంవత్సరాల ముందు ఉన్న 12.8శాతం టాక్స్ రెవెన్యూను2020-21, 2023-24 (బడ్జెట్ ఎక్స్‌పెండీచర్) 18.5శాతంకు పెంచుకుంది. దీనివల్ల రాష్ట్రాలు ఎక్కువగా ఆర్థిక వనరుల కోసం కేంద్రం మీద ఆధారపడే పరిస్థితి అనివార్యంగా మారింది. రాష్ట్రాలు ఆర్థిక వనరులను పెంచుకొనే స్థితి (జిఎస్టీ తర్వాత ) అంతంత మాత్రమే. అయితే జిఎస్టీ కలెక్షన్స్ బాగానే ఉన్నా, తగ్గిపోయిన రాష్ట్రాల వనరులను ఏవిధంగా పెంచుకోవాల్నో ఇంకా కేంద్రం తేల్చని పరిస్థితి. ప్రస్తుతం అమలులో ఉన్న ఫార్ములా జనాభా నిష్పత్తిని ఎక్కువగా పరిగణనలోకి తీసుకోవటంతో ఆర్థిక వనరులు రాష్ట్రాలకు పంచటంలో చాలా తేడాలు రాష్ట్రాల మధ్య కొట్టొచ్చినట్లు కన్పడుతున్నాయి. జనాభాను కేంద్ర మార్గదర్శక సూత్రాల ప్రకారం అదుపులో పెట్టటం దక్షిణాది రాష్ట్రాలకు శాపంలా మారింది. బాధ్యతాయుతంగా పాలన సాగించటం వల్ల ఈ రాష్ట్రాలు తక్కువ ఆర్థిక వనరులను జనాభా దామాషా మీద పొందటం ఒక విధంగా పెనాల్టీగానే చెప్పాల్సిన పరిస్థితి. ఉత్తరాది రాష్ట్రాలు (ప్రత్యేకంగా రాష్ట్రాలను ఇక్కడ బట్టబయలు చేయనవసరం లేదు)కానీ జనాభా పెరుగుదలను లెక్క చేయకుండా పాలన సాగించటం వల్ల ఈ విధమైన విభజన వారిని ఎక్కువ లాభం పొందేస్థాయికి కేంద్ర ఫార్ములా ఎత్తేసినట్లుగా, దక్షిణాది రాష్ట్రాల వారు ఎత్తిచూపటంలో తప్పులేనే లేదు. ఈ విధంగానే ఆర్థిక వనరులను రాష్ట్రాలకు ఫైనాన్స్ కమిషన్ రికమెండేషన్ల పేరుతో పంచటం, మార్పు లేకుండానే ఈ పరిస్థితిని కొనసాగించటం, 'కోపరేటివ్ ఫెడరలిజం'ను ప్రక్కకు నెట్టేసినట్లే. బిజెపి ప్రభుత్వం ఈ మూల సూత్రాన్ని పదేపదే వల్లించటం మాటలకు చేతలకూ ఉన్న వ్యత్యాసాన్ని బట్టబయలు చేస్తుంది. ఛైర్మన్ పనగారియా కూడా 50శాతం(9పాయింట్ల పెంపుతో) కేంద్రం తమవంతు రాష్ట్రాల స్థితిగతులకు కుదుపు తెచ్చినట్లే అని భావించారు.



అయితే ప్రస్తుత పహెల్గాం సంఘటన వల్ల డిఫెన్స్ ఖర్చులు, ఆయుధాల ఉత్పత్తి సరఫరా, ఆర్మీని ఆధునీకరించడం చేపట్టాల్సిన అవసరం రావటంతో ఇబ్బడిముబ్బడిగా పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. డిఫెన్స్ కోసం చేసే ఖర్చులే కాకుండా ఇతర ప్రాజెక్టుల ఖర్చులను కాదనలేక, పెరుగుదలకు అనివార్యంగా కేంద్రం భావించకపోవటం కమిషన్ పరిగణనలోకి తీసుకోక తప్పటంలేదు. అందుకనే కమిషన్,కేంద్రం షేరును తగ్గించటం కష్టసాధ్యం అనుకొని రాష్ట్రాల షేర్‌ను 41శాతం దగ్గరే స్థిరీకరించే ఆలోచనను చేయక తప్పటం లేదేమో! అయితే ఈ పరిస్థితి వల్ల ఫెడరల్ విధానంలో లొసుగులు ఏర్పడే అవకాశం ఉంది. వ్యక్తికైనా, సమాజానికి అయినా, రాష్ట్రాలకైనా, ఆర్థిక పరిస్థితుల మెరుగుదల ఉంటేనే ప్రజాస్వామ్య విధానం పట్ల మరింత పటిష్టమైన నమ్మకం ఏర్పడుతుంది. అంత పెరుగుదల (టాక్స్ రెవెన్యూ పంపకంలో) లేకపోయినా కొంతలో కొంత పెంచటం రాష్ట్రాలకు తృప్తి కలిగిస్తుంది. ఫైనాన్స్ కమిషన్ సెసెస్‌ను సర్‌చార్జీలను అడ్డగోలుగా వాడకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించాల్సిన అవసరం ఉంది. నిర్దిష్టంగా కేంద్రం గ్రాస్ టాక్స్ రెవెన్యూను స్థిరీకరించడం కూడా కమిషన్ సూచించటం మంచిది. జనాభా ఫార్ములా మీదనే పూర్తిగా ఆధారపడకుండా, రాష్ట్రాలలోని సుపరిపాలనను కేంద్రం పరిగణనలోకి తీసుకొని ఆర్థిక వనరులు వసూలు చేయబడ్డ పన్నులను విభజించటంలో, నిష్పక్షపాతంగా వ్యవహరించినప్పుడే 'కోపరేటివ్ ఫెడరలిజమ్'కు నిజమైన అర్థం ఏమిటో ప్రజల ప్రయోజనార్థం తెలిసివస్తుంది. రాష్ట్రాల అవసరాలు, విస్తీరణ, ప్రభుత్వాల సమర్థపాలన కూడా కేంద్రం పరిగణనలోకి తీసుకొని ఆర్థిక వనరులను పెంచటంలో సమతుల్యతతోపాటు సమంజసమైన వైఖరిని అవలంబించాలి. మా ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి మళ్లీ ఎన్నికలలో గెలవటానికి ఎక్కువ వనరులు వారి పలుకుబడి ఈసారి ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకే సమకూర్చాలని ఏ కేంద్ర ప్రభుత్వం భావించినా అది ప్రజాస్వామ్య వ్యవస్థకు పనికిరాదు. పైగా ఆ వ్యవస్థ విలువలను తగ్గించి మరోదిశగా పాలన సాగించినట్లే!. ఆ అవగాహన ఉన్నప్పుడే కేంద్రం అన్ని రాష్ట్రాల ప్రజలను సమదృష్టితో చూడటమే కాకుండా సుపరిపాలన,ప్రజాక్షేమం, అభివృద్ధికి తోడ్పడినట్లు అని మన ప్రజలే కాదు, ప్రపంచమంతా భావిస్తుంది.భారత్ అవలంబిస్తున్న ప్రజాస్వామ్య విధానానికి పాలనలోని పద్ధతులకు ఒకవిలువా,గౌరవమూ, అన్ని దేశాలలో కేవలం ప్రజాస్వామ్యం ఉన్న వాటిల్లోనే కాదు, మరో పాలనాపద్ధతి అవలంబిస్తున్న దేశాల్లో కూడా ఉంది.దానికి కారణం అంతర్గతంగా దేశంలో ఎన్ని పార్టీలు ఉన్నాఎంతగా విభిన్న దృక్పథాలున్నా దేశం బయటమాత్రం అందరి నాయకుల, ప్రజల ధోరణి ఒక్కటే అని భారతదేశం కులమతాలకు అతీతంగా ప్రవర్తిస్తుందని ఆ గొప్ప పేరును తాత్కాలిక అవరోధాలతోటి, వైషమ్యాలతోటి, మేము గొప్ప అంటే మేము గొప్పఅనే అభిజాత్య అహంకారధోరణులతోటి పోగొట్టు కోకూడదు. గౌతమ బుద్ధుడు, శంకరాచార్యులు, జాతిపిత మహాత్మా గాంధీవారసులు అని ప్రపంచమంతటా భారతీ యతనూ, భారతీయులను గౌరవిస్తూ విలువనిస్తూ, శ్లాఘి స్తున్నప్పుడు మనను మనం తక్కువ చేసుకోకూడదు. అందుకే ఏ పార్టీ అటు కేంద్రంలో కానీ ఇటు రాష్ట్రాల్లో కానీ,ప్రభుత్వంలోనూ అధికారంలో ఉన్నా అందరినీ పాలనాపరంగా, ఆర్థికంగా సమదృష్టితో చూడకతప్పదు. ●

# 'అణు'వంత రహస్యం!


ఎలాగోలా యుద్ధం ముగిసింది కాని వాటి తాలూకు సందేహాలు ఇంకా ఉండనే ఉన్నాయి. అది తాత్కాలికమా, శాశ్వతమా అన్న విషయాల్లో ప్రేక్షకులు, వీక్షకులు ఎటూ తేల్చుకోలేకపోవచ్చు. అసలేం జరిగింది అన్న అంశాలపై లోతు విషయాలు ఆయా దేశాలకే తెలుసు తప్ప మరొకరికి తెలుసుకోవడం సాధ్యం కాదు. కొండమాళిగలో ఉన్న 408 కెజిల యురేనియం ఎక్కడికి పోయింది? అన్న ఊహాగానాలే తప్ప అసలుసిసలు వివరాలు బయటపడలేదు. దీని విషయంలో ఇఆరనన అత్యంత జాగరూకత వహించినట్లేఉంది. లేకుంటే ఈ పాటికి 'యురేనియం పంచాయతి' పెద్దఎత్తున జరిగేఉండాలి. ఎవరి వ్యూహాలతో వారు ముందుకుదిగినా ఎవరు నెగ్గారు? ఎవరు తగ్గారు? అనే విషయాలను క్రోడీకరించుకోవాల్సి వస్తే కష్టనష్టాలు ఇరువురికీ సమపాళ్లే. కానీ ఇరాన్‌లో దుర్భేద్యమైన 'ఫోర్డో' అణు తయారీ కేంద్రంలోపలి చిదంబర రహస్యమే ఎవరికీ అంతుబట్టడం లేదు. ప్రస్తుతం జరిగింది 12 రోజుల యుద్ధానికి తాత్కాలిక ముగింపు మాత్రమే. ఇప్పటికే ప్రపంచంలో రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్- గాజా యుద్ధాలతో సతమతమవుతుండగా మధ్యలో భారత్,పాక్ యుద్ధం చెలరేగి విరామ చెప్పుకొంది సరికదా! ఇరాన్ ఇజ్రాయెల్ దేశాలమధ్య అణు సంబంధిత విరోధం కలిగి యుద్ధాన్ని ఓ స్థాయికి తీసుకెళ్లాయి. అమెరికా ఖతార్‌ల మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ ఒప్పందంతో కొంత వరకు పశ్చిమాసియా శాంతించినట్లే. అలా అనివారు అదే మాటమీద నిలబడతారని చెప్పలేం. ఈ యుద్ధంలో 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరిట ఇరాన్‌పై ఇజ్రాయెల్‌కు చెందిన 200 యుద్ధవిమానాలు దాడులు చేశాయి. ఇరాన్ అణు కేంద్రాలతోపాటు యురేనియం కన్వర్షన్ ప్లాంట్లు, క్షిపణి అభివృద్ధి కేంద్రాలు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్‌జిసి) కేంద్రాలను ఇజ్రాయెల్ సమూలంగా నాశనం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్ అణుయుద్ధానికి నేపథ్యమైన ఇరాన్ అణుకార్యక్రమం గురించి చెప్పుకోవాల్సి వస్తే, ఇరాన్‌అణు కార్యక్రమాన్ని ఆపాలనే ఆరాటంతోఅందులో పనిచేస్తున్న 10 మంది ఇరాన్ సైంటిస్టులను ఇజ్రాయెల్ బలగాలు 'ఆపరేషన్ నార్నియా'తో మట్టుపెట్టింది. ఎవరికీ తెలియని ఓ రహస్య ఆయుధాన్ని ఇజ్రాయెల్ వాడింది. ఎంతో పకడ్బందీ ప్రణాళికతో వ్యూహరచన చేసే ఇజ్రాయెల్ ఇరాన్ 'ఫోర్డో' స్థావరం ఎక్కడుందో తెలుసుకోగలిగింది తప్ప అక్కడ వున్న యురేనియం తరలింపును గ్రహించలేకపోయింది. ఈ యుద్ధంలో చెప్పుకోవాల్సింది ఇరుదేశాల వ్యూహ ప్రతివ్యూహాల గురించే. ఇరాన్‌లోని మూడు అణుపరిశోధనా కేంద్రాలపై అమెరికా ఆరుబంకర్ బస్టర్ బాంబులతో దాడిచేసినా అక్కడ ఉన్న యురేనియాన్ని ఎలా ముందుగానే ఎక్కడికి తరలించారన్నది అంతుపట్టని రహస్యంగా మారింది. ఈ యురేనియం శుద్ధి విషయంలోనే ఆది నుంచి ఇజ్రాయెల్ మండిపడుతోంది. దాని ఆచూకీ ఒదిలిపెట్టి భూగర్భ స్థావరాలను ధ్వంసం చేయడమొక్కటే ఇజ్రాయెల్ విజయంగాచెప్పాలి. అంతకు ముందు అమెరికా ఫోర్స్ దూకుడుపనికొచ్చింది. ఆ తర్వాత కానీ తెలియలేదు. యురేనియం నిల్వలు స్థలం మారాయని,ఈ విషయంలో సమాచారంసేకరణలో ఇజ్రాయెల్ వెనుకబడి ఉన్నట్లు అర్థమౌతోంది. కాగా ఈ యురేనియం నిల్వలపై ప్రపంచ దేశాలన్నీ ఆందోళన చెందుతున్నాయి. ప్రస్తుతం మాయమైన యురేనియం నిల్వలతో 10అణ్వస్త్రాలను తయారు చేయొచ్చనిఅమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ వెల్లడించారు. విశేషమేమిటంటే యురేనియం నిల్వలను రహస్యప్రదేశానికి గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. తాజాగా ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాలు ఏదైనా అణ్వస్త్ర ఒప్పందం చేసుకోదలిస్తే మొన్నటి దుర్ఘటనలో మాయమైన యురేనియం నిల్వలను సాకుగా చూపించి 'గొంతెమ్మ కోరికలు' బయట పెట్టే అవకాశముంది. అంటే షరతులు పెట్టే స్థాయిలో ఇరాన్ ఉంటుందన్నమాట. ఇరాన్‌లోని నతాంజ్,ఇస్ఫహాన్, ఫోర్డో, అణు పరిశోధనా కేంద్రాలపై దాడికి ముందుగానే యురేనియం నిల్వలతోపాటు కొన్ని కీలక పరికరాలను వేరొక సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఆ సమయంలో తీసిన ఉపగ్రహ చిత్రాలను పరిశీలిస్తే వరుసగా బయట16 ట్రక్కులు కనిపించాయి. వీటనన్నిటినీ మరో భూగర్భ అణుస్థావరానికి పంపించి ఉంటారని ఇజ్రాయెల్ ఊహిస్తోంది. 'కొండను తవ్వి ఎలుకను పట్టిన' చందాన ఇరాన్ అణు కేంద్రాలపై దాడి వ్యవహారం కనిపిస్తోంది. భారీ స్థాయిలో అమెరికా బి2బంకర్లను, ఆపై ఇజ్రాయెల్ 12 బంకర్ బస్టర్ బాంబులు వేసినా అక్కడ దొరికిందేమీ లేదు. పట్టుకున్నదేమీలేదు. స్థావర విధ్వంసం తప్ప. అణ్వస్త్ర సంపదనేమీ పట్టుకోలేకపోయారు. తమ దేశ శాంతియుత ప్రయోజనాల కోసమే తాము అణుశక్తిని ఉపయోగించుకునే చట్టబద్ధ హక్కులకోసమే తమ ఆరాటమని, వాటిని తప్పక కాపాడుకోగలమని ఇరాన్‌అధ్యక్షుడు పెజిష్కియాన్ స్పష్టం చేశారు. అయినా ఇరాన్ వాదనను ఇజ్రాయెల్ నమ్మకపోగా యుద్ధం ప్రకటించింది. దాదాపు 700 మంది సైనికులు,పౌరుల మరణం తప్ప ఇజ్రాయెల్ సాధించిందేమీలేదు. అమెరికాదాడులకు ముందేఇరాన్‌లోని ఫోర్డో కేంద్రం 408కిలోల యురేనియం నిల్వలను తరలించినట్లు ఇజ్రాయెల్ అధికారులే ధృవీకరించారు. కాగా దానిని ఎక్కడికి తరలించారో మరో మానవ మాత్రుడికి తెలియకుండా ఇరాన్ జాగ్రత్త పడింది. అణ్వాయుధాల తయారీని ఇజ్రాయెల్ ఆపగలదో లేదో ఇప్పుడే చెప్పలేం. ఆ దాచిపెట్టిన యురేనియంతో ఈసారి ఇరాన్ నిజంగానే అణ్వాయుధ తయారీకి పూనుకోవచ్చు. ఏమయినా అసలు 'అణు' రహస్యం తెలిస్తే కదా!

పని మూడు రుగ్మతలను నిర్మూలిస్తుంది. అవి విసుగు, దుర్గుణం, దారిద్ర్యం.



తిరుక్కురళ్

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.



వి. జాన్సన్

# 'వ్యయ'సాయం కోరుతున్న వ్యవసాయం

డి జె మోహన రావు

వ్యవసాయం భారతదేశానికి కేవలం ఓ ఆర్థిక కార్యకలాపం కాదు. అది దేశానికి గుండెచప్పుడు,సంస్కృతిలో అంతర్లీనంగా పెనవేసుకున్న జీవన విధానం. కోట్ల మందికి అన్నం పెడుతూ, సగం మందికి పైగా జనాభాకు ఉపాధిని కల్పిస్తూ దేశ స్థూల విలువ జోడింపుకి గణనీయమైన వాటాను అందిస్తోంది. ఒకప్పుడు ఆహార కొరతతో అల్లాడిన మన దేశం, నేడు అనేక వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం హరిత విప్లవం, తదనంతర విధానాల విజయాన్ని చాటుతుంది. వ్యవసాయ రంగం ఎంత కీలకమైనదైనా, అది అనేక లోతైన, నిర్మాణాత్మక సవాళ్లతో సతమతమవుతోంది. ఈ సమస్యలు దాని పూర్తి సామర్థ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, కోట్లాది మంది రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని కూడా కదిలిస్తున్నాయి. అత్యంత తీవ్రమైన సమస్యలలో ఒకటి భూకమతాల విపరీతమైన విభజన. తరతరాలుగా వారసత్వ పంపకాల వల్ల చిన్న కమతాలుగా మారిపోయి ఆర్థికంగా లాభదాయకం కాని పరిమాణాలకు కుంచించుకుపోతున్నాయి. నాబార్డ్ సర్వే ప్రకారం దేశంలో సగటు భూకమతాల పరిమాణం 2016 17లో 1.08 హెక్టార్ల నుంచి 2021-22 నాటికి కేవలం 0.74 హెక్టార్లకు తగ్గింది. ఇది యాంత్రీకరణను, వనరుల సరైన వినియోగాన్ని కష్టతరం చేస్తుంది. సాగునీటి సౌకర్యాలు పెరిగినప్పటికీ, దేశంలో దాదాపు 50-51శాతం నికర సాగు విస్తీర్ణం రుతుపవనాలపై ఆధారపడిన వర్షాధారంగానే ఉంది. ఇది వాతావరణ మార్పులు, అస్తవ్యస్తమైన వర్షపాతం, కరువులు, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులకు వ్యవసాయాన్ని గురిచేస్తుంది. సమయానికి, సరసమైన ధరలకు అప్పులు అందకపోవడం చిన్న, సన్నకారు రైతుల కష్టాలను మరింత పెంచుతోంది. చాలా మంది రైతులు అనధికార వడ్డీ వ్యాపారులపై ఆధారపడి అధిక వడ్డీ రేట్లతో అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కొంతవరకు ఆదుకున్నప్పటికీ, కౌలుదారులు, భూమి పత్రాలు లేనివారికి రుణాలు అందడంలో సవాళ్లున్నాయి. ఇక పంట కోతానంతర నష్టాలు, సరఫరా గొలుసులోపాలను చూస్తే తగినంత శీతల గిడ్డంగులు, ఆధునిక గోదాములు, పటిష్టమైన రవాణా వ్యవస్థలు లేకపోవడంవల్ల చాలా వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు చేరకముందే పాడైపోతున్నాయి. 2022లో నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ అధ్యయనం ప్రకారం ధాన్యం, ఇతర తృణధాన్యాలలో 3.89శాతం, 5.92శాతం నష్టాలు, పండ్లు, కూరగాయలలో 5శాతం, 15శాతం నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రత్యక్ష మార్కెటింగ్ అనుసంధానాలు లేకపోవడం వల్ల మధ్యవర్తుల



ద్వారా విక్రయించాల్సివచ్చి రైతుల లాభాలు తగ్గుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి సాంకేతిక పురోగతి, పటిష్టమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, లక్షితవిధాన సంస్కరణలను సమగ్రంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. రైతు భూకమతాల విభజనవల్ల కలిగే నష్టాలను తగ్గించడానికి, చిన్న, సన్నకారు రైతులను ఏకం చేసే ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయడం అత్యవసరం. ఇవిఉత్పత్తిని పెద్దఎత్తున సేకరించడానికి, తక్కువ ధరకు ముడిసరుకులను కొనుగోలు చేయడానికి, యంత్రాలను పంచుకోవడానికి, మార్కెట్లో మెరుగైన ధరల కోసం సమిష్టిగా బేరం చేయడానికి వీలు కల్పిస్తాయి. 2028 నాటికి 10,000 కొత్తగా ఇటువంటి సంస్థలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ లక్ష్యం ఈ దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ప్రతి బొట్టుకు అధిక పంట నినాదంతో మైక్రోఇరిగేషన్ పద్ధతులైన డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలను వేగవంతం చేయాలి. వర్షపు నీటి సంరక్షణ, వాటర్‌షెడ్ అభివృద్ధి వంటి వాటిలో పెట్టుబడులు వాతావరణ మార్పులకు వ్యవసాయాన్ని మరింత తట్టుకునేలా చేస్తాయి. పంట కోతానంతర నష్టాలను తగ్గించడానికి, మార్కెట్ అనుసంధానాలను మెరుగుపరచడానికి ఆధునిక శీతల గిడ్డంగులు, శీతలీకరించిన రవాణా నెట్‌వర్క్‌లు, సమగ్రలాజిస్టిక్స్ పరిష్కారాలపై గణనీయమైన పెట్టుబడి అవసరం. భారత ప్రభుత్వం వ్యవసాయ రంగ సవాళ్లను పరిష్కరించడానికి అనేక చర్యలు చేపట్టింది. 2016 నుండి 2024 డిసెంబర్ వరకు సుమారు 95 లక్షల హెక్టార్ల భూమిని మైక్రోఇరిగేషన్ కిందకు తీసుకువచ్చారు. ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన పథకం దీనికి మద్దతునిస్తుంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా డిసెంబర్ 31, 2024 నాటికి 7.72 కోట్ల మంది రైతులకు 10.05 లక్షలకోట్ల రుణపరిమితితో ప్రయోజనం చేకూరింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా 2025 ఫిబ్రవరి నాటికి 23.22 కోట్ల మందికిపైగా రైతులకు 1.75 లక్షల కోట్ల క్లెయిమ్‌లను పంపిణీ చేశారు. పిఎం కిసాన్ వంటి ప్రత్యక్ష ఆదాయ మద్దతు పథకాలు 2024 జూలై నాటికి 11 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు 3.24 లక్షల కోట్ల ప్రయోజనాలను అందించాయి. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద 1లక్ష కోట్ల పథకంలో, 2024 ఆగస్టు నాటికి 47,575 కోట్ల విలువైన 74,508 ప్రాజెక్టులకు అనుమతులు లభించాయి. ఇది గోదాములు వంటి కీలక ఆస్తులను సృష్టిస్తోంది. నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఇనామ్)లో 2024 అక్టోబర్ నాటికి 1.78 కోట్ల మంది రైతులు, 2.62లక్షలమంది వ్యాపారులు నమోదు చేసుకున్నారు.ఇది రైతువినియోగదారుల డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మధ్యవర్తుల సంఖ్యను తగ్గించి, రైతులకు మెరుగైన ధరలను అందిస్తుంది. అనేకరంగాలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం ద్వారా, నిరంతర విధాన మద్దతు, తాజా సాంకేతిక పురోగతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా, భారతదేశం తన వ్యవసాయ రంగంలోని అపారమైన సామర్థ్యాన్ని నిజంగా ఆవిష్కరించగలదు. ●

# ప్రజావాక్కు



## డిఎస్సీ నోటిఫికేషన్స్‌పై అభ్యర్థుల ఆశలు

తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మోడల్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీకోసం లక్షలాదిమంది అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 11062 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షల నిర్వహణ నియామక ప్రక్రియ త్వరగా పూర్తి చేశారు. గతఏడాది డిఎస్సీ నిర్వహణ సమయంలోనే మరో 5వేల టీచర్ పోస్టులు భర్తీచేస్తామని జాబ్ క్యాలెండర్ ఇస్తామని పేర్కొన్నారు. వివిధరకాల సమస్యలవల్ల జాబ్ క్యాలెండర్ వాయిదా పడిన విషయంతెలిసిందే. గత డిఎస్సీ పరీక్షలు జరిగి దాదాపు సంవత్సరం అవుతుంది కాబట్టి పదవి విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు క్లియర్ వెకెన్సి కలిపి దాదాపు 10వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి త్వరగా డీ.ఎస్సీ పైనిర్ణయం తీసుకోవాలి.

- రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## పాకిస్థాన్ స్వయంకృతాపరాధమే

పహెల్గాం దాడి తరవాత దాయాదిదేశం చేస్తున్న దాష్టికాలను, అది చేస్తున్న కుయుక్తులను ప్రపంచం ముందు పెట్టడంలో ఆదేశ ప్రభుత్వ నేతలు మేము తీవ్రవాదులకు రక్షణగా ఉన్నాం. మాదేశం అలావాలంగా ఉంది అనిపించడంలో భారత్ సఫలీకృతమైంది. మరోవైపు సింధు నది జలాలు నిరాకరించడం వల్ల ప్రపంచ వ్యాపితంగా ఇతర దేశాలు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడే సాహసం చేయడంలేదు.అంటేదానికి ప్రధానకారణం పాకిస్థాన్ స్వయకృతా పరాదమే కారణం. గయానా లాంటి చిన్న దేశాలకు కూడా ఈ భావజాల వ్యాప్తి చేయడంలో భారత్ విజయం సాధించడం గమనించదగ్గ అంశం.

- భారత అవినాష్, జనగామ

## కఠిన నిబంధనలు రూపొందించాలి

డమ్మీస్కూళ్లు, అనుమతులులేని కోచింగ్ సెంటర్ల వల్ల దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థపై తీవ్రమైన ప్రభావం పడుతోంది.నాణ్యతలేనిబోధన,మౌలిక సదుపాయాల లోపం, తప్పుడు ప్రకటనలు, అసత్య హామీలు వంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా కోచింగ్ సెంటర్లపై నియంత్రణకు మార్గదర్శకాలు రూపొందించనుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పాఠశాలల పనితీరు సూచికలు

ప్రపంచంలోనే అతిపెద్ద విద్యా వ్యవస్థ భారతదేశంలో ఉంది. మన దేశంలో 14.72 లక్షలకు పైగా పాఠశాలలు, 98 లక్షల మంది ఉపాధ్యాయులు, దాదాపు 24.8కోట్లమంది విద్యార్థులు ఉన్నారు. 2022-23,2023-24 కు సంబంధించి దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని పాఠశాలల పనితీరుసూచిక (పిజిఐ) 2.0 నివేదికను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ విడుదలచేసింది.ఈతరహా నివేదికను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ 2017 నుంచి విడుదల చేస్తోంది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు,8కేంద్రపాలిత ప్రాంతాలలోని పాఠశాలల పనితీరుకు గ్రేడులను విడుదల చేసింది. ఈగ్రేడులలో రెండుతెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణలు మెరుగుపడ్డాయి. ఎపిలో ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వం తీసుకువచ్చిన పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, మధ్యాహ్నభోజనంలో సన్నబియ్యం, పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం,బడిబాట కార్యక్రమం తదితర కారణాలవల్లవిద్యా సంవత్సరాలలో పాఠశాలల పనితీరు నివేదికలో ఎపి స్థానం మరింత మెరుగుపడుతుంది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## ప్రభుత్వ విద్యపై దృష్టిసారించాలి

ఉభయ రాష్ట్రాల్లో పదవతరగతి, ఇంటర్‌లో ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఎన్నోగురుకుల,జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లో విద్యార్థులు చక్కని ప్రతిభ చూపించారు. పోటీ పరీక్షలకు వెళ్లి ఉత్తమ ప్రమాణాలు గల కళాశాలలో ప్రవేశం పొందారు. ఆటలు,విజ్ఞాన ప్రదర్శనల్లోకూడా తమ నైపుణ్యాన్ని చూపారు. ప్రభుత్వ పాఠశాలలు మన సొంతవి. వాటి అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు మన బాధ్యత కూడా గుర్తెరగాలి. దీని వల్ల ఇతర రాష్ట్రాల్లో మనం ముందుతుంటాము. మన ఇంటిలో పండిన పళ్ళు మనము ఫలితం పొందాలి.

-బొల్లోజు మేఘానాధం, విశాఖపట్నం

## మారుతున్న సమాజం

సమాజంలో చాలా మార్పు కానవస్తోంది. నీతి నియమాలకు, సామరస్యధోరణులకు చోటులేకుండాపోతోంది. డబ్బుకు,సుఖాలకు ప్రాధాన్యత పెరిగిపోతోంది.అత్యాచారాలు,హత్యలు, అవినీతి, విడాకులు, అక్రమ సంబంధాలు వంటి దుష్పరిణామాలు అధికం అయిపోతున్నాయి.అసాంఘిక శక్తులు బలపడిపోతున్నాయి. ప్రభుత్వాలు, చట్టాలు, న్యాయాలు వీటిని అరికట్టడంలో విఫలం అవుతున్నాయి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్థానిక ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్న పార్టీలు!

కామిడి సతీష్ రెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా సందడి మొదలైంది. బిసి రిజర్వేషన్ల విషయాన్ని ప్రభుత్వం తేల్చితే షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. రిజర్వేషన్ల అనంతరం రంగంలోకి దిగేందుకు నాయకులు సిద్ధం అవుతూ ఉన్నారు. జిల్లా మండల పరిషత్, పంచాయతీ ఎన్నికలకు వారంలో షెడ్యూల్ వస్తుందని చర్చ జరుగుతోంది. ఇటీవల మంత్రులు పలు సందర్భాలలో ఎన్నికల గూర్చి ప్రకటనలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏ సమయంలోనైనా షెడ్యూల్ విడుదలచేసే అవకాశం ఉండటంతో అధికారులు సైతం సిద్ధంగా ఉన్నారు. గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు పాలకవర్గాల గడువు ముగిశాక సకాలంలో ఎన్నికలు నిర్వహించలేకపోవడంతో ప్రస్తుతం అవన్నీ ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు, వాటితో పాటు రాష్ట్రప్రభుత్వం జతచేయాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో పల్లెలు, పట్టణాల్లో ఎక్కడి పనులక్కడే నిలిచిపోవడంతోపాటు పాలన గాడి తప్పింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిసిలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో దాన్ని తక్షణం అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తోంది. దీంతో ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. వార్డు మొదలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం వరకు ఏ స్థానం, ఏ కేటగిరికి కేటాయిస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం అధికారిక రిజర్వేషన్లు 50శాతానికి మించి ఉండడానికి ఆస్కారం లేకపోవడంతో, తాజా కులగణన నివేదిక ప్రకారం రిజర్వేషన్ల అమలులో భాగంగా బిసిలకు తమ పార్టీ నుంచి 42శాతం సీట్లు కేటాయిస్తామని, జనరల్ స్థానాల్లో బిసిలకు ప్రాధాన్యం పెంచుతామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ విషయంపై క్షేత్రస్థాయి నాయకుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఎప్పుడైనా షెడ్యూల్ వచ్చే అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న సంకేతాలతో అధికారయంత్రాంగం,పోటీ చేయాలనుకునే ఆశావహులు అప్రమత్తమయ్యారు.




రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జెడ్‌పిటిసి ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. పోలింగ్, పోలీస్ సిబ్బంది నియామకానికి ఎంతమంది అవసరమవుతారనే అంశంలో ఇప్పటికే ప్రాథమికంగా సమాచారం సిద్ధం చేశారు. పరిషత్‌లకు పార్టీల ప్రాతిపదికన, గ్రామపంచాయతీలకు, వార్డు సభ్యులకు పార్టీ రహితంగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండడంతో, అందుకోసం వేర్వేరుగా బ్యాలెట్ పత్రాలు, గుర్తులను ఇప్పటికేసిద్ధం చేశారు. రిజర్వేషన్లను ఎలా ఖరారు చేయాలనే అంశంపై ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకున్న మేరకు రిజర్వేషన్ల కోటా, కేటాయింపులు చేస్తారు. ముందుగా పరిషత్‌లకు, తదుపరి పక్షంరోజుల వ్యవధిలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ముందుగా ఏ ఎన్నికలు నిర్వహించినా, ఫలితాలు ప్రకటించకుండా కోడ్ కొనసాగిస్తూ, ఎన్నికలు ముగించాలని, గ్రామాల్లో ఘర్షణలకు ఆస్కారం లేకుండా చూడడంతో పాటు, పాలనాపర ఇబ్బందులను అధిగమించవచ్చునేది ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాల ఆలోచనగా అధికారులు చెబుతున్నారు. స్థానిక సంస్థలకు 2019 లో జరిగిన ఎన్నికల్లో ఎస్టీలకు 7శాతం, ఎస్సీలకు 15 శాతం, బిసిలకు 25శాతం, మహిళలకు అన్ని కేటగిరిల్లో 50శాతం రిజర్వేషన్లు కేటాయించారు. జడ్పీటీసీ స్థానాలకు, ఎంపీపీ పదవులకు పంచాయతీరాజ్ కమిషనర్ స్థాయిలో జిల్లాల వారీగాకోటాను ఖరారు చేస్తే, జిల్లాల్లో కలెక్టర్ల నేతృత్వంలో ఆ కోటా ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు అనుగుణంగా సీట్లను కేటాయించారు. ఎంపీటీసీ స్థానాలకు, సర్పంచ్ పదవులకు కలెక్టర్లస్థాయిలో మండలాల వారీగా కోటా ఖరారు చేసి, ఆర్డీవోల నేతృత్వంలో ఆయా మండలాల్లో సీట్లను కేటాయించారు. ఈసారి రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి తుది నిర్ణయం తీసుకున్నా మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతానికి మించకుండా నిబంధనలు రూపొందిస్తారని,ఆ మేరకు కోటా ఖరారు, సీట్ల కేటాయింపు గతం మాదిరిగానే చేపడతారా? లేక కోటా ఖరారు, కేటాయింపులపై మార్పులు, చేర్పులు తీసుకుంటారా? అనే విషయం తేలాల్సి ఉంది. ఈ వారంలోనే అన్ని అంశాలపై స్పష్టత వస్తుందని, వారంలోపే రిజర్వేషన్లపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ, అధికార వర్గాల్లో చర్చసాగుతోంది. ఇప్పటికే గ్రామాల్లో, మండలాల్లో సర్పంచులుగా, ఎంపీటీసీ సభ్యులుగా, జడ్పీటీసీ, ఎంపీపీ పదవులపై ఆశలు పెంచుకున్న స్థానిక నాయకులు రిజర్వేషన్లు వారికి అనుకూలంగా వస్తే కదనరంగంలోకి దూకేందుకు అన్నిరకాలుగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పోటీ చేసే వారు ఆయా పార్టీల ప్రముఖులను ప్రసన్నం చేసుకుంటున్నారు. ●

# ఖండాంతర క్షిపణుల తయారీలో పాక్



## 5,500 కి.మీ దూరంలోని లక్ష్యాన్ని ఛేదించే సామర్థ్యం

### అమెరికా నిఘా సంస్థలు వెల్లడి

**వాషింగ్టన్,జూన్ 25:** పాకిస్థాన్ అత్యంత రహస్యంగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేస్తున్నట్లు అమెరికా నిఘా సంస్థలు సంచలన విషయాలు వెల్లడించాయి. ఈ క్షిపణులు 5,500 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఛేదించగలవని సమాచారం. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' అనంతరం, పాకిస్థాన్ చైనా సహాయంతో తమ ఆయుధ సంపత్తిని గణనీయంగా పెంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు వాషింగ్టన్‌లోని నిఘా వర్గాలు రూపొందించిన ఒక నివేదిక స్పష్టం చేస్తోంది. ఇందులో భాగంగానే, అమెరికాలోని పలు కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థం ఉన్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను పాక్ రహస్యంగా తయారు చేస్తోంది. ఈ తరహా ఖండాంతర క్షిపణులను అభివృద్ధి చేయడం లేదా సమకూర్చుకోవాలని పాకిస్థాన్ ప్రయత్నిస్తే, ఆ దేశాన్ని అణ్వాయుధ ప్రత్యర్థిగా గుర్తిస్తామని అమెరికా అధికారులు స్పష్టం చేసినట్లు సదరు నివేదిక పేర్కొంది. తమ దేశానికి ముప్పు కలిగించే అవకాశం ఉన్న లేదా అణ్వాయుధాలు కలిగిన ఏ దేశాన్నైనా అమెరికా తన ప్రత్యర్థిగా ప్రకటిస్తుందని నివేదికలో తెలిపారు. ప్రస్తుతం రష్యా, చైనా, ఉత్తర కొరియాలను అమెరికా తమ శత్రుదేశాలుగా పరిగణిస్తోంది. కొంతకాలంగా పాకిస్థాన్ స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణుల అభివృద్ధి పైనే ప్రధానంగా దృష్టి సారించింది. ప్రస్తుతానికి ఆ దేశం వద్ద ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (ఐసీబీఎం) అందుబాటులో లేవు. 2022లో పాకిస్థాన్ భూమి నుంచి భూమిపైకి ప్రయోగించే మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి షాహీన్‌ని, అలాగే 2023లో మధ్యంతరశ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ఘౌరీ'ని విజయవంతంగా పరీక్షించింది. ఇదిలా ఉండగా, 'ఆపరేషన్ సింధూర్' కొనసాగుతున్న సమయంలోనే తాము 450 కిలోమీటర్ల పరిధి కలిగిన అబ్దాలి వెపన్ సిస్టమ్ క్షిపణిని పరీక్షించినట్లు ఇస్లామాబాద్ ప్రకటించింది. గత ఏడాది పాకిస్థాన్ చేపట్టిన సుదూర లక్ష్యాలను ఛేదించే బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంపై అమెరికా పలు ఆంక్షలు విధించింది. ఈ క్షిపణి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్‌తో పాటు మరో మూడు సంస్థలతో అమెరికన్‌కంపెనీలు ఎలాంటి వ్యాపారకార్యకలాపాలునిర్వహించకుండా నిషేధం విధించింది. పాకిస్థాన్ ఇటువంటి క్షిపణులను తయారుచేయడ తమ దేశ భద్రతకు కూడా ముప్పేనని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, అమెరికా పక్షపాత ధోరణితో తమపై ఇటువంటి చర్యలు తీసుకుంటోందని పాకిస్థాన్ ఆరోపించింది.



# ఎమర్జెన్సీ.. ప్రజాస్వామ్య వ్యతిరేకతకు ప్రతీక: అమిత్‌షా

**న్యూఢిల్లీ, జూన్25:** కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన అత్యవసర పరిస్థితి జాతీయ అవసరం కాదని, కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యతిరేక మనస్తత్వానికి అది ప్రతీక అని అమిత్ షా ఆరోపించారు. కేవలం తన పదవిని కాపాడుకోవడానికి మాత్రమే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1975, జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారన్నారు. ఆ సమయంలో దేశంలో పత్రికా స్వేచ్ఛను హరించివేశారని, న్యాయవ్యవస్థ చేతులు కట్టేశారని, సామాజిక కార్యకర్తలను జైళ్లలో బంధించారని షా పేర్కొన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడ్డారని తెలిపారు. ప్రభుత్వం నియంతలా మారినప్పుడు, దానిని పడగొట్టే శక్తి ప్రజలకు ఉంటుందని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తోందని షా అన్నారు. అత్యవసర పరిస్థితి సమయంలో దేశంలోని ప్రజలు ఎన్నో హింసలు, బాధలు ఎదుర్కొన్నారని అమిత్‌షా అన్నారు. అప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలను నేటి తరానికి తెలియజేయడానికి బిజెపి ప్రభుత్వం జూన్25ను 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రజా స్వామ్య రక్షణ వంటి నియంతృత్వ శక్తులు మళ్లీ అటు వంటి భయానక సంఘటలను పునరా వృతం చేయకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు.



## కెప్టెన్ అభినందన్‌ను

# బంధించిన పాక్ మేజర్ హతం!

### మిలిటెంట్ల ఏరివేతలో టిటిపి కాల్పులకు మృతి

**న్యూఢిల్లీ,జూన్ 25:** భారత వైమానికదళ పైలట్, వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌ను 2019లో పాకిస్థాన్ సైన్యం అదుపులోకి తీసుకున్న ఘటనలో కీలక వ్యక్తి పాకిస్థాన్ ఆర్మీ మేజర్ మోయిజ్ అబ్బాస్ షా (37) ఉగ్రవాదుల దాడిలో మరణించారు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలో బుధవారం తెహ్రీక్‌ఇ తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులతో జరిగిన తీవ్రస్థాయి ఘర్షణలో మేజర్ అబ్బాస్ షా ప్రాణాలు కోల్పోయినట్లు తేలింది. పాకిస్థాన్ సైన్యంలోని ఎలైట్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ (ఎస్ఎస్‌జీ)లో అబ్బాస్ షా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉగ్రవాదవ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా ఆయన బృందం కూంబింగ్ నిర్వహిస్తుండగా టిటిపి ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పాక్ సైనిక వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. ఈ భీకర పోరులో మేజర్ అబ్బాస్ షాతో పాటు లాన్స్ నాయక్ జిబ్రానుల్లా అనే మరో సైనికుడు కూడా వీరమరణం పొందారని, భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో 11 మంది ఉగ్రవాదులు హతమయ్యారని పాక్ సైన్యం వెల్లడించింది. 2019 ఫిబ్రవరి 27న బాలాకోట్ వైమానిక దాడుల తర్వాత రోజు, భారత గగనతలంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన పాకిస్థానీ ఎఫ్16 యుద్ధ విమానాన్ని అప్పటి వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ తన మిగ్21 బైసన్ విమానంతో వీరోచితంగా వెంటాడి కూల్చివేశారు. ఈ పోరాటంలో అభినందన్ విమానం కూడా దెబ్బతిని నియంత్రణ రేఖకు ఆవల పాకిస్థాన్ భూభాగంలో కుప్పకూలింది. దీంతో పారాచూట్ ద్వారా సురక్షితంగా కిందకు దిగిన ఆయన్ను పాకిస్థాన్ సైనికులు అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో అభినందన్‌ను బంధించిన సైనిక బృందంలో మేజర్ మోయిజ్ అబ్బాస్ షా కూడా ఉన్నారని, ఆయనను చిత్రహింసలు పెట్టడంలోనూ అబ్బాస్ షా పాత్ర ఉందని అప్పట్లో వార్తలు వచ్చాయి.

## 'చీకటి రోజు'కు

# 50 యేళ్లు



### దీనిని 'సంవిధాన్ హత్యా దివస్'గా జరుపుకుంటున్నామన్న ప్రధాని

### నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శ

**న్యూఢిల్లీ,జూన్ 25:** భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, ఆ రోజులను ఏ భారతీయుడూ మరిచిపోలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజును దేశ ప్రజలతో పాటు తాము కూడా 'సంవిధాన్ హత్యా దివస్'గా పరిగణిస్తున్నామని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, చివరికి సామాన్య పౌరులను కూడా అన్యాయంగా జైళ్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేసినట్లుగా అనిపించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ నాటి భయానక పరిస్థితులను ఏ భారతీయుడూ అంత తేలికగా మరచిపోలేరని ప్రధాని పునరుద్ఘాటించారు. ఆ దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఒక్కరికీ తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని గుర్తుచేశారు. వారి అలుపెరగని పోరాటం వల్లే చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మరింత బలోపేతం చేస్తామని, వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మోదీ తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల కలలను సాకారం చేయడమే తమ ధ్యేయమని అన్నారు.
ఈ సందర్భంగా, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో తాను ఒక పుస్తకాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా తన ప్రస్థానం, ఎమర్జెన్సీ రోజుల్లో నెలకొన్న క్లిష్ట పరిస్థితులు, తన అనుభవాలను ఆ పుస్తకంలో వివరంగా పొందుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పుస్తకం ద్వారా నాటి చీకటి రోజులకు సంబంధించిన అనేక తెలియని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# మాకు దేశం ఫస్ట్...కొందరికి మోడీ ఫస్ట్

### శశిథరూర్ వ్యాసంపై మల్లికార్జున్ ఖర్గే చురకలు



**న్యూఢిల్లీ, జూన్25:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కాంగ్రెస్ నేత శశిథరూర్ ప్రశంసించడంపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. మాకు దేశమే ఫస్ట్, కానీ కొందరు వ్యక్తులకు మోడీయే ఫస్ట్ అంటూ శశిథరూర్‌ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం చేపట్టిన దౌత్యపరమైన చర్యలపై పత్రికలో శశిథరూర్ రాసిన వ్యాసం చుట్టూ జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాసంలో, ప్రధానమంత్రి మోడీ శక్తి, చైతన్యం, ప్రపంచ వేదికపై నిమగ్నమవ్వాలనే ఆయన తపన భారతదేశానికి ప్రధాన ఆస్తిగా నిలుస్తోందని, అయితే దీనికి మరింత మద్దతు అవసరమని థరూర్ పేర్కొన్నారు.
ఈవ్యాఖ్యలు కాంగ్రెస్‌పార్టీని ఇబ్బందికి గురిచేయడమే కాకుండా పార్టీ హైకమాండ్‌కు, థరూర్‌కు మధ్య దూరాన్ని మరింత పెంచాయి. పార్టీ లైన్‌కు అనుగుణంగా థరూర్ మాట్లాడకపోవడంపై హైకమాండ్ అసంతృప్తితో ఉంది. ఖర్గే మాట్లాడుతూ, శశిథరూర్ ఇంగ్లీష్ చాలా ధారాళంగా మాట్లాడతారు. నాకు ఇంగ్లీష్ అంత బాగా రాదు. ఆయన భాష చాలా బాగుంటుంది. అందుకే ఆయన్ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియమించామని అన్నారు. 26 మంది అమాయకులు మరణించిన పహల్గామ్ దాడి తర్వాత, ప్రతిపక్షాలన్నీ సైన్యానికి అండగా నిలుస్తాయని చెప్పాయని ఖర్గే గుర్తుచేశారు. దేశం ముందు, పార్టీ తర్వాత అన్నాం. కానీ కొందరు వ్యక్తులు మోడీ ముందు, దేశం తర్వాత అని భావిస్తున్నారు.
మేమేం చేయగలమని ఆయన అన్నారు. మరో వైపు ఓ కార్యక్రమంలో థరూర్ మాట్లాడుతూ, తాను రాసిన వ్యాసాన్ని తాను బిజెపిలో చేరడానికి చేస్తున్న ప్రయత్నంగా చూడరాదని, అది జాతీయ ఐక్యత, దేశ ప్రయోజనాలు, భారతదేశానికి అండగా నిలవడమనే ఉద్దేశంతో చేసిందని స్పష్టం చేశారు.

# శాంతియుత అణు కార్యక్రమ హక్కులను కాపాడుకుంటాం

### అణ్వాయుధాల తయారీ తమ ఉద్దేశం కాదన్న ఇరాన్ అధ్యక్షుడు



**టెహ్రాన్,జూన్ 25:** పశ్చిమాసియాలో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో శాంతియుత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కీలక వ్యాఖ్యలు చేశారు. అణ్వాయుధాలను తయారుచేయాలన్నది తమ దేశ లక్ష్యం కాదని ఆయన స్పష్టం చేశారు. అయితే, శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తిని ఉపయోగించుకునే తమ చట్టబద్ధమైన హక్కులను మాత్రం కాపాడుకుంటామని ఆయన వెల్లడించారు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన అనంతరం, యూఏఈ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పెజెష్కియాన్ మాట్లాడుతూ, ఇరాన్ తన చట్టబద్ధమైన హక్కులకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. మా దేశం ఎప్పుడూ అణ్వాయుధాలను సమకూర్చుకోవాలని ప్రయత్నించలేదు. అలాంటి కోరికకూడా మాకులేదు.ఇరాన్ ఎలాంటి సంఘర్షణలను కోరుకోవడం లేదు. అయితే, మా హక్కులను వదులుకోవడానికి మేం సిద్ధంగా లేము. చర్చలద్వారా అన్ని సమస్యలను పరిష్కరించుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నామని అన్నట్లు ఇరాన్ అధికారిక మీడియా ఇర్నా వెల్లడించింది. గత 12 రోజులుగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చోటుచేసుకున్న విషయం విదితమే. ఈ పరిణామాలతో పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నిన్న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని ఇరాన్ మీడియా కూడా ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుసైతం ఒప్పందంకుదిరిన విషయాన్ని అంగీకరించారు. ఈ ఒప్పందంతో ప్రస్తుతానికి పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారినట్లయింది.

**ఇక నుండి అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు సహకరించం: ఇరాన్ కీలక నిర్ణయం**

ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన 24 గంటల్లోనే ఇరాన్ కీలక నిర్ణయం తీసుకొంది. ఇక మీదట అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు ఏ మాత్రం సహకరించకూడదని నిర్ణయించింది. ఇరాన్ పార్లమెంట్ ఈ నిర్ణయానికి అనుకూలంగా ఏ మాత్రం ఓటు వేసింది. దీనికి ఆ దేశ సుప్రీం నేషనల్ కౌన్సిల్ ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. ఇరాన్ అణు కేంద్రాలపై జరిగిన దాడులను ఖండించడానికి అంతర్జాతీయ అణు శక్తి సంస్థ నిరాకరించింది. దీంతో విశ్వసనీయతను వేలానికి పెట్టినట్లయింది అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలిబాఫ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తమ అణు కేంద్రాల భద్రతకు గ్యారెంటీ ఇచ్చేదాకా ఐఎఇఎకు సహకారాన్ని నిలిపివేయాలని పార్లమెంట్ తీర్మానించింది. తాజాగా ఇరాన్, ఇజ్రాయెల్‌మధ్య కాల్పుల విరమణ జరగడాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ స్వాగతించింది. ఈ యుద్ధం జరిగినన్ని రోజులు ఐఎఇఎ ఇన్‌స్పెక్టర్లు ఇరాన్‌లోనే ఉన్నారు.
ఈ నెల 22న తెల్లవారుఝామున అమెరికా బాంబర్ విమానాలు ఇరాన్‌లోని నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై భారీఎత్తున దాడి చేశాయి. ఈ క్రమంలో అమెరికా బంకర్ బస్టర్లను ప్రయోగించింది. ఇవి ఆ కేంద్రాలను ఎంతవరకు దెబ్బతీశాయనే విషయం మాత్రం తెలియరాలేదు. కొన్ని అమెరికా పత్రికలు మాత్రం ఫోర్డో కేంద్రం స్వల్పంగానే దెబ్బతిన్నట్లు చెబుతున్నాయి. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పందిస్తూ ఇరాన్‌పై దాడి చెప్పుకోదగిన స్థాయిలో నష్టం జరిగిందన్నారు. దీంతో ఆ దేశ అణు కార్యక్రమం చాలా వెనక్కి వెళ్లినట్లు తెలిపారు.

# న్యూయార్క్ మేయర్‌గా భారత సంతతి నేత!



**న్యూయార్క్,జూన్ 25:** న్యూయార్క్ నగర రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బుధవారం వెలువడిన డెమోక్రటిక్ పార్టీ మేయర్ ప్రైమరీ ఎన్నికల ఫలితాల్లో భారత సంతతికి చెందిన 33 ఏళ్ల ముస్లిం యువకుడు, సోషలిస్ట్ భావజాలం కలిగిన జోహ్రాన్ మమ్దానీ సంచలన విజయం సాధించారు. రాజకీయ ఉద్ధండుడు, మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోను ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అమెరికాలోనే అతిపెద్ద నగరమైన న్యూయార్క్‌లో జరిగిన ఈ హోరాహోరీ పోరులో మమ్దానీకి 43.5శాతం ఓట్లురాగా, ఆండ్రూక్యూమో 36.3 శాతంతో వెనుకంజలో నిలిచారు. రిపబ్లి కన్ల కంటే డెమోక్రాట్లు మూడు రెట్లు అధికంగా ఉన్న ఈ నగరంలో దాదాపు డజను మంది డెమోక్రటిక్ అభ్యర్థులు మేయర్ పీఠం కోసం పోటీ పడ్డారు. క్షేత్రస్థాయి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్న జోహ్రాన్ మమ్దానీ, ప్రఖ్యాత భారత అమెరికన్ చిత్రనిర్మాత మీరా నాయర్, ఉగాండాలో జన్మించిన భారతీయ విద్యావేత్త మహమూద్ మమ్దానీల కుమారుడు. డెమోక్రటిక్ సోషలిస్ట్స్ ఆఫ్ అమెరికా మద్దతుతో బరిలోకి దిగిన మమ్దానీ, తక్కువ ఖర్చుతో కూడిన గృహాలు, పోలీసు సంస్కరణలు, వాతావరణ మార్పులపై చర్యలు వంటి ప్రగతిశీల అంశాలతో ప్రచారం నిర్వహించారు. తన విజయానంతరం మమ్దానీ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, నెల్సన్ మండేలా మాటలను ఉటంకించారు. ఇది పూర్తయ్యే వరకు అసాధ్యంలానే కనిపిస్తుంది. మిత్రులారా ఇది పూర్తయింది. దాన్ని చేసింది మీరే. న్యూయార్క్ నగర మేయర్ పదవికి డెమోక్రటిక్ అభ్యర్థిగా ఎంపికైనందుకు నేను గర్వపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. గతేడాది డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవికి తిరిగి వచ్చిన నేపథ్యంలో డెమోక్రటిక్ పార్టీ అంతర్గత విభేదాలతో సతమతమవుతున్న ప్రస్తుత సున్నిత తరుణంలో ఈ ప్రైమరీ ఎన్నికలు జరిగాయి. చురుకైన సోషల్ మీడియా ప్రచారం, యువ ఓటర్లమద్దతుతో మమ్దానీ సాధించినఈ విజయం పార్టీలోని వామపక్ష వర్గాల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

# మొసాద్‌కు సహకరించారన్న ఆరోపణలపై ముగ్గురిని ఉరితీసిన ఇరాన్

**టెహ్రాన్,జూన్ 25:** అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఆ మరుసటి రోజే ఇరాన్‌లో ఈ అరెస్టులు, ఉరిశిక్షల అమలు ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్‌కు సహకరించారన్న ఆరోపణలపై దోషులుగా తేలిన ముగ్గురు వ్యక్తులకు ఇరాన్ బుధవారం మరణశిక్ష అమలు చేసింది. ఆ దేశంతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై సుమారు 700 మందిని అరెస్టు చేసినట్లు ప్రభుత్వ అనుబంధ నూర్‌న్యూస్ వెల్లడించింది. ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన మిజాన్ న్యూస్ ఏజెన్సీ ముగ్గురి ఉరిశిక్ష విషయాన్ని ధ్రువీకరించింది. అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజే ఈ ఘటన చోటుచేసుకోవడంగమనార్హం. 12 రోజుల పాటు తీవ్ర స్థాయిలో ఘర్షణలు చెలరేగిన అనంతరం, అమెరికా జోక్యంతో ఇరు పక్షాలు శాంతి ఒప్పందానికి అంగీకరించాయి. అయితే, ఈ ఒప్పందం జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మొసాద్ కోసం గూఢచర్యం చేశారన్న అభియోగాలపై ముగ్గురికి మరణశిక్ష విధించడం, యూదుదేశంతో సంబం ధాలున్నాయనే నెపంతో వందల సంఖ్యలో ప్రజలను అరెస్టు చేయడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ, ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు ఇంకా చల్లారలేదన డానికి ఈఘటనలునిదర్శనంగా నిలుస్తున్నాయి.

# భారత్‌తో చర్చలకు సిద్ధమే: పాక్ ప్రధాని షెహబాజ్‌షరీఫ్



## సౌదీ యువరాజు సల్మాన్‌తో ఫోన్ సంభాషణ

**కరాచి,జూన్ 25:** భారత్‌తో తమకున్న వివిధ వివాదాస్పద అంశాలపై చర్చించేందుకు పాక్ సుముఖంగా ఉందన్న షరీఫ్ ఉగ్రవాదాన్ని నిర్మూలించే వరకు పాకిస్థాన్‌తో చర్చలు ఉండవన్న భారత్ ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు.
సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబిఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్ముకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబిఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం.
గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది.
ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది. పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది.
ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో కొనసాగడం అసాధ్యమని, నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని భారత్ గట్టిగా హెచ్చరించింది.

# ఖాన్‌యూనిస్ నగరంలో ఇజ్రాయెల్ సైనికులపై హమాస్ దాడులు

### ఏడుగురు మృతి.. మృతదేహాల గుర్తింపు

**జెరూసెలం, జూన్ 25:** దక్షిణ గాజా నగరం ఖాన్‌యూనిస్‌లో జరిగిన పేలుడుకు ఏడుగురు ఇజ్రాయెల్‌సైనికులు మృతిచెందారని ఆదేశ మిలిటరీ ప్రకటించింది. మిలిటరీ నిబంధనలను అనుసరించి పేరు చెప్పని అధికారి మొత్తం ఆరుగురు సైనికుల పేర్లను గుర్తించి వారి మృతదేహాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరొకరిని మాత్రం అత్యంత రహస్యంగా ఉంచారు. అంతకు ముందురోజే ఖాన్ యూనిస్‌లో ఒకసైనికుడు కాల్పుల్లో తీవ్ర గాయాల పాలయ్యాడు. హమాస్ మిలిటరీ విభాగం అల్‌ఖస్సామ్ బ్రిగేడ్స్ ఇజ్రాయెల్ సైనికులను చుట్టుమట్టామని, ఒక నివాసభవనంలో ఉన్నట్లు సమాచారం అందడంతో దక్షిణగాజాలో వీరిని చుట్టుముట్టి అంతంచేసామని ప్రకటించింది. యాస్సిన్ 105 క్షిపణిని ప్రయోగించినట్లు హమాస్ వెల్లడించింది. అల్‌ఖస్సమ్ ఫైటర్లు ఈ భవనాన్ని మెషిన్‌గన్లతోకూడా టార్గెట్‌చేసారు. 21నెలలపాటు ఇజ్రాయెల్ గాజపై జరిపిన దాడుల్లో మొత్తం 56,077 మందిని చంపివేసిందని గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై చేసిన దాడితో ఈ దాడులుప్రారంభం అయ్యాయి. సుమారు 1200 మంది చనిపోయారు.ఎక్కువమంది పౌరులే కావడంతో ఇజ్రాయెల్ స్పందించింది. అంతేకాకుండా 251 మందిని కిడ్నాప్‌చేసింది. కాల్పుల విరమణ ఒప్పందాల తర్వాత వారిని విడుదలచేసింది. ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధంలో అత్యధిక మరణాలు ఈ యుద్ధంలోనే జరిగాయి. గత మార్చినుంచి చూస్తే 5759 మంది కాల్పుల్లో చనిపోయినట్లు ప్రకటించింది. అయితే ఇజ్రాయెల్‌మాత్రం తాముకేవలం మిలిటెంట్లను మాత్రమే టార్గెట్‌చేసామని, అయితే హమాస్ మాత్రం అమాయక పౌరులను టార్గెట్ చేసిందని ఆరోపించింది. తమ దాడుల్లో ఇప్పటి వరకూ 20 వేలమందికిపైగా హమాస్ మిలిటెంట్లను ఏరివేసామని ప్రకటించినా ఇందుకు ఆధారాలు మాత్రం చూపించలేకపోయింది.

# గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డులు ఇళ్ల వద్దనే అందించేందుకు చర్యలు

## - ఆగిన పథకాలన్నీ పునరుద్ధరణ : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 25, ప్రభాతవార్త :** బుధవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి సంధ్యారాణి గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. ఇటీవల అమానుష దాడిలో గాయపడి కోలుకుంటున్న చిన్నారిని హాస్పిటల్లో మంత్రి పరామర్శించారు. అనంతరం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు మూలాధారమని, మైదాన ప్రాంతమయినటువంటి జిల్లాలో ఇప్పటికీ అమాయక గిరిజనులకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేకపోవడం బాధాకర మన్నారు. వెంటనే ఆధార్, రేషన్ కార్డులను వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించామన్నారు. అదేవిధంగా మారు మూల పల్లెల్లో త్రాగు నీరు, సాగునీరు మౌలిక వసతుల కల్పనయే ఐటీడీఏల ప్రథమ కర్తవ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాకారంతో గిరిజన అభివృద్ధికి గత సంవత్సరం 1300 కోట్ల నిధులు వ్యయం చేశామన్నారు. అలాగే ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా 206 రోడ్లకు 550 కోట్ల నిధులు వ్యయం చేశామన్నారు. నెల్లూరు ఐటీడీఏ పరిధిలోని కావలి, తిరుపతి, కె.వి పల్లి తదితర ప్రాంతాల్లోని గురుకుల పాఠశాలల అభివృద్ధికి దాదాపు 18 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామన్నారు. గురుకుల పాఠశాలల్లోని 12 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు, ఏడుగురు ఐఐటీలలో సీట్లు సంపాదించడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలోని అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో త్రాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. పేద గిరిజనులు వెనుకబడిన తెగలుగా మిగిలిపోకుండా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించి పైకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ఆపేసినటువంటి 16 గిరిజన సంక్షేమ పథకాలను పునరుద్ధరించామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకొని యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ఐసిడిఎస్ ద్వారా 12 ప్రాజెక్టులు అమలవుతున్నాయని, 3000 అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర పథకాలను సమీక్షించామన్నారు. బాల్య వివాహాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి వారికి సరైన పోషకాహారం అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి అంగన్వాడిలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్ష రూపాయల నిధులు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీలకు ప్రథమ ప్రాధాన్యమిచ్చి మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. రాష్ట్రంలోని 6800 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చడంతో ప్రత్యేక టీచర్, ఆయాలను నియమిస్తున్నామన్నారు.

## విద్యుత్ షాక్‌తో తండ్రి, కొడుకు మృతి

**ఇల్లందు టౌన్, జూన్ 25, ప్రభాతవార్త:** ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామ పంచాయతీలోని ఎల్లాపురం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘోర విద్యుత్ షాక్ ఘటనలో తండ్రి, కొడుకు మృతి చెందారు. మరో మహిళ తీవ్రంగా గాయపడింది. గ్రామానికి చెందిన ఏనుగు నరసయ్య (55) తెల్లవారు జామున మూత్ర విసర్జన కోసం బాత్రూంకు వెళ్తుండగా, అనుకోకుండా విద్యుత్ తీగకు తగిలి షాక్‌కు గురయ్యాడు. తండ్రి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా గమనించిన అతడి కుమారుడు ప్రవీణ్ (30), తండ్రిని కాపాడేందుకు హుటాహుటిన వెళ్లి ప్రయత్నించాడు. దురదృష్టవశాత్తు ప్రవీణ్ కూడా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. నరసయ్య భార్య ఎర్రమ్మ వారిద్దరినీ కాపాడేందుకు ప్రయత్నించగా ఆమె కూడా విద్యుత్ షాక్‌కు గురై స్పృహ కోల్పోయి గాయాలతో బయటపడింది. గ్రామస్థులు ఈ ఘటనను గమనించి వెంటనే ఎర్రమ్మను ఇల్లందులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా స్థానిక పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ షాక్‌కు కారణమైన సాంకేతిక లోపంపై అధికారులు ఆరా తీస్తున్నారు.

## దుర్గమ్మకు ఇక ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూన్ 25, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జూన్ 26 నుండి జూలై 24వ తేదీ వరకు ఆషాడమాసం సందర్భంగా ఆషాడ మాసం సారె కార్యక్రమములో భాగంగా కనకదుర్గమ్మకు తొలి సారెను ఆలయ ఈవో వికె శీనా నాయక్ తెలిపారు. సారె సమర్పించే భక్త బృందాలవారు 1800425 9099 నెంబర్ ద్వారా ముందస్తుగా తమ వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని వివరించారు. - నేటి నుండి వారాహి నవరాత్రులు : దుర్గమ్మవారి ఆలయంలో నేటి నుండి జూలై 04 వరకు వారాహీ నవరాత్రులు నిర్వహిస్తామని ఈవో వికె శీనా నాయక్ తెలిపారు.

ఈ సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన యాగశాలనందు జప, తర్పణ, హోమములు, ఇతర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## రేపు ప్రావిడెంట్ ఫండ్ సమావేశాలు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ సంస్థల యాజమాన్యాలు, ఉద్యోగులకు జిల్లా అట్రీచ్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించే విస్తృత లక్ష్యంతో 'నిధి ఆప్కే నికాట్ - 2.0' (ఎన్ఏఎన్)ను నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ పిఎఫ్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2025 నెలకు సంబంధించి ఈనెల 27వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు ఈ సమా వేశాలు జరుగుతాయి. వికారాబాద్ జిల్లాకు సంబంధించి తాండూరు మున్సిపల్ కార్యాలయంలోను, మహబూబ్‌నగర్ జిల్లా సమావేశం మెట్టుగూడ ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ కార్యాలయంలోను, రంగారెడ్డి జిల్లా సమావేశం ఆమన్‌గల్ మున్సిపల్ కార్యాలయంలో, నాగర్ కర్నూలు జిల్లా సమావేశం అచ్చంపేటలోని ఫారెస్ట్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ వైల్డ్‌లైఫ్ మేనేజ్‌మెంట్ డివిజన్ కార్యాల యంలోను జరుగుతాయి. అదేవిధంగా హైదరాబాద్ సమావేశం మణికొం డలోని గోల్డెన్ టెంపుల్ రోడ్డులో గల ప్రతిభ హైస్కూలులోను, నారాయణపేట జిల్లా సమావేశం మక్తల్ మున్సిపల్ కార్యాలయంలోను, గద్వాల జిల్లా సమావేశం నది అగ్రహారంరోడ్డులోని సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్స్) కార్యాలయంలోను, వనపర్తి జిల్లా సమావేశం పెబ్బేరు మున్సిపల్ కార్యాల యంలోను జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ సమావేశాల్లో నిధి ఆప్కే నికాట్ - 2.0 పథకానికి సంబంధించి యాజమాన్యాలకు, ఉద్యోగులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## 13గేట్ల ద్వారా దిగువకు.. జూరాలకు పెరుగుతున్న వరద

### 92,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదు

**మహబూబ్‌గర్ బ్యూరో, జూన్ 25, ప్రభాతవార్త:** ప్రియదర్శిని జూరాల డ్యామ్ కు వరద క్రమంగా పెరుగుతున్నది. ఎగువ ప్రాంతం కర్ణాటక నుంచి వరద పోటెత్తడంతో జూరాల నిండుకుండలా మారింది. దీంతో 13 గేట్ల ద్వారా దిగువన శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల కొనసాగుతున్నది. బుధవారం జూరాలకు 92,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా ఏడు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. జూరాల కెపాసిటీ 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 8.010 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 33,169 క్యూసెక్కులు స్పిల్ వే ద్వారా 51779 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. అదేవిధంగా బీమా లిఫ్టు -1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడవ కాలువకు 550, క్యూసెక్కులు, కుడి కాలువకు 298 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 85805 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

## తరగతి గదిలోకి ఆవు మెదడు!

### వివాదాస్పదమైన ఓ టీచర్ ప్రదర్శన

### హిందూ సంఘాల ఆందోళన, టీచర్‌పై కేసు నమోదు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,యాలాల, జూన్ 25, ప్రభాతవార్త :** తరగతి గదిలో విద్యార్థులకు ఆవు మెదడు తెచ్చి ప్రదర్శించిన ఓ సైన్స్ టీచర్ నిర్వాహకం వివాదాస్పదంగా మారింది. వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ టీచర్ ఖాసీంబీ మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా ఆవు మెదడు తెచ్చి దాని భాగాలను చూపించారు. ఇది ఆవు మెదడని, తన భర్త ఆవు మాంసం ఇంటికి తెచ్చారంటూ ఆమె విద్యార్థులకు చెప్పడంతో తరగతి గదిలో ఆందోళనకు గురైనారు. తరగతి గదిలో దుర్వాసన వ్యాపించడంతో సహచర ఉపాధ్యాయులు కూడా ఆమెను ప్రశ్నించగా ఆవు మెదడు అని సమాధానం ఇచ్చారు. దాంతో బుధవారం విద్యార్థుల తల్లి దండ్రులు, భజరంగ్‌దళ్, బీజేపీ, హిందూ వాహినీ, ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యాలాల మండల కేంద్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. స్కూలు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రూరల్ సీఐ నాగేష్, ఎస్సై గిరన్న సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా కూడా అక్కడికి చేరుకుని ఆందోళనకారులను సముదాయించారు. దాంతో పరిస్థితి అదుపు లోకి వచ్చింది. పోలీసులు సమగ్ర విచారణ జరిపి టీచర్‌పై కేసు నమోదు చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో హిందూ సంఘాలు ఆందోళన విరమించాయి.

**వివాదాస్పద సైన్స్ టీచర్ సస్పెన్షన్**

వివాదాస్పద నిర్ణయం తీసుకున్న యాలాల జడ్పీహెచ్ఎస్ (బాలికల) సైన్స్ టీచర్‌ను సస్పెండ్ చేస్తూ డీఈవో రేణుకాదేవీ ఆదేశాలు జారీ చేశారు. సైన్స్ టీచర్ ఖాసీంబీ తరగతి గదిలోకి ఆవు బ్రేయిన్‌ను తెచ్చి చూపిస్తూ పదో తరగతి విద్యార్థులకు పాఠాలు భోధించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని డీఈవో తెలిపారు.

ఈ సంఘటనపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా మండల విద్యాధికారి రమేష్ బుధ వారం ప్రాథమికంగా విచారణ జరిపారు.

స్కూల్‌లో పనిచేస్తున్న సహచర ఉపాధ్యా యులను, విద్యార్థులను అడిగి వివరాలు సేక రించారు. అనంతరం డీఈవోకు సమగ్ర నివేదిక సమర్పించారు. సీరియస్‌గా తీసుకున్న డీఈవో సదరు ఉపాధ్యాయురాలుపై వేటు వేశారు.

## సిపిఎస్‌యు భూముల సమస్యను పరిష్కరించండి

### నష్టపరిహారం చెల్లించకుండా ప్రైవేట్‌కు బదలాయిస్తే రాష్ట్రానికి నష్టం

### ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలంటూ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామిని కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ(సిపిఎస్‌యు)లకు కేటాయించిన భూముల సమస్య పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామిని కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామిని కలిసి వినతి పత్రం సమర్పించారు. 1960లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రా మికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన కోసం హైదరాబాద్ చుట్టుపక్కల, ఇతర ప్రాంతాల్లో విలువైన భూములను రాయితీ ధరకు హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్(324.87 ఎకరాలు), హిందుస్తాన్ ఫ్లోరోకార్బన్స్ లిమిటెడ్(126.33 ఎకరాలు), ఐడిపిఎల్(551.03 ఎకరాలు), హెచ్ఎంటి(888.05 ఎకరాలు) సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (2,272.85 ఎకరాలు), ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ(3,020 ఎకరాలు) తది తర సంస్థలకు కేటాయించిందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని సిపిఎస్‌యుల్లో కొన్ని మూత పడ్డాయి. మరికొన్నింటిలో ఉత్పత్తి నిలిచిపోయింది.

## ప్రజాస్వామ్యంలో నియంతలకు చోటు లేదు

# 'సంవిధాన్ హత్య దివస్'లో సీఎం చంద్రబాబు



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు. నాడు సాగిన అరాచక, అప్రజాస్వామిక పాలన నేటికీ దేశంపై మానని గాయంగా మిగిలిపోయింది. అందుకే సంవిధాన్ హత్య దివస్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. అలాగే రాష్ట్రంలో 6 ఏళ్ల క్రితం ఇదే రోజున ప్రజావేదిక కూల్చి గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంస పాలనకు తొలి అడుగు వేసింది. ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పాలనకు తెరలేపింది. అయితే ప్రజాస్వామ్యంలో నియంతలకు, విధ్వంసకారులకు చోటు లేదని.. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు ద్వారా ప్రజలు నిరూపించారు. కూల్చివేతల పాలకులను కూల్చిన ప్రజలు...పునర్నిర్మాణ బాధ్యతను కూటమికి అప్పగించారు. అందుకే ఒక కసి, పట్టుదలతో రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తున్నాం. ప్రజావేదిక కూల్చివేతకు 6 ఏళ్లు అయిన సందర్భంగా నాటి ఘటనను గుర్తు తెచ్చుకుని... మరింత గట్టి సంకల్పంతో వికాసం వైపు ప్రయాణం చేద్దాం. 1975, జూన్ 25 భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజుని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ శ్రీ తుమ్మలపల్లి క్షేత్రయ్య గారి కళాక్షేత్రంనిర్వహించిన సంవిధాన్ హత్య దివాస్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని అనేక కీలకంశాపై విషయాలపై ఉద్వేగంగా మాట్లాడారు,. నేటితో భారతదేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్లు అని చెప్పిన చంద్రబాబు, ఎమర్జెన్సీని ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మంచి రోజులే కాదు, చీకటి రోజులు కూడా గుర్తు పెట్టుకోవాలి.. మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలని చంద్రబాబు అన్నారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించి దేశంలోని సామాన్య ప్రజల్ని హింసించారని చంద్రబాబు అన్నారు. అలహాబాద్ హై కోర్టు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదు అని చెప్పిందన్న విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు, ఎమర్జెన్సీ తరహాలోనే ఏపీలో గత ప్రభుత్వ పాలన జరిగిందన్నారు. దీంతో పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని బాబు చెప్పారు. ఆడబిడ్డలకు పెళ్ళిళ్ళు చేయాలంటే ఐదారు తరాలు చూస్తారు. రాజకీయ నాయకుడిని ఎంపిక చేసేటప్పుడు ఎందుకు పాటించరు? అని చంద్రబాబు ప్రశ్నించారు. పాలన ఎలా ఉండకూడదో ఎమర్జెన్సీ ఓ కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో జగన్ ఓ కేస్ స్టడీ అని చంద్రబాబు చెప్పారు చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు.

## వీఆర్వోలకు పదోన్నతి కల్పించండి..

### మంత్రి నారా లోకేష్‌ను కోరిన రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు



మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందిస్తున్న భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, జూన్ 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 15వేల మంది గ్రామ రెవెన్యూ అధికారులు పనిచేస్తున్నారని, గ్రేడ్-1 వీఆర్వోలు 8200మంది ఉన్నారని అన్నారు. గ్రేడ్-1 వీఆర్వోలు సుమారు గత 17 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని, అర్హులైన వారికి పరీక్షలు నిర్వహించి పాస్ అయిన వారికి సీనియర్ సహాయకులుగా, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించాలని కోరుచున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతి పత్రం అందిస్తూ కోరారు. గ్రేడ్-2 వీఆర్వోలుగా సుమారు 6800 మంది పనిచేస్తున్నారని, వీరిని కూడా గ్రేడ్-1 వీఆర్వోలుగా అప్‌గ్రేడ్ చేసి జూనియర్ అసిస్టెంట్ స్కేల్ ఇప్పించవలసినదిగా కోరుచున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సచివాలయాల రేషనలైజేషన్ పేరుతో రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం ఒక సచివాలయానికి వీఆర్వో పనిచేస్తుంటే క్లస్టర్ విధానం వల్ల రెండు సచివాలయాలకి కలిపి ఒక వీఆర్వో అవ్వడంతో, క్లస్టర్ విధానం వల్ల రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా పనిచేసే వీఆర్వోలకు చాలా ఇబ్బంది కలుగుతోందని, గ్రామానికి ఒక రెవిన్యూ అధికారి లేకపోతే రెవెన్యూ సమస్యలు భూమి సమస్యలు పరిష్కారంలో చాలా నష్టం జరుగుతుందన్నారు. క్లస్టర్ విధానంలో రెవెన్యూ విలేజ్‌లను పరిగణలోకి తీసుకోకుండా అసంబద్ధంగా రూరల్ మండలాల్లో క్లస్టర్ విధానంలో చాలా తప్పులు జరుగుతున్నాయన్నారు. అర్బన్ మున్సిపాలిటీలో క్లస్టర్ విధానం వల్ల ఎటువటి ఇబ్బందులు ఉండవని, అక్కడ భూ విస్తీర్ణం ఎక్కువగా ఉండదు కాబట్టి అక్కడ రెండు మూడు వార్డు సచివాలయాలు కలిపి ఒక క్లస్టర్ చేసిన ఇబ్బంది లుండవన్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా గ్వాలియర్-బెంగళూరు మధ్య కొత్త రైలు ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, జూన్ 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా గ్వాలియర్-బెంగళూరు మధ్య కొత్త రైలు సర్వీసులను నేటి(26-06-2025) నుంచి నడిపేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాయలసీమ,తెలంగాణ మీదుగా నేటి నుంచి ప్రారంభం కాబోతున్న ఈ ప్రారంభోత్సవ రైలు సర్వీసు నిర్వహణకు సంబంధించి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గ్వాలియర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 11086వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు గురువారం సాయంత్రం 4గంటలకు గ్వాలియర్ నుంచి బయలుదేరి కాచిగూడ శుక్రవారం సాయంత్రం 6.20/30, ధర్మవరం తెల్లవారుజామున 4.10/20,బెంగళూరుకు శనివారం ఉదయం 8.35గంటలకు చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యలో శివపూరి, గుణ, అశోక్‌నగర్, బినా, విధిష, బేతుల్, నాగ్‌పూర్, సేవగ్రామ్, చంద్రాపూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి, కాజీపేట్, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, డోన్, అనంతపురం, హిందూపురం, యలహంక స్టేషన్లలో నిలుస్తుంది.

# సంవిధాన్ హత్యాదివస్‌కు 50 యేళ్లు

### జార్ఖండ్ ఝరియా మాస్టర్‌ప్లాన్‌కు 5940కోట్లు

### పుణె మెట్రో విస్తరణకు 3626 కోట్లు

### అంతర్జాతీయ పొటాటో సెంటర్ ఏర్పాటుకు రూ.115.5కోట్లు

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ,జూన్ 25:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఆర్థికవ్యవహారాలకేబినెట్‌కమిటీ బుధవారం సమవాపేశం అయి నిర్ణయాలను ఆమోదించింది. సమావేశం ప్రారంభంకాగానే ముందు ఎమర్జెన్సీ బాధితులకు నివాళిగా రెండు నిమిషాల పాటు మోనం పాటించి.. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ఏడాదితో సంవిధాన్ హత్యాదివస్‌కు 50 ఏళ్ల పూర్తయిందని కేబినెట్ వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. శుభాంశు శుక్లాతో కూడిన మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతించింది. 140 కోట్లమంది భారతీయుల ఆశయాలను శుభాంసు అంతరిక్షంలోకి మోసుకెళ్లారని శుభాంశుతోపాటు ఇతర వ్యోమగాములందరినీ అభినందించింది. మరో తీర్మానానికి ఆమోదం తెలిపిన మంత్రివర్గం పుణె, ఆగ్రాలలో పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటనకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర మంత్రివర్గం తీర్మానాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చదివి వినిపించారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఈ రోజు అత్యవసర పరిస్థితిపై పోరాడిన లెక్కలేనన్ని మంది త్యాగాలను గుర్తుంచుకోవాలని నిర్ణయించింది. రాజ్యాంగాన్ని హత్య చేసే ప్రయత్నాన్ని విఫలం చేసిన ఈ ప్రజాస్వామ్య వాదులకు కేంద్ర మంత్రివర్గం నివాళులర్పించిందని పేర్కొన్నారు. పుణే మెట్రో రైలు ప్రాజెక్టు దశ2ను కేబినెట్ ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లు 12.75 కి.మీ. విస్తరించి 13 స్టేషన్లు ఉంటాయని తెలిపారు. చాందినీ చౌక్, బవ్ధాన్, కోత్రుడ్, ఖరడి, వాఘోలీ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న శివారు ప్రాంతాలను కలుపుతాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును నాలుగు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే జార్ఖండ్‌లోని ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి ఝరియా మాస్టర్ ప్లాన్‌కింద రూ.5,940 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. నిర్వాసిత కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం కోసం నైపుణ్య శిక్షణ, స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలోని సింగ్నాలో దక్షిణాసియా ప్రాంతీయ కేంద్రం ఆఫ్ ది ఇంటర్నేషనల్ పొటాటో సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనికి రూ. 111.5 కోట్లు కేటాయించింది. ఆహారం, పోషకాహార భద్రత, రైతుల ఆదాయం, ఉపాధి కల్పనను పెంచడం దీని ప్రధాన ప్రధాన లక్ష్యప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగాళాదుంప ఉత్పత్తి చేస్తున్న దేశం భారత్ కాగా ఇందులో ఉత్తరప్రదేశ్ ముందువరుసలో ఉన్నది. పొటాటో సెంటర్ ఏర్పాటుతో బంగాళాదుంప ఉత్పత్తి, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, రవాణా, మార్కెటింగ్, విలువ గొలుసులో గణనీ యమైన ఉపాధి అవకాశాలను సృష్టించే సామర్థం పెరుగుతుందని పేర్కొ న్నారు. అలాగే, యూపీలో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. యూపీ గౌతమ్‌బుద్ధ నగర్‌లో రూ.417కోట్లతో ఈఎంసీ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నది కేంద్రం.

## అంజలి హత్యకేసులో ప్రధాన నిందితుడు శివ అరెస్టు

### సహకరించిన మైనర్లను జువెనైల్ కోర్టుకు తరలింపు

### వివరాలను వెల్లడించిన బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ సురేశ్‌కుమార్

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), జూన్ 25 ప్రభాతవార్త:** కన్నతల్లి తనపై చూపేప్రేమ కనుమగవటాన్ని జీర్ణించుకోలేని ఆ అమ్మాయి ప్రేమికుడితో కలిసి హత్యకు రూపకల్పన చేసిన తీరు తీవ్రకలకలం రేపింది. జీడిమెట్ల పరిధిలోని న్యూలాల్ బహదూర్‌నగర్‌లో మంగళవారం జరిగిన అంజలి హత్యపలు మలుపులు తిరుగుతూ అనేక కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. బుధవారం బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిష నర్ సురేశ్‌కుమార్ తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో హత్యలో మేయర్‌గా వున్న నిందితుడు సురేశ్‌అరెస్టువివరాలతో పాటు హత్యలో భాగస్వాములైన ఇద్దరు మైనర్ బాలిక, బాలుడి వివరాలను వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక విభాగంలో కళాకారిణిగా విధులు నిర్వర్తిస్తున్న అంజలికి ఇద్దరు కుమార్తెలు. మొదటి భర్త కుమార్తె పదవతరగతి చదువుతుంది. రోడ్డుప్రమాదంలో మొదటిభర్త చనిపోవడంతో మరో వివాహం చేసుకుంది. రెండవ భర్తకు కలిగిన చిన్న కుమార్తెపై ప్రేమ చూపుతూ మొ దటిభర్త కూతురునైన తన ప్రేమ చూపకపోగా చిన్నకూతురు ముందే పెద్దకూతురును తిట్టడంతోపాటు అవమానించే తల్లిపై తీవ్రంగా కలతచెందింది. అంజలి తన పెద్దకూతురును నిర్లక్ష్యం చేయడంలో పెద్దకూతురు తన పదవతరగతికే శివ (19) అనే డిజె ఆపరేటర్‌తో ప్రేమలో పడింది. గతంలో శివ అంజలి వున్నఇంట్లోనే పక్కింట్లో అద్దెకు ఉన్నసమయంలో శివతో పెద్దకూతరు ప్రేమాయనం సాగించింది. ఈవిషయం తల్లికి నచ్చచెప్పి తమకు పెళ్లి చేసిపంపించాలని కోరింది. మొదట పెళ్లికి అంగీకరించిన అంజలి తిరిగి పదవ తరగతికే ప్రేమలు,పెళ్లి ఏంటని మంద లించి కూతరును బుద్ధిగా చదువుకోవాలని మందలించింది. దీనిని వ్యతిరేకించిన పెద్దకూతురు ప్రేమించిన శివతో అతని నల్లగొండ జిల్లా కట్టంగూర్‌కు వెళ్లిపోయింది. తనకూతురు కనిపించడం లేదని ఈనెల19న అంజలిజీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయటం, పోలీసులు ప్రేమికులిద్దరితో మాట్లాడి రప్పించి మైనర్‌అయిన పెద్దకూతురును తల్లికి అప్పగించడం జరిగింది. దీనితో అంజలి పెద్దకుమార్తె తనతల్లి బతికివుండగా తమ పెళ్లి జరగదని ప్రియుడితో చర్చించి హత్యకు పథకం వేసింది. అయితే అంజలి తన కూతురు ప్రేమించిన శివ వద్దకూడా డబ్బులు వసూలుచేసేందుకు కుట్ర పన్నిందని తెలిసింది. దీనిలో భాగంగా సోమవారం సాయంత్రం తల్లి పూజ చేస్తున్న సమయంలో తన ప్రియుడు శివకు ఫోన్ చేయడం శివ తన మైనర్ సోదరుడిని తీసుకుని వచ్చి అం జలితో ప్రేమవ్యవహారంపై చర్చించడం ముగ్గురు కలిసి అంజలిని చు న్నీతో గొంతునులిమి చంపడం తెలిసిందే. ఈ కేసులో మైనర్లు అయిన అంజలి పెద్దకుతురు, శివ తమ్ము డిని జువైనల్ హోమ్‌కు పంపి హత్యలో ప్రధానపాత్ర పోశించిన శివను కోర్టుకు పంపి అనంతరం చర్లపల్లికి జైలుకు తరలిం చారు. విలేకరులసమావేశంలో బాలానగర్ అడిషనల్ డిసిపి పి.సత్య నారాయణ, ఎసిపి రమేశ్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్,డిటెక్ట్యూ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ కనకయ్య పాల్గొన్నారు.



స్ఫూర్తిదాయకం
వైభవ్ జ్యూయలర్స్
సామాజిక సేవా
కార్యక్రమాలు భేష్

వివరాలు 8లో..



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 26 జూన్ 2025



## అక్రమ బియ్యం రవాణాపై
# ఉక్కు పాదం

**విశాఖలో పలు చోట్ల సివిల్ సప్లై అధికారుల దాడులు**
**446 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత**
**పలు సంస్థల పై 6ఎ కేసులు**



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

ప్రజా పంపిణీ బియ్యం భారీ స్థాయిలో పక్కదారి పడుతుండడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటోంది. పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తూ బియ్యం నిల్వ కేంద్రాలను గుర్తించి వందల క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా విశాఖలోని పోర్టు ఏరియాలో అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమంగా రవాణా కాపాడుతున్న 446 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు... అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. బుధవారం కంటైనర్ ఫ్రైట్ స్టేషన్,

తరువాయి 8లో..

## పలు అభివృద్ధి పనుల నిమిత్తం..
# హెచ్పీసీఎల్ రూ.8.75 కోట్ల విరాళం

**పశ్చిమ ఎమ్మెల్యే, విప్ గణబాబు ప్రత్యేక చొరవతో ముందుకొచ్చిన అధికారులు**
**జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సమక్షంలో ఒప్పందాలు**

**విశాఖపట్టణం ప్రతినిధి, జూన్ 25, ప్రభాత వార్త:**

జిల్లాలోని పలు అభివృద్ధి పనులు, అగ్నిమాపక వాహనాల కొనుగోలు నిమిత్తం హెచ్.పి.సి.ఎల్. సంస్థ జిల్లా యంత్రాంగానికి రూ.8.75 కోట్ల విరాళం ప్రకటించింది. ఈ మేరకు పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ లతో సదరు సంస్థ ప్రతినిధులు కలెక్టర్ ఛాంబర్లో బుధవారం సాయంత్రం ఒప్పందాలు కుదుర్చుకున్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని గుల్లలపాలెం, రామ నగర్ లలో డ్రెయిన్లు నిర్మించేందుకు జీవీఎంసీకి రూ.8 కోట్లు అందించింది. అలాగే ఆధునిక సదుపాయాలు కలిగిన మూడు మిస్ట్ అగ్నిమాపక యంత్రాలను కొనుగోలు చేసుందుకు గాను జిల్లా యంత్రాంగానికి రూ.75 లక్షల ఆర్థిక సాయం అందజేసింది. సంబంధిత పత్రాలను మార్చుకున్న అధికారులు, వాటిపై సంతకాలు చేశారు. జిల్లా అభివృద్ధికి ముందుకొచ్చిన హెచ్.పి.సి.ఎల్. సంస్థ ప్రతినిధులకు విప్ గణబాబు, కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ధన్యావాదాలు తెలిపారు. ఎంఓయూల కార్యక్రమంలో హెచ్.ఆర్. సీజీఎం జి. కిరణ్ కుమార్, ఈడీ రామనాథన్ రామకృష్ణణ్, పీఆర్వో కాళీ నర్సింహం పాల్గొన్నారు.



## విపత్తులను ఎదుర్కొనేందుకు
# సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

**జిల్లా అధికారులతో సమావేశమైన జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రతినిధులు**
**ముందుగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తో భేటీ, అంతర్ జిల్లాల సహకారం, ఇతర అంశాలపై చర్చ**



**విశాఖపట్టణం ప్రతినిధి, జూన్ 25, ప్రభాత వార్త :**

ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తు అవసరాలను, ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పాత వాటిని నవీకరించాలని జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్.డి.ఎం.ఎ.) ప్రతినిధులు నావల్ ప్రకాశ్, అభిషేక్ బిశ్వాస్, అభినవ్ వాలియా పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనం కొరకు, అధికారులతో సంప్రదింపులు చేసేందుకు బుధవారం జిల్లాకు విచ్చేసిన వారు ముందుగా జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా సమగ్ర ప్రణాళికలు, విపత్తుల నిర్వహణలో అంతర్ జిల్లాల సహకారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విపత్తుల నిర్వహణలో జపాన్ అనుసరించిన సాండియా ఫ్రేమ్ వర్క్, ప్రధానమంత్రి రూపొందించిన పది సూత్రాల అజెండా, డిజాస్టర్ రిస్క్ మేనేజ్మెంట్ లో అనుసరించాల్సిన విధానాలపై సమీక్షించారు. ఈ క్రమంలో ఎన్.డి.ఎం.ఎ. రూపొందించిన పీపీటీని ప్రజెంట్ చేశారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ రూపొందించిన నిబంధనలను సూక్ష్మంగా

తరువాయి 8లో..

## బీజేపీ జిల్లా కార్యాలయంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం



**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 25, ప్రభాత వార్త :**

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశురామ రాజు అధ్యక్షతన ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు మాట్లాడుతూ అడాల్ఫ్ హిట్లర్ 1935లో జర్మనీ లో ఎమర్జెన్సీ ప్రకటించినట్లే ఇందిరా గాంధీ భారత దేశం లో ఎమర్జెన్సీ ప్రకటించారని, కానీ భారతదేశం లో జరిగిన ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమం వల్ల దేశం నిరంకుశత్వ పాలనలోకి వెళ్లకుండా అప్పటి ఉద్యమకారులు, ప్రజలు నిరోదించారని తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ 1971 బాంగ్లాదేశ్ విమోచనతో శక్తి మంతమైన నాయకురాలుగా ఎదిగిన ఇందిరా గాంధీ 1975 లో ఎమర్జెన్సీ విదించటానికి దారి తీసిన పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిపిన పలువురిని పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి కేశవకాంత్, బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి విజయానంద రెడ్డి, బీజేపీ ఏలూరు జిల్లా ఇంచార్జి బొండాడ నరేంద్ర ప్రకాష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. సుహాసిని ఆనంద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ యాదవ్, బీజేపీ జిల్లా కార్యదర్శి నాదెళ్ల జ్యోతి, బొచ్చా సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై
# 694 కేసులు నమోదు చేశాం

**40,063 కిలోల గంజాయి, 18 కిలోల హాసిష్ ఆయిల్ స్వాధీనం**
**478 వాహనాలను జప్తు చేసి, 1945 ముద్దాయి లను అరెస్ట్ చేశాం**
**గంజాయి రవాణా అడ్డుకట్టుకు 26 స్టాటిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశాం**
**గంజాయి నిర్మూలనకు పోలీసులకు సహకరించాలి**
**డీఐజీ గోపీనాథ్ జట్టి**


**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) :**




గంజాయి నిర్మూలనకు పోలీసులకు పౌరులు కూడా సహకరించాలని రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పిలుపునిచ్చారు. గంజాయి సాగు, అక్రమ రవాణా, వినియోగము, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ-అడిక్షన్ మొదలగు అంశముల గురించి బుధవారం మీడియా సమావేశంలో ఆయన వివరించారు. గిరిజనులు గంజాయి సాగు వైపు మళ్లకుండా, వారిని ప్రత్యామ్నాయ పంటల వైపు దారితీసేందుకు ప్రభుత్వం సహకారంగా 2024 %-% 2025 లలో 10,803 ఎకరాలలో, 4.68 మిలియన్ల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసామని, ఇది వారి జీవనోపాధిని చక్కదిద్దే ప్రక్రియలో ఒక భాగమని పేర్కొన్నారు. ఫలితముగా జిల్లాలో గంజాయి సాగు తగ్గుముఖం పట్టిందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించేందుకు డ్రోన్లు వినియోగిస్తున్నామని, ఈ చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని వెల్లడించారు. ఈ నెల 5 వ తారీకున పాడేరు లో జిల్లా స్థాయి అధి కారులతో సమావేశం నిర్వహించి ఈ సంవత్సరం సాగు కాలం లో తీసుకోవాలసిన

తరువాయి 8లో..

# తెరిపివ్వని వర్షం.. తెరమాటున జనం..



**గోపాలపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:**

ఎడతెరిపిలేని వర్షం కారణంగా జనజీవనం బుధవారం స్తంభించిపోయింది. మంగళవారం అంతంత మాత్రమే కురిసిన వర్షం బుధవారం వేకు జాము నుంచీ నిరంతరం దాదాపుగా రోజంతా కురియడంతో ప్రజలంతా తమ పనులు వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. అత్యవసర పరిస్థితుల్లోనూ విధుల్లోకి, పాఠశాలకు వెళ్లేందుకు తప్ప సాధారణ పనులను నిర్వర్తించుకునేందుకు జనం ఆసక్తి చూపలేదు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలు కూడా ట్రాఫిక్ తాకిడి తక్కువగా ఉండడంతో నిర్మానుష్యంగా కనిపించాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు అధిక శాతం ఇళ్లకే పరిమితమయ్యారు. ఆగకుండా కురిసిన వర్షాలకు కొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అయితే భారీ వర్షాలు పడకపోవడంతో ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తలేదు. కొండవాలు ప్రాంతాల్లోని జనం ఆగకుండా కురిసిన వర్షాలకు కొంతమేర భయాందోళన చెందారు. అయితే సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో వర్షం తెలిపివ్వడంతో కాస్త ఊపిరి పీల్చుకున్నారు. కాగా కొన్ని రోజులుగా ఎండలు మండిపోవడంతో పాటు ఉక్కపోత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజలు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాతావరణంలో ఏర్పడి చల్లదనం కారణంగా సేదతీరారు.

# జగన్‌తో భేటీ అయిన కెకె రాజు, దేవన్ రెడ్డి



**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 25, ప్రభాత వార్త :**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. విశాఖ జిల్లాకు సంబంధించిన పరిస్థితులను జగన్ కు వివరించారు. రెండు రోజుల క్రితం జరిగిన యువత పోరు గురించి కూడా తెలిపారు. విశాఖ జిల్లాలో యువత పోరు విజయవంతం అయిందని, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురిని ఆయన అభినందించారు. అనంతరం జగన్ అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాకు చెందిన సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకం వైభవ్ జ్యూయలర్స్

## సామాజిక సేవా కార్యక్రమాలు భేష్

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 25, ప్రభాత వార్త :**

వ్యాపార కార్యకలాపాలతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వైభవ్ జ్యూయలర్స్ చాలామంది వ్యాపారస్తులకు స్ఫూర్తి దాయకం అని ప్రముఖ నెఫ్రోలజిస్ట్ డాక్టర్ రవి రాజా అన్నారు. బుధవారం మనోజ్ వైభవ్ జెమ్స్ %ఌ% జ్యూయలర్స్ లిమిటెడ్ (వైభవ్ జ్యూయలర్స్) వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మనోజ్ కుమార్ గ్రంధి 59వ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం, ఆ సంస్థ పలు సంక్షేమ, సామాజిక కార్యక్రమాలను చేపట్టినది. ఈ సందర్భంగా సామాజిక సేవలో భాగంగా ఎ.ఎస్. రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్, వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "రక్తదాన శిబిరం"లో సుమారు 100 మందికి పైగా ఉద్యోగులు రక్తదానం చేశారు. ఓమిని ఆర్ కె వారి ఆధ్వర్యంలో "హెల్త్ క్యాంప్" లో 250 మందికి పైగా సిబ్బంది మరియు మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఐ-క్యాంప్" లో 100 మందికి పైగా ఉచిత కంటి పరీక్ష మరియు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిధులుగా డాక్టర్ రవి రాజా, ప్రముఖ గైనకాలజిస్ట్ రాధ, గైనకాలజిస్ట్ గారు ఈ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా మాట్లాడుతూ మనోజ్ కుమార్ గ్రంధి మనోజ్ వైభవ్ జెమ్స్ %ఌ% జ్యూయలర్స్ లిమిటెడ్ (వైభవ్ జ్యూయలర్స్) కే కాకుండా విశాఖపట్నంలో అనేక మంది వ్యాపారులకు స్ఫూర్తిదాయకం మరియు మార్గదర్శకంగా నిలిచారని, అద్భుతమైన బంగారు ఆభరణముల డిజైన్లు, అత్యున్నత కస్టమర్ సేవలతోపాటు ఉద్యోగుల సత్ప్రవర్తన, చిరునవ్వులతో వారు అందించే సాదర స్వాగతం, స్నేహపూరిత సేవా వాతావరణం, కస్టమర్ల ఆదరణను చూరగొనడం అభినందనీయమని, తమ అధినేత జయంతిని పురస్కరించుకుని ఎంతోమంది ప్రాణాలను కాపాడే రక్తదాన శిబిరాన్ని మరియు ఉద్యోగుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం వైభవ్ జ్యూయలర్స్ యొక్క కార్పొరేట్ సామాజిక సేవ పట్ల వారి అంకితభావాన్ని తెలియ జేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్పర్సన్ భారత మల్లికా రత్న కుమారి గ్రంధి, సంస్థ హోల్టైమ్ డైరెక్టర్ %ఌ% సి.ఎఫ్.ఓ సాయి కీర్తన, సి.ఒ.ఒ, రఖాల్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరీ, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, కంకటాల టెక్స్టైల్స్ సంస్థ చైర్మన్ మల్లిక్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ జె. రఘునాథ్ మరియు వై భవ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ బియ్యం రవాణాపై ఉక్కు పాదం

(మొదటి పేజీ నుంచి)

చినములగాడ శ్రావణ్ షిప్పింగ్ సర్వీసెస్,అదాని ఎక్స్పోర్టర్, స్పాంజ్ ఎంటర్ప్రైసెజ్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీతోపాటు ఇతర సంస్థల్లో రేషన్ బియ్యం ఉన్నట్టు సమాచారం రావడంతో సివిల్ సప్లయిస్ విభాగం డిఎస్వో వి.భాస్కరరావు ఆధ్వర్యంలో సిబ్బంది సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదాని ఎక్స్పోర్టర్లో మూడు లారీల్లో 115 మెట్రిక్ టన్నుల బియ్యం, స్పాంజ్ ఎంటర్ప్రైసెజ్ ప్రయివేటు లిమిటెడ్ 25 మెట్రిక్ టన్నులు, శ్రావన్ షిప్పింగ్లో 150 మెట్రిక్ టన్నులు. గేటు వే ఈస్టు ఇండియా ప్రైవేటు లిమిటెడ్లో 156 మెట్రిక్ టన్నుల బియ్యను పీడీఎస్ బియ్యం గుర్తించినట్టు బుదవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. ఈ బియ్యం నమూనాలను ల్యాబ్ టెస్టింగ్ కోసం పంపినట్టు తెలిపారు. ప్రజా పంపిణి బియ్యం అక్రమంగా రవాణా చేయడం, నిల్వ ఉంచడం వారిపై నిత్యావసర సరకులు చట్టం ప్రకారం 6ఏ కేసులు, బిఎన్ఎస్ యాక్టు ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నట్టు ప్రకటనలో జేసి తెలియజేశారు.

# విపత్తులను ఎదుర్కోనేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

(మొదటి పేజీ నుంచి)

వివరించారు.ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాశ్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా ప్రణాళికలను ఆధునికీకరించాలని సూచించారు. విపత్తుల నిర్వహణలో సాచేత్ యాప్, ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ వ్యవస్థలను వినియోగించుకోవాలని చెప్పారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అంతర్ జిల్లాలు పరస్పర సహకరించుకోవాలని హితవు పలికారు. ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్డీఆర్ఎఫ్, క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను సందర్శించాలని, భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళికలు తయారు చేసుకోవాలని పేర్కొన్నారుస. ప్రకృతి విపత్తులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, విరివిగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. వినూత్న రీతిలో మాస్ క్యాంపెయిన్ కార్యక్రమాలను చేపట్టాలని, ప్రధాన మంత్రి రూపొందించిన పది సూత్రాలపై అవగాహన కల్పించాలని, వాటిని ప్రతి కార్యాలయం నోటీస్ బోర్డులో ఉంచాలన్నారు. అలాగే ప్రతి కార్యాలయం వద్ద ప్రాథమిక ఎమెర్జెన్సీ కిట్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సాచేత్ యాప్ ను వినియోగించటం ద్వారా ప్రమాద హెచ్చరికలను మెసేజ్ల రూపంలో పొందవచ్చన్నారు. పరిశ్రమలు, కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే సమయంలో అన్ని రకాల నిబంధనలు పాటించాలని, లేనట్లయితే భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో ఉండే ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్డీఆర్ఎఫ్ బెటాలియన్ల సంఖ్యను పెంచుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. దేశంలోనే మొదటగా జాతీయ సైక్లోన్ మిటిగేషన్ కేంద్రాన్ని ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో నెలకొల్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విశాఖ లాంటి ప్రాంతంలో అన్ని రకాల విపత్తులు సంభవించడానికి ఆస్కారం ఉందికావున, అన్ని రకాలుగా ప్రణాళికులు రూపొందించుకొని సన్నద్ధంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఎస్.డి.ఎం.ఎ. ప్రతినిధి సీహెచ్ పీటర్, డీపీఎం రాము, సివిల్ డిఫెన్స్ అధికారి మధుసూదన్ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై 694 కేసులు నమోదు చేశాం

(మొదటి పేజీ నుంచి)

జాగ్రత్తలు, గంజాయి సాగు నివారణ చర్యలు గురించి అన్నీ భాగస్వామ్య శాఖలతో చర్చించి కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను భాగస్వామ్యం చేసి గ్రామస్తులతో గంజాయి సాగు నిర్మూలనకు గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేయాలని ఆదేశించామని తెలిపారు. గడచిన 2024-2025 వ సంవత్సర కాలము లో గంజాయి అక్రమ రవాణా పై 694 కేసులు నమోదు చేసి 40,063 కిలోల గంజాయి, 18 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 478 వాహనాలను జప్తు చేసి, 1945 ముద్దాయి లను అరెస్ట్ చేసామన్నారు. ఒడిషా రాష్ట్ర ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడూ శమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు గాను 26 స్టాటిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, వాటికి సీసీటివి లను అమర్చామని, ఈ చెక్ పోస్ట్ ల వద్ద 183 కేసులు నమోదు చేసి 11047 కిలో ల గంజాయి, 2.1 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 469 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగిందని తెలిపారు. వీటికి అదనంగా 289 డైనమిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడంతో పాటు ఈ చెక్ పోస్ట్ ల వద్ద 237 కేసులు నమోదు చేసి 21070 కిలో ల గంజాయి, 1.05 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 743 ముద్దాయి లను అరెస్ట్ చేశామని తెలిపారు. అక్రమ గంజాయి రవాణా వ్యాపారం చేసే 8 మంది నేరస్తులకి చెందిన 9,76,84,724 రూపాయల ఆస్తులు స్వాధీనం చేసుకున్నామని, గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.1310 మంది గంజాయి నేరస్తుల కదలికల మీద నిఘా కోసం షీట్స్ తెరిచి 50 మంది ముద్దాయిల మీద పీడీ చట్టం, 19 మంది ముద్దాయి ల మీద పి ఐ టి ఎన్ డి పి టి ఎస్ చట్టం ప్రయోగించడానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. తరుచుగా గంజాయి రవాణా కార్యకలాపాలలో పాలుపంచుకొనే 527 మంది నేరస్తులను గంజాయితో పాటు ఇతర నేరములలో పాల్గొన్న 348 మంది నేరస్తులను గుర్తించి వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. గంజాయి నిర్మూలన ఒక్క పోలీసుల బాధ్యత కాదని ప్రతి పౌరుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనికోసం సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు సహకారంతో చిట్ట చివరి స్థాయి వరకూ అవగాహన కలిగించడానికి రాబోయే 6 నెలల కాలమునకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. యువతను రక్షించేందుకు, సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు మనందరం కలసి పనిచేయాలి అని డీఐజీ గోపీనాథ్ జట్టి పిలుపునిచ్చారు.

# పదేళ్ల బాలికపై అత్యాచారం

## నిందితుడికి 20 ఏళ్లు జైలు

## విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

పదేళ్ల బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది.. పోలీసుల సమాచారం మేరకు 2018 లో పద్మనాభం స్టేషన్ పరిధిలో 10 ఏళ్ల బాలిక తమ ఆవును మేపుటకు సమీప ఎలిమెంటరీ స్కూల్ వెనుక గల మామిడి తోటకు తీసుకు వెళ్ళింది.అక్కడికే ఆవులను మేపుటకు వచ్చిన నిందితుడు బంగారి ఈశ్వరరావు(20) బాలికను మామిడి చెట్టు దగ్గర ఉన్న పొదల్లోకి బలవంతంగా తీసుకెళ్లాడు. కొంత సమయం తర్వాత బాలిక సోదరి, పిన్ని కూడా అదే స్థలంలో మేకలను మేపుటకు వెళ్ళారు.. ఆ సమయంలో బాలిక ఏడుస్తూ రక్తం కారుతున్న దుస్తులతో వచ్చింది. బాలికను ఎందుకు ఏడుస్తుందని అడిగి, ఇంటికి తీసుకెళ్లారు... అక్కడ బాధిత బాలిక తన కుటుంబ సభ్యులకు బంగారి ఈశ్వరావు తనను పట్టుకుని లైంగిక దాడి (అత్యాచారం) చేశాడని వెల్లడించింది. ఆపై ఫిర్యాదుదారుడు బాలిక తల్లి పోలీస్ స్టేషన్కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు.. పోలీసులు కేసు నమోదు చేశారు..ఈ మేరకు బుధవారం ఈ కేసులో విచారణ ముగిసిన తర్వాత విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి పి. మంగా కుమారి నిందితుడు బంగారి ఈశ్వరావు కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.లక్ష జరిమానా , బాధితురాలికి రూ.3 లక్షల నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించారు.

## 26న స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో

# ప్రాంతీయ సదస్సు

**విశాఖపట్టణం, జూన్ 25 ప్రభాతవార్త**

మహిళా అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమం, ఐసీడీఎస్ ల నిర్వహణ, గర్భిణులకు, చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేత తదితర అంశాలపై ఈ నెల 26వ తేదీన విశాఖ వేదికగా ప్రాంతీయ సదస్సు నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఆర్జేడీ జి. చిన్మయిదేవి బుధవారం ఓ ప్రటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9.00 నుంచి 3.00 గంటల వరకు ఏయూ ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ మీటింగ్ హాలులో సదస్సు జరుగుతుందని, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పీడీలు, సీడీపీవోలు, ఏసీడీపీవోలు, అంగన్వాడీలు తదితరులు భాగస్వామ్యం కానున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు.

# పోలీస్ కస్టడీకి శాంతి ఆశ్రమం నిందితులు..!



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) :**

శాంతి ఆశ్రమం కేసులో అరెస్టులు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ కేసులో ప్రధాన నిందితుల్కెన సిద్ధార్థ (సిద్ధు), సతీష్ ను పట్టుకునేందుకు రెండు ప్రత్యేక బృందాలు తరలివెళ్లాయి. ఆరున్నరెకరాల భూముల్ని సొంతం చేసుకునేందుకు రెండు వర్గాల మధ్య తొలి నుంచీ తగాదాలు జరుగుతున్నాయి. అయితే అవి ఆశ్రమానికి చెందినవని, ఏ ఒక్కరి సొంతమో కాదని, తక్షణమే ఆ భూముల్ని శాంతి ఆశ్రమానికి అప్పగించాలని సాక్ష్యాత్తూ సుప్రీం కోర్టే ఆదేశించింది. అయితే అక్రమార్కులు భూముల్ని అప్పగించకపోవడంతో ఓ నేత మధ్యవర్తిత్వం వహించి రౌడీషీటర్లను ఉసిగొల్పాడనే ఆరోపణలపై ఎంవీపీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో జీవీ రామచంద్రరావుతో పాటు నలుగురు రౌడీషీటర్ల సహా మొత్తం 23మంది వరకు అరెస్టయ్యారు.. ఇదిలా ఉంటే ఈ కేసులో పలువుర్ని విచారించేందుకు ఎంవీపీ పోలీసులు కోర్టు అనుమతి కోరారు. ఈ క్రమంలో ఈ నెల 25, 26వ తేదీల్లో నిందితుల్ని కస్టడీలోకి తీసుకుని పోలీసులు మరింత వివరాలు ఆరా తీసే అవకాశముంది.

# చిరునవ్వుతోనే క్యాన్సర్ని జయించాలి




**ఆరిలోవ, జూన్ 25, ప్రభాతవార్త**

క్యాన్సర్ విజేతల మాస ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో 'చిరునవ్వుతో క్యాన్సర్ ని జయించాలి' అనే లక్ష్యంతో కెన్ విన్ గ్రూప్ ప్రారంభించారు. ఈ సమావేశంలో అపోలో ఆంకాలజీ వైద్యులు మాట్లాడుతూ... క్యాన్సర్ వ్యాధిని జయించిన విజేతలతో కెన్ విన్ అనే వాట్సప్ గ్రూపును ప్రారంభించామని, ఈ గ్రూపులో చేరిన వారు క్యాన్సర్ వ్యాధి పట్ల ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు ఉచితంగా వైద్య సలహాలు, వైద్యులతో సంప్రదింపులు జరపడం క్యాన్సర్ విజేతల అనుభవాలను తెలుసుకోవడం వీలు పడుతుందన్నారు. ఇంతవరకు ఎవరు ప్రారంభించిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అపోలో ఆసుపత్రి ప్రారంభించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో క్యాన్సర్ ఆసుపత్రి ఆంకాలజీ వైద్యులు డాక్టర్ రాకేశ్ రెడ్డి డాక్టర్ వి ప్రదీప్, డాక్టర్ సమన్ దాస్, యూనిట్ హెడ్ డాక్టర్ బ్రహ్మాజీ నాయుడు పాల్గొన్నారు.

## మాధవధార పరిధిలో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార :జూన్ 25**

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ ఫీడర్ పరిదిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సర ఫరాకు అంతరాయం ఏర్పడు తుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మాధవధార ఉడా కాలనీ,గాంధీ నగర్,కనకమహాలక్ష్మి గుడి రోడ్డు, జర్నలిస్ట్ కాలనీ,అంబేద్కర్ కాలనీ, విజేత సూపర్ మార్కెట్,మాధవధార,మహాత్మా కాలనీ, వంశీ నగర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఉడా అపార్ట్మెంట్,రైతు బజార్, గంగా గోదావరి అపార్ట్మెంట్, అప్పయ నగర్, రాజీవ్ నగర్, సీతన్న గార్డెన్స్, ఎన్ ఏ డి ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

చోరీ కేసులో ఇద్దరు వ్యక్తులను ద్వారకా క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మాధవధార సచివాలయంలో పనిచేస్తున్న కమల కుమారి అని మహిళా బంధువుల శుభకార్యముల నిమిత్తం విజయవాడ వెళ్లి వస్తుండగా తన బ్యాగులోని బంగారు నగలు ,రూ.50 వేలు నగదు చోరీ అయినట్టు ద్వారక క్రైమ్ పోలీసులకి ఫిర్యాదు చేశారు. వెంటనే ఏసీబీ లక్ష్మణరావు ఆదేశాల మేరకు క్రైమ్ సీఐ చక్రధర్ రావు ఆధ్వర్యంలో ఎస్సై అప్పలరాజు రంగంలోకి దిగి మద్దిలపాలెం చేయగా బస్సులో పని చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం రుజువైనందుకు అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. కేసును సేదించిన ఎస్సై అప్పలరాజును, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ కానిస్టేబుల్ హరిప్రసాద్, జగత్ కిరణ్ లను ఉన్నతాధికారులు అభినందించారు.

## పెందుర్తిలో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### 1.6 కేజీల గంజాయి ఆయిల్ స్వాధీనం - నలుగురు అరెస్ట్



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

నగరంలో హాషిష్ ఆయిల్ మత్తు మాఫియా చాపకింద నీరులా విస్తరిస్తోంది. పోలీసులు దాడులు చేస్తూ డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నా కొత్త కొత్త మార్గాల్లో స్మగ్లర్లు మత్తు దందాను విస్తరిస్తున్నారు.. ఈ నేపథ్యంలో విశాఖ సిటీ టాస్క్ ఫోర్ పోలీసులు మాదకద్రవ్యాల రవాణాను నియంత్రించడంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు.. తాజాగా గంజాయి ఆయిల్ ను విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోని తీసుకున్నారు.. సిటిఎఫ్ పోలీసుల సమాచారం మేరకు పెందుర్తి హైవే ప్లైఓవర్ కిందన కొందరు గంజాయి ఆయిల్ ను విక్రయిస్తున్నట్టు సమాచారం అందుకున్న సిటీ టాస్కోర్స్ పోలీసులు బుధవారం ఆ ప్రాంతంలో నిఘా వేశారు .. ఈ మేరకు పెదబయలకు చెందిన జి చిన్నం నాయుడు, జి ప్రసాదరావు, ఏ మత్స్య లింగం, సోమేశ్ కుమార్ అనే నలుగురు బ్రిడ్జి కింద గంజాయి ఆయిల్ తో పోలీసులకు పట్టుబడ్డారు.. ఈ మేరకు వారి నుండి సుమారు రూ.లక్షా 60 వేలు విలువచేసే 1.6 కేజీల గంజాయి ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు.. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను పెందుర్తి పోలీసులకు అప్పగించారు..

# జగన్నాథ రథయాత్రల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

### వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచన

### ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా రథ యాత్రలు జరపాలని నిర్వాహకులకు సూచనలు

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

విశాఖ నగరంలో రేపు పలు రూట్లలో జగన్నాథ రథయాత్ర లు మధ్యాహ్నం 3 గంటల నుండి నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ అంశాలు విధించారు... పోలీసుల సూచనల మేరకు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు.. అలాగే భక్తులు , నిర్వాహకులు సాధారణ ప్రజలకు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు..

**వన్ టౌన్ రోడ్డు** : సుమారు 10,000 మంది భక్తులు టౌన్ కొత్త రోడ్ నుండి ప్రారంభం అయ్యి చౌట్రీ చేరుకుంటారు.రథయాత్ర కొనసాగినప్పుడు జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వైపు వచ్చే వాహనాలన్నీ చౌట్రీ వద్ద కుడివైపుకు తిరిగి డాల్ఫిన్ జంక్షన్, ఆర్కే జంక్షన్, చిలకల జంక్షన్, గోపాల్ ఆటో జంక్షన్ మీదుగా పాత పోస్ట్ ఆఫీస్ చేరుకొనవలెను.

కలెక్టర్ ఆఫీస్, జిల్లాపరిషిత్ , ఆర్. కే బీచ్ నుండి గాజువాక వైపు (99 )వెళ్లే బస్సులు వాచ్ హౌస్ జంక్షన్,జగదాంబ జంక్షన్, చిత్రాలయ రోడ్, లీలామహల్ జంక్షన్, డాల్ఫిన్ జంక్షన్ మీదిగా వెళ్లవలెనని పోలీసుల సూచించారు

**ఇస్కాన్ వైజాగ్ :** సుమారు 5000 మంది భక్తులు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ బొమ్మ వద్దకు చేరుకొని అక్కడ నుండి ఎల్ఐసి బిల్డింగ్, అంబేద్కర్ సర్కిల్, డాబా గార్డెన్, జగదాంబ జంక్షన్, సెవెన్ హిల్స్, పటేల్ జంక్షన్ మీదుగా గురజాడ కళాక్షేత్రంనకు చేరుకుంటారు రథయాత్ర కొనసాగినప్పుడు ఆర్.టి. సి కాంప్లెక్స్ నుండి పూర్ణ మార్కెట్ పోవు బస్సులును ట్రాఫిక్ అంతరాయం కలగకుండా గొల్లలపాలెం జంక్షన్,అంబెడ్కర్ జంక్షన్, అల్లిపురం , హరిత జంక్షన్ , కులాసా బార్ , బౌడార రోడ్, ఆర్కే జంక్షన్, చిలకల జంక్షన్, గోపాల్ ఆటో జంక్షన్ మీదుగా పాత పోస్ట్ ఆఫీస్ చేరుకొనవలెననీ పోలీసులు సూచించారు



**జగదాంబ జంక్షన్:** సుమారు 3000 మంది భక్తులు జగదాంబ జంక్షన్ నుండి బయలుదేరి డాబా గార్డెన్ మీదుగా అంబేద్కర్ సర్కిల్, ఎల్ఐసి బిల్డింగ్, గుడివాడ గురునాధరావు విగ్రహం జంక్షన్ మీదుగా జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ బొమ్మ జంక్షన్కు చేరుకుంటారు. ఆర్.టి. సి కాంప్లెక్స్ నుండి కలెక్టర్ ఆఫీస్ , జిల్లాపరిషిత్, ఆర్.కే బీచ్ కు పోవు బస్సులును గొల్లలపాలెం జంక్షన్, సెవెన్ హిల్స్ జంక్షన్, గ్రీన్ పార్క్,వార్త రోడ్, తెన్నేటి జంక్షన్, జగదాంబ జంక్షన్ మీదుగా వెళ్లవలెననీ పోలీసుల సూచించారు

**జగదాంబ జంక్షన్ :** సుమారు 3000 మంది భక్తులు జగదాంబ జంక్షన్ నుండి బయలుదేరి వార్తా రోడ్డు, సెవెన్ హిల్స్, పటేల్ జంక్షన్ మీదుగా గురజాడ కళా క్షేత్రం నకు చేరుకుంటారు. రథయాత్ర కొనసాగినప్పుడు జగదాంబ జంక్షన్, సెవెన్ హిల్స్ జంక్షన్ వద్ద మళ్ళింపు ఇవ్వబడుననీ పోలీసులు తెలిపారు

**కృష్ణ మందిర్ ..జిల్లా పరిషత్ :** సుమారు 3000 మంది భక్తులు బీచ్ రోడ్ల గల కాళీమాత గుడి నుండి బయలుదేరి నవాటెల్, ఎన్సిబి, కలెక్టరేట్ మీదుగా జిల్లా పరిషత్ కు దగ్గరలో గల కృష్ణ మందిర్ కి చేరుకుంటారు. ఆర్.కే బీచ్ నుండి జిల్లపరిషిత్ కు శ్రీ జగన్నాథ స్వామి రథం వచ్చు సమయము లో అవసరం మేరకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బస్సులును కలెక్టర్ ఆఫీస్ వద్దనే అపి తిరిగి వెనకకు పంపించబడుననీ పోలీసులు తెలిపారు



**దస్పల్ల హిల్స్..** దస్పల్ల హిల్స్ దగ్గర గల పూరి జగన్నాథ స్వామి ఆలయం వద్ద నుండి సుమారు 5000 మంది భక్తులు బయలుదేరి సి. ఆర్ రెడ్డి సర్కిల్, చిన్న వాల్టేరు,పార్క్ హెూటల్ జంక్షన్ మీదుగా లైసెన్స్ కాలనీ వద్దకు చేరుకుంటారు. దస్పల్ల హిల్స్ రథయాత్ర కొనసాగినప్పుడు సి ఆర్ రెడ్డి సర్కిల్ వద్ద డైవర్షన్ ఇవ్వబడుతుందన్నారు.

**ఏఎస్ రాజా కాలేజ్ రోడ్డు :** సుమారు 500 మంది భక్తులు ఏఎస్ రాజా వద్ద నుండి బయలుదేరి టిటిడి సర్కిల్, ఎంవిపి డబల్ రోడ్డు, వెంకోజీ పాలెం, క్యాన్సర్ హాస్పిటల్, వాసువాని పాలెం మీదుగా ఏఎస్ రాజా కాలేజ్ దగ్గరకు చేరుకుంటారన్నారు.

**అగనంపూడి..** సుమారు 15 వేల మంది భక్తులు ఏఎస్ టెంపుల్ శనివాడ జంక్షన్ నుండి బయలుదేరి హైవే మీదుగా అగనంపూడి గ్రామమునకు చేరుకొనును. అగనంపూడి రథయాత్ర కొనసాగినప్పుడు శివాలయం జంక్షన్ వద్ద డైవర్షన్ ఇవ్వబడుతుందన్నారు.

**స్టీల్ ప్లాంట్..** సుమారు 5000 మంది భక్తులు ఉక్కు నగరం లోపల రథయాత్ర నిర్వహిస్తారన్నారు.

**న్యూ పోర్ట్ ఏరియా ..** సుమారు 2000 మంది భక్తులు హెచ్బి కాలనీ నుండి బయలుదేరి రైతు బజార్ జంక్షన్ ప్రభుత్వ హాస్పిటల్ జంక్షన్, నేల్లిముక్కు జంక్షన్ పాత అయ్యన్నపాలెం మీదుగా పెద్ద కోరాడ, పెంటమాంబా టెంపుల్ మీదుగా మరల హెచ్ బి కాలనీ కి చేరుకుంటారు. రథయాత్రలకు , రహదారులలో ప్రయాణించే సాధారణ వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను రథయాత్ర కొనసాగే మార్గంలో పోలీస్ వారు డైవర్షన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీసులు ఇచ్చే డైవర్షన్స్ గమనించి ప్రయాణించ వలసిందిగా తెలియజేస్తున్నామన్నారు. అలాగే రథయాత్ర కొనసాగే సమయంలో సాధారణ వాహనదారులు రథయాత్ర కొనసాగే మార్గంలో కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోని పోలీసులకు సహకరించాలన్నారు.

## సబ్సిడీపై రైతులకు విత్తనాలు పంపిణీ



కసింకోట, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని ఉగ్గిన పాలెం సచివాలయం వద్ద రైతులకు సబ్సిడీపై విత్తనాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉగ్గిన రమణమూర్తి, కలగా సోమేశ్వరరావు, కలగా గోవింద, కరక సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం




నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ నుంచి బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయులను స్థానిక హై స్కూల్ ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. దీనిలో భాగంగా పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం పనిచేసిన చోడిశెట్టి సత్యనారాయణ, గణిత ఉపాధ్యాయుడు కె చిన్నారావు, హిందీ ఉపాధ్యాయురాలు ఏ శ్రీదేవిలను స్థానిక గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమక్షంలో పాఠశాలల పనివేళల అనంతరం బుధవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్.జయశ్రీ మాట్లాడుతూ చిత్త శుద్ధితో విధులు నిర్వహించిన వారికి ప్రజల మన్ననలు ఎప్పుడూ ఉంటాయని ఆమె అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అంకితభావంతో పనిచేస్తేమంచి విద్యార్థుల తల్లిదండ్రుల హృదయాలలో స్థానం ఉంటుందని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలను చిరు జ్ఞాపికతో దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్‌వివిఎస్ ఆచార్యులు, ఎస్ పాల్గుణరావు, ఏ.వి.ఎల్.ఎన్.కుమారి, వి.పద్మావతి, రమేష్‌బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారికి బదిలీ పొందిన ఉపాధ్యాయులతో గల అనుభవాలను తెలియజేశారు.

## దేశ చరిత్రలో ఆ చీకటి రోజులకి నేటికీ 50 సంవత్సరాలు

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



భారత ప్రభుత్వం 1975 జూన్ 2 తేదీన విధించినటువంటి ఎమర్జెన్సీ గుర్తు చేసుకుంటూ నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంవిధాన హత్య దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ ఆర్టికల్ 352 రద్దు, మీసా చట్ట ప్రభావం వల్ల ఆనాటి ప్రజలు ఎదుర్కొన్నటువంటి తీవ్రమైన ఇబ్బందులు గురించి విద్యార్థులకు తెలియజేసి, అటువంటి చీకటి రోజులు మళ్లీ పునరావృత్తం కాకూడదని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శివయ్య ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ జాన్ కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా కాండ్రకోట నూకలమ్మ పండుగ

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం శివారు పాటిమీద కాండ్రకోట నూకాలమ్మ పండగ బుధవారం ఘనంగా వందలాదిమంది భక్తులు నిర్వహించారు. అమ్మవారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. ఆయనతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలతోపాటు రావి చిన్ని, రోకల్లో శ్రీను, గొర్ల గోవిందు తదితరులు దర్శించుకున్నారు.

## ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో 434వ ర్యాంకు సాధించిన శ్రీ ప్రకాష్ జూనియర్ కాలేజ్ విద్యార్థి

పాయకరావుపేట, జూన్ 25, ప్రభాతవార్త



నేడు ప్రకటించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫలితాల్లో తమ విద్యార్థి జి సాయి అనీష్ ఆల్ ఇండియా లెవెల్‌లో 434వ ర్యాంకు సాధించాడని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయప్రకాష్ తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐఐటి, జేఈఈతో పాటుగా అన్ని పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వడం ద్వారా ఈ ర్యాంకు సాధించాడని కళాశాల ప్రిన్సిపల్ వి.వి.ఎస్.ఎస్ భానుమూర్తి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి కే.నరసింహారావు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు అభినందించారు.

## నష్టపరిహారం చెల్లించండి: ఆర్డీవోకు వినతి.!



నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి సాగర మత్స్యకార సహకార సొసైటీకి చెందిన భూములను ప్రభుత్వం వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో భాగంగా బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు కొరకు సేకరిస్తున్న మత్స్యకారుల సొసైటీ భూములకు నష్టపరహారం చెల్లించాలని బుధవారం నర్సీపట్నం వెళ్లి నర్సీపట్నం ఆర్డీవో వివి రమణకి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన ఆర్డీవో మత్స్యకారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## హోంమంత్రి అనిత చొరవతో తీరిన డిగ్రీ కళాశాల సమస్య!



నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తరగతి గదుల కొరత కారణంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థులు సమస్యలు తెలుసుకున్న రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత స్పందించారు. ఈ సమస్యను వెనువెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడమే కాకుండా సత్వరమే సమస్యను పరిష్కారం చేసి విద్యార్థులకు తీపి కబురు అందించారు. స్థానిక నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రతిరోజు మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 5:30గం వరకు డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ వారి ద్వారా అనుమతులు మంజూరు చేయించారు. అదేవిధంగా డిగ్రీ కళాశాలకు తొందరలోనే సొంత భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హోం మంత్రి అనితకి, ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.శివయ్య, విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బంగారు తాడును దొంగలించిన నిందితుడు అరెస్ట్

### అనకాపల్లి డి.ఎస్.పి ఎం. శ్రావణి



కసింకోట, జూన్ 25, ప్రభాతవార్త

కసింకోట మండలంలోని అచ్చర్ల గ్రామంలో మహిళ నుండి బంగారు తాడును అపహరించిన నిందితుడు ను బుధవారం అరెస్టు చేసినట్లు అనకాపల్లి డిఎస్పి ఎం శ్రావణి విలేకరుల సమావేశంలో తెలిపారు. డీఎస్పీ శ్రావణి తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మండలంలోని అచ్చర్ల గ్రామంలో ఇంటి ముందు గడ్డి కోస్తున్న మహిళ మెడలో బంగారు తాడును సీలం కార్తీక్ అనే యువకుడు గుర్తించి రాజాంకు దారి ఎటు అని అడిగినట్టు నటించి, కార్తీక్ తెచ్చుకున్న బైక్ను స్టార్ట్ చేసి మహిళను కొట్టి,మెడలో ఉన్న తాడును అపహరించుకొని పరారయ్యాడని తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. సిఐ స్వామి నాయుడు పర్యవేక్షణలో ఎస్సైలు కే.లక్ష్మణరావు, ఎం.మనోజ్ కుమార్, కానిస్టేబుళ్లు గోపి, మహేష్, శ్రీనివాస్, మూర్తిలు సాంకేతిక పరిజ్ఞానం, సీసీ ఫుటేజీల ఆధారంగా బుధవారం మండలంలోని బయ్యవరం వద్ద నిందితుడు శీలం కార్తీక్ను అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. అరెస్టే నా శీలం కార్తీక్ పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన వాడిగా గుర్తించమన్నారు. ఇతడు బెట్టింగ్లకు బానిసై డబ్బు కోసం దొంగతనాలు ప్రారంభించాడని విచారణలో ఒప్పుకున్నాడని చెప్పారు. దొంగలించిన బంగారు తాడును విశాఖపట్నంలో అమ్మేందుకు నిందితుడు వెళుతుండగా బయ్యవరం వద్ద నిగా ఉంచి కసింకోట పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడు శీలం కార్తీక్ వద్ద నుండి ఒక బైకు, పుస్తెలతాడు, ఐఫోన్ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ శ్రావణి తెలిపారు. ఈ కేసును అతి తక్కువ సమయంలో చేదించిన సిఐ స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్, పోలీసు సిబ్బందిని డిఎస్పి శ్రావణి అభినందించారు. గ్రామాలలో అనుమానస్పదంగా కొత్తవారు ఎవరు కనిపించిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు డిఎస్పి శ్రావణి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు కె. లక్ష్మణరావు, ఎం. మనోజ్ కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## జనవానికి విశేష స్పందన

### వర్షం సైతం లెక్కచేయకుండా తమ సమస్యలపై వచ్చిన ప్రజలు



ఎలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త

పట్టణంలో జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే నియోజకవర్గం స్థాయి జనవాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో మండల అభివృద్ధి అధికారి కొండలరావు అర్జీలను స్వీకరించారు. వర్షం ని కూడా లెక్కచేయకుండా అర్జీదారులు అధిక సంఖ్యలో పాల్గొన్న విశేషం. ఈ కార్యక్రమంలో చందర్రావు, వైస్ ఎంపీపీ రాజాన శేషు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, లాలం సోమనాయుడు, ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో సుపరిపాలన ఒక కొత్త అధ్యయనం: 'బోడపాటి'

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



దేశ చరిత్రలో కూటమి ప్రభుత్వం అందించిన సూపర్ పరిపాలన కొత్త అధ్యయనం అంటూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్ అన్నారు. విజయవాడలో జరిగిన సూపరి పరిపాలన విషయంలో జరిగిన కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి, రాష్ట్ర విద్యా మంత్రి లోకేష్, రాష్ట్ర హోమ్ వంగలపూడి అనిత, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ లకు బోడపాటి కృతజ్ఞతలు తెలిపారు. ఇది రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన చరిత్ర అని అన్నారు.

## జనవాని కార్యక్రమంలో పాల్గొన్న అర్జీదారులతో మాట్లాడిన సుందరపు సతీష్ కుమార్



ఎలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే నియోజకవర్గ స్థాయి జనవాని కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జనసేన వ్యవహారాలు ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనవాని కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన అర్జీదారులతో ఏ ఏ సమస్యలపై వచ్చారన్నదానిపై వారితో మాట్లాడారు. వీలైనంత త్వరలో మీ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, లాలం సోమనాయుడు, కర్రి ఝాన్సీ, గంధం శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించండి

### జనవాని కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన అనపర్తి రాజు

ఎలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త




పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ జనవాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి బుధవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో మండలం రేగు పాలెం గ్రామానికి చెందిన అనపర్తి రాజు గ్రామంలోని జడ్పీ హైస్కూల్, ఎంపీ యూపీ స్కూల్, అంగన్వాడి ఒకే ప్రదేశంలో నిర్వహిస్తున్నారని ప్రహరీ గోడ లేకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతమంతా చెట్లు, తుప్పలు, ఎక్కువగా ఉండడం చేత పాములు, విష జంతువులు స్కూలులోకి ప్రవేశించడం వలన విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళన గురవుతున్నారని, వెంటనే ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగకముందే సదురు స్కూలు మొత్తం ప్రహరీ గోడ ఏర్పాటు చేయవలసిందిగా జనవాని కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ప్రధానంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు ప్రాణ రక్షణ కల్పించవలసిందిగా కోరారు. జనవరి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కొండలరావుకు ఫిర్యాదు చేశారు.

## రామారాయుడుపాలెం, పురుషోత్తపురం పొలం పిలుస్తుంది కార్యక్రమం..

ఎలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త




మండలంలోని రామారాయుడుపాలెం, పురుషోత్తపురం గ్రామంలో వ్యవసాయ శాఖ నిర్వహించే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఈ సంవత్సరం చిరుధాన్యాలు సాగు వైపు మొగ్గు చూపడం మంచి పరిణామం అని రామారాయుడుపాలెం గ్రామంలో తోట గణేష్ 11 ఎకరముల గంటి పంట వేయడం జరిగింది అని దీని వలన పంట మార్పిడి జరగడం వలన తెగుళ్లు, పురుగుల బెడద తగ్గడమే కాకుండా మానవాళికి ఆరోగ్య దృశ్య అన్ని రకముల పోషకాలు అందుతాయి అని తద్వారా డయాబెటిక్ అనే దీర్ఘ కాలిక వ్యాధులు రాకుండా ఉండడం, పూర్వీకుల వ్యవసాయ పద్ధతులు రావడం, గత రబీలో చోడి సాగు కూడా వేయడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి పి.మోహన్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సుగంధి రైతులు తోట గణేష్, చిరంజీవి మణి పాల్గొన్నారు.

## నారా లోకేష్ దృష్టికి పలు సమస్యలు .!

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్ విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సమయంలో ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు.

## ముఖ్యమంత్రి దృష్టికి ఎలమంచిలి నియోజకవర్గ సమస్యలు : ప్రగడ



ఎలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు, ప్రగడ తులసిరావు అమరావతి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ సమస్యలను, స్థానిక ఎస్సీ జడ్ గల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు.

## రేషన్ డిపోలు నిర్వహణలో డీలర్లు పూర్తి బాధ్యత వహించాలి

మాకవరపాలెం, జూన్ 25, ప్రభాతవార్త



రేషన్ సరుకులు పంపిణీలో డీలర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని నిబంధనకు లోబడి బాధ్యతగా వ్యవహరించాలని తహసిల్దార్ బి.వెంకటరమణ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మండల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి నిబంధనలకు లోబడి ప్రతి డీలరు పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెల 26వ తేదీ నుంచి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మరి ముఖ్యంగా దివ్యాంగులు,వృద్ధులు ఇళ్లకు నేరుగా సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. నాలుగు రోజులపాటు వికలాంగులు, 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు డీలర్ బాధ్యత తీసుకొని సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి ఈశ్వరరావు మాట్లాడుతూ సాధారణ నిత్యవసర సరుకుల పంపిణీకి ఎటువంటి ఆటంకం కరగకూడదని ఉద్దేశంతో ముందుగానే రేషన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దివ్యాంగులు (వికలాంగులు) వయోవృద్ధులకు నేరుగా వారి ఇంటికి సరుకులు అందజేయాలని డీలర్లకు తెలియజేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డీలర్లు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి డీలర్ షాప్ పరిధిలోని వికలాంగులు వయోవృద్ధుల జాబితాను అందజేయడం జరిగిందని, మీకు ఇచ్చిన సమయంలో సరుకులు తప్పనిసరిగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నూకరాజు మండలంలోని అందరు డీలర్లు పాల్గొన్నారు.

## యోగాంధ్ర విజయవంతానికి యోగా గురువుల కృషి అభినందనీయం

### అగనంపూడి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పి.గోపాలకృష్ణ

అగనంపూడి, జూన్ 25, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి బీసీ కాలనీ ఓంశాంతి భవన్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖ నగరంలో జరిగిన యోగా కార్యక్రమాలకు అగనంపూడి నుండి యోగా శిక్షణ ఇచ్చిన ఓం శాంతి యోగా గురువులు బి కే రామకోటి ని బి కే రాముని ముఖ్య అతిథి అగనంపూడి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డా.పి.గోపాలకృష్ణ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తు యోగా ఆంధ్రాలో నెలరోజులపాటు స్థానిక ఆసుపత్రి, కాలేజీ, పాఠశాలలో, ఫార్మా కంపెనీలో పాల్గొని నిరంతరము యోగా శిక్షణ ఇచ్చిన ఓంశాంతి యోగా గురువులను స్థానిక ప్రజా సంఘాలు సత్కరించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో భాగంగా యోగ అభ్యసించడం ద్వారా జీవితకాలములో ఆరోగ్యంగా జీవించవచ్చునని సమాజంలో నలుగురిని కలుపుకుపోయే మనస్తత్వం, శాంతి గుణము అలవడుతుందని కావున ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట యోగ అభ్యసించి ఆరోగ్య సమాజాన్ని నిర్మాణం చేయడానికి ముందుకు రావాలని కోరారు. యోగా గురువు బికే రామకోటి మాట్లాడుతూ విశాఖలో యోగా దినోత్సవం చాలా ప్రతిష్టాకరంగా జరిగిందని యోగాకు ఎంతో ఉత్సాహంతో ప్రజలందరూ భాగస్వామి అయ్యారని యోగాలో రెండు గిన్నిస్ అవార్డుసు నమోదు చేసుకున్నామని అన్నారు. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పినమడక ప్రధాన ఉపాధ్యాయులు పి బ్రహ్మానందం, అగనంపూడి జూనియర్ అగనంపూడి జూనియర్ కళాశాల లెక్చరర్ జే సూర్య శంకరరావు, ప్రారణి ఆఫ్ అసోసియేషన్ సోషల్ సర్వీస్ కార్యదర్శి బి శ్రీనివాసరావు వికాస్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి కేజే నాయుడు మహాత్మా గాంధీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిత్త రామారావు 85 వ వార్డు టిడిపి నాయకులు బండారు చందు రమేష్, పూడి సత్యరావు, గంతకోరు సత్యవతి, దివ్య జ్యోతి భవన్ ప్రతినిధులు కోట్ని నరసింహమూర్తి ,కొలిపాక ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వాహనం వెళ్తే ఒక గంట పాటు దుర్గంధమే..



ఎలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపాలిటీ వారి చెత్త వాహనం వెళ్తే ఒక గంట పాటు తీవ్ర దుర్గంధం రావడంతో ప్రధాన రోడ్డుపై ఉన్న దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం, బుధవారం పట్టణంలో గల చేపల మార్కెట్ నుండి మున్సిపాలిటీ చెత్త వాహనంలోనే వ్యర్థాలను తీసుకువెళ్తారు దీని వలన తీవ్రదుర్గంధం వెదజల్లుతుందని తీసుకెళ్లే సమయములో చేపల మార్కెట్ వద్ద పూర్తిస్థాయిలో బ్లీచింగ్ వెయ్య నందు వల్లే ఈ సమస్య వస్తుందని, వెంటనే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చెత్తను తరలించే సమయంలో చెత్త వాహనానికి నెట్ కూడా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. తక్షణం మున్సిపల్ అధికారులు స్పందించి చెత్త తరలించే సమయంలో ట్రాక్టర్కు నెట్టును కూడా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## విత్తన శుద్ధితో - పంటలో తెగుళ్లు నివారణ

మాకవరపాలెం, జూన్ 25, ప్రభాతవార్త



రైతులు వరి విత్తనాలు వేసే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలని, తద్వారా తెగులు నివారణ సాధ్యమని మండల వ్యవసాయ అధికారి డి.అప్పారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని తూటిపాల, బూరుగు పాలెం గ్రామాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రైతు సదస్సులో వ్యవసాయ అధికారి పలు సూచనలు అందజేశారు. మరి ముఖ్యంగా వరి విత్తనాలు వేసే ముందు సూడో మానాస్ ఫ్లోర్ సైన్స్ అనే మందుతో విత్తన శుద్ధి చేసి నారుమడులలో వేయాలన్నారు. మందును కేజీ విత్తనాలకు 8 గ్రాములు చొప్పున కలిపి శుద్ధి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు అందిస్తున్న సలహాలు సూచనలను రైతులు పాటించి తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విత్తన మొలక పరీక్షలు, ప్రకృతి వ్యవసాయ వలన కలిగే లాభాలు వివరిస్తూ వరిలో వచ్చే కొత్త రకాల విత్తనాలను రైతులకు వివరించారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులపై వ్యవసాయ అధికారి రైతులతో చర్చించారు. కార్యక్రమంలో తూటిపాల బూరుగుపాలెం గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు రైతులు, రైతు సేవా కేంద్రం ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు



చోడవరం, జూన్ 25, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాల నిర్మూలనపై బుధవారం చోడ వరం ఎంజెపి బాలికల వసతి గృహంలో అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనర్థాలు నష్టాలు అనారోగ్య పరిస్థితులు గురించి భూమిరెడ్డి కృష్ణవేణి వివరించారు. మాదిగ ద్రవ్యాలు సేవించే వారిని ప్రోత్సహించవద్దని అలాంటి వాటికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వంటాకు ఈశ్వరమ్మ, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీపురం పాఠశాల నుంచి ట్రిబుల్ ఐటీకి నలుగురు విద్యార్థులు

చోడవరం, జూన్ 25, ప్రభాతవార్త



చోడవరం మండలం లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా రంగంలో దూసుకువెళ్తూ మంచి ఫలితాలను సాధిస్తుంది. ప్రతియేటా ట్రిబుల్ ఐటీ సీట్లు సాధిస్తున్న ఈ పాఠశాల ఈ ఏడాది కూడా నలుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఈ మేరకు లక్ష్మీపురం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.యేసుదాసు బుధవారం ఎంపికైన వారిలోజనపరెడ్డి హేమలత (నూజివీడు) జొన్నాడ యశ్వశ్రీ నూజివీడు, వీరమల్ల గుణ శ్రీ కీర్తి శ్రీకాకుళం, పాతాలం హర్ష వర్ధన్ శ్రీకాకుళంకి సీట్లు సాదించారనీ తెలిపారు. సందర్భంగా పూర్వపు ప్రధానోపాధ్యాయులు ఏవి జగన్నాదరావు, సర్పంచ్ సిరుసోల్ల విజయ కమల గంగా భవాని గణపతి నాయుడు, కమిటీ చైర్మన్ బి.నర్సింగరావు మాజీ సర్పంచ్ సిరిసొల్ల సత్యారావు విద్యార్థులను అభినందించారు.

## లక్కవరంలో నేత్ర వైద్య శిబిరం విజయవంతం



చోడవరం, జూన్ 25, ప్రభాతవార్త

చోడవరం మండలం లక్కవరం తులసి కల్యాణమండపంలో జరిగిన బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. అనకాపల్లి జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సౌజన్యతో, ఐ విజన్ కంటి పరిక్షా కేంద్రం చోడవరం లక్కవరం గ్రామ పెద్దలు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిభిరం లో 136 మంది నేత్ర రోగులను పరీక్షలు చేయగా వారిలో48 మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసి విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలివారికి మందులు అందజేశారు. అలాగే కంటి నరాలు చికిత్స కోసం ఒకరిని, కంటి పై పొర చికిత్స కోసం ఐదుగురిని, కంటి నీటి కాసుల చికిత్స కోసం ఒకరిని కంటి రెప్పల చికిత్స కోసం ఒకరిని, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం ఒకరిని తరలించమన్నారు. వీరికి ప్రత్యేకంగా స్పెషల్లిస్టులు చే ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కవరం గ్రామ పెద్దలు, శ్రీ పారుపల్లి ఉమా మహేశ్వరరావు ,శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ దుర్గా భవాని, శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం అరుణ్ కుమార్,నర్సింగ్ స్టాఫ్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## నష ముక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మండల ప్రత్యేక అధికారిని సుభాషిణి

కసింకోట, జూన్ 25, ప్రభాతవార్త



నస ముక్తి కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని కసింకోట మండలం ప్రత్యేక అధికారిని సుభాషిని తెలిపారు. ఎంపీడీవో వి.వి రవికుమార్ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుభాషిని మాట్లాడుతూ గురువారం సాయంత్రం నాలుగున్నర గంటల నుండి, ఐదున్నర గంటల వరకు నీ ఇస్ వర్గ స్థాయిలో నషా ముక్తి ర్యాలీ నిర్వహించుటకు అందరూ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, మండల విద్యాశాఖ అధికారులు కేవీ సురేష్, కెఎస్ఎన్ మూర్తి, ఎస్సై కె.లక్ష్మీనారాయణ, తహశీల్దార్ జి.సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తీర్మానం లేకుండా అక్రమంగా చెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి : విద్యాకమిటీ సభ్యులు



డుంబ్రిగుడ రూరల్, జూన్ 25, ప్రభాతవార్త

మండలం సాగర పంచాయతీ కీల్లోగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, టి.సూర్యనారాయణ వైజ్ చైర్మన్, కె.అప్పాల నాయుడు బుధవారం మాట్లాడుతూ కీల్లోగుడ ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రాణాంగంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్న నీలగిరి, సిల్వర్ చెట్లు అక్రమంగా తొలగించడంపై పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రాస్తులు తీవ్రంగా ఖండించడం జరిగింది. విద్యా కమిటీ తీర్మానం లేకుండా గ్రామసభ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ అనుమతులు ఉన్నా యాన్ని ఏకపక్షంగా చెట్లు తొలగించడం చాలాదారుణం, తీర్మాణం చేయకుండా చెట్లు తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తొలగించిన చెట్లకు నష్టపరిహారం చెల్లించాలని పాఠశాల విద్యాకమిటీ సభ్యులు డిమాండ్ చేయడం జరిగింది. విద్య కమిటీ సభ్యులు కొర్ర గౌరమ్మ, కిల్లో సుశీల, కొర్లో, మొత్తి, మజ్జి, ఝాన్సీరాణి, కొర్ర పరశురాం, బురిడీమోహన్ రావు, వంతలసద్దు, కిల్లో, బుద్ధు సభ్యులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాల వసతి గృహం-1ను సందర్శించిన కూటమి నాయకులు

### పాఠశాల వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి -విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి -పాఠశాల వసతి గృహ నిర్వాహకులకు పలు సూచనలు చేసిన మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)

ముంచంగిపుట్టు, జూన్ 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల జీటీ.డబ్ల్యూ.ఎ బాలికల పాఠశాల వసతీగృహాన్ని ముంచంగిపుట్టు మండల కూటమి నాయకులు బుధవారం సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాల వసతి గృహ పరిసరాలతో పాటు విద్యార్థినుల తరగతిగదులు, వసతి గదులను వారు పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో.సన్యాసమ్మ మాట్లాడుతూ బాలికల పాఠశాల వసతి గృహంలో పలు సమస్యలు ఉన్నాయంటూ కొంతమంది విద్యార్థినుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వసతీ గృహలను సందర్శించడం జరుగుతుందని ఆమె అన్నారు. పాఠశాల వసతీ గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవలసిన బాధ్యత వసతి గృహ నిర్వాహకులపై ఉందని, వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత హెచ్.ఎం.లపైన కూడా ఉందని ఆమె అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విద్యార్థినిలు ఎటువంటి అనారోగ్య సమస్యలకు గురి కాకుండా చూసుకోవలసిన బాధ్యత కూడా పాఠశాల యాజమాన్యం పై ఉందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కనుక పిల్లల ఆరోగ్యం పట్ల సంబంధిత హెచ్ఎం, వసతీ గృహ నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థినిలకు ఎప్పటికప్పుడు కాచి చల్లార్చిన నీలుతో పాటు అప్పుడే వండిన వేడిగా ఉన్న ఆహార పదార్థాలను మాత్రమే ఇవ్వాలని అలా కాకుండా నిల్వ ఉన్న ఆహార పదార్థాలు ఇవ్వడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆమె అన్నారు. అదేవిధంగా విద్యార్థులు కూడా వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సమస్య ఉన్న సంబంధిత ఉపాధ్యాయులకు వెంటనే తెలియచేయాలని ఆమె విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సన్యాసమ్మతో పాటు జనసేన పార్టీ మండల అధ్యక్షులు రెయ్యల శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి.సతీష్ కుమార్, లక్ష్మణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్లపోదోర్ జిపిఎస్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుడి పోస్టును వెంటనే భర్తీ చేయాలి

### నిర్మాణ దశలో ఆగిపోయిన నాడు-నేడు భవనాన్ని పూర్తి చేయాలి -ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కర్లపోదోర్ గ్రామంలో పాఠశాల వద్ద నిరసన

ముంచంగిపుట్టు, జూన్ 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ, జీపీఎస్ కార్లపోదోర్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుడు పోస్టుని ప్రభుత్వం వెంటనే భర్తీ చెయ్యాలని, నిర్మాణ దశలో నిలిచిపోయినలో నాడు నేడు భవనాన్ని వెంటనే పూర్తి చేయాలనీ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లి తండ్రులతో బుధవారం కర్ల పోదోర్ గ్రామంలో పాఠశాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సర్పంచ్ కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ జీపీఎస్ కార్లపోదోర్ పాఠశాలలో 26 మంది పివిటిజి విద్యార్థులు విద్య అభ్యస్తున్నారని, ఇది వరకు విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు బదిలీపై వేరే పాఠశాలలో వెళ్ళడంతో పాఠశాల పున ప్రారంభం నుండి 13 రోజులు పూర్తి అవుతున్న మూతబడి ఉండడంతో విద్యార్థులు ఉదయం 8 గంటలకు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడు కోసం ఎదురు చూస్తూ నిరాశతో ఇంటికి వెళుతున్నారని తెలిపారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్, విద్య శాఖ ఉన్నత అధికారులు స్పందించకపోవడం దారుణం అన్నారు. ఆదివాసీ విద్యార్థుల పై ఇదేనా మీ కూటమి ప్రభుత్వం ప్రేమ అని ఆయన విమర్శించారు.,విద్య రంగం ఈ పరిస్థితికి రావడానికి గత వైసీపీ ప్రభుత్వం కూడా కారణమని గత ఐదు సం: పాటు ఒక ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయలేదని అందుచేత అనేక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక మూతపడ్డాయన్నారు. దానితో విద్యార్థులు డ్రాప్ ఔట్ అవుతున్నారని,ప్రమాదకరమైన రొయ్యల చెరువులో, కంపెనీలో పనికి వలస పోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుడు వెంటనే భర్తీ చేయాలని, నిర్మాణంలో ఆగిపోయిన నాడు నేడు పాఠశాల భవనం పూర్తి చేయాలని లేదంటే తల్లి తండ్రులతో మండల విద్య శాఖ కార్యాలయం ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు వి.నీలకంఠం, కె.గోపాల్, కామరాజు, శ్రీను, రాజు, లైకోన్, రాంబాబు, కోమటి, కృష్ణ, రాజేంద్ర, జాగ్రత్రయ్ పాల్గొన్నారు.

## అమినాబాద్‌లో గంగమ్మ జాతర



రాజవొమ్మంగి, జూన్ 25, ప్రభాతవార్త

అమినాబాద్ గ్రామంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న గంగమ్మ జాతర బుధవారంతో ముగిసింది. మూడు రోజులు పాటు గ్రామంలో గల ఆలయం వద్ద అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, దీప, దూప, నైవేద్యాలతో గ్రామస్తులు ఐక్యంగా పూజలను చేశారు. కోలాట, నందరాటలను వేశారు. అమ్మవారికి ప్రతీ రూపంగా బావించే గరగలతో ఊరేగింపు సాగింది. గొరవలు (గిరి జనుల పెద్ద) పర్యవేక్షణలో పూజలు చేశారు. బుధవారం ఊరేగింపు అనంతరం గ్రామస్తులు గ్రామ ప్రారంభంలో గంగాదేవి కాలువ వద్ద గల ఆలయానికి చేరుకొని అక్కడ పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. పంటలు సుభిక్షంగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, ఉద్దగిరి రాంబాబు, కొప్పు రామకృష్ణ, ముంగారి నాని సురేష్, గిద్దల ఆనందరావు, కొప్పిశెట్టి రాంబాబు, కొప్పిశెట్టి నాగసూర్యం, కొప్పు శాంతిరాజు, కేశబోయిన కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లోకి పిఎం జన్మాన్ నిధులు


### హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబు వెల్లడి

కొయ్యూరు, జూన్ 25, ప్రభాతవార్త



పీవీటీజీ గ్రామాల్లో బియ్యం జన్మాన్ పథకంలో చేపట్టిన హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించి మరో రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేయనున్నట్టు హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పివీటీజీ గ్రామాల్లో 938మంది లబ్ధిదారులకు హౌసింగ్ శాఖ కింద పక్కా ఇల్లు మంజూరు చేయగా, వారిలో 521 మంది నిర్మాణాలను గావిస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ నిర్మాణాలకు సంబంధించి నిబంధనల ప్రకారం పక్కా ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు మండలంలో రూ.46 లక్షల నిధులు మంజూరైనట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ మండల ఏఐ గోవింద్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన డిపిఆర్ఓ



పాడేరు,జూన్25, ప్రభాతవార్త

సమాచార పౌర సంబంధాల శాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు)లో జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కె బాల మాన్ సింగ్ బుధవారం జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా తన ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, అక్రిడిటేషన్ల వ్యవహారాలు, ఇతర అంశాల్లో అనుసరించాల్సిన విధానాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమన్వయంతో వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో పని చేసుకోవాలని సూచించారు.

## కల్లేరు గ్రామాన్ని పోలవరం 41.15 కాంటూరులో కలపాలని పిఓకు వినతి

### ముంపు సమస్యను పరిశీలించిన పిఓ

చింతూరు, జూన్ 25, ప్రభాతవార్త

కల్లేరు గ్రామాన్ని పోలవరం 41.15 కాంటూరులో కలపాలని కోరుతూ కల్లేరు గ్రామస్తులు బుధవారం చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భ్రతుకు వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం ఐటిడిఏ నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టం లో కల్లేరు ప్రజలు ప్రాజెక్ట్ అధికారితో తమ గ్రామాన్ని కూడా 41.15 కాంటూరు నందు చేర్చాలని అభ్యర్థించినారు. అభ్యర్థను స్వీకరించిన ప్రాజెక్టు అధికారి మధ్యాహ్నం 3 గంటలకు కల్లేరు గ్రామానికి వెళ్లి గ్రామ ప్రజలతో కలిసి సీలేరు మరియు శబరి సంగమం వద్దకు వెళ్లి గోదావరి - శబరి వరదల వలన ముంపుకు గురి అవుతున్న కల్లేరు గ్రామము ను పరిశీలించారు. ప్రతి సంవత్సరము గోదావరి వరదకు తమ గ్రామం ముంపుకు గురి కావటం జరుగుతుంది అని గ్రామ ప్రజలు ప్రాజెక్టు అధికారికి వివరించారు. గ్రామంలో మొత్తం 268 కుటుంబాలు నివాసం ఉన్నారు అని, ప్రతి ఏటా గోదావరి వరదకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాము అని వీలు అయినంత త్వరగా 41.15 కాంటూరులో చేర్చి తమకు పునరావాసం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వచ్చేలా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు పిఓను కోరారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి కల్లేరు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో లిడార్ సర్వే కోసం జిల్లా కలెక్టరు వారికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అదే విధంగా మిగిలిన మూడు మండలలలో కూడా ముంపుకు గురి అయి 41.15 కాంటూరులో చేర్చాని గ్రామాలు కూడా ఉన్నాయని, ఆ గ్రామాల్లో కూడా లిడార్ సర్వే చేసే విధముగా ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ వారికి పంపించడం జరుగుతుంది అని తెలిపారు. ఇటువంటి గ్రామల్లో లిడార్ సర్వే కోసం తన వంతు కృషి చేస్తానని అని ప్రాజెక్టు అధికారి తెలిపారు .అదేవిధంగా కల్లేరు గ్రామంకు గోదావరి వరదకు కావలిసిన కనీస సదుపాయాలు కోసం గ్రామం తరుపున ఒక దరఖాస్తు రాసి ఐటిడిఏ చింతూరు వారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, చిరంజీవి తహసిల్దార్, చింతూరు, రామకృష్ణ ఎంపిడిఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రముఖ వైద్యులు దుద్దుకూరి వెంకయ్య మృతి



కూనవరం, జూన్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కూనవరంలో సుదీర్ఘ కాలంగా వైద్య వృత్తిలో కొనసాగుతున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ దుద్దుకూరి వెంకయ్య (77)గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. భద్రాచలంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గత 50 ఏళ్లుగా ఏజెన్సీ ప్రజలకు విశ్రుత సేవలందిస్తూ ఎందరినో ప్రాణాపాయం నుండి కాపాడారు. కూనవరం, వీఆర్పూరం, చింతూరు, ఏలేరుపాడు, కుకునూరు, తదితర ప్రాంతాల ప్రజల రోగులకు విస్తృత సేవలు అందించారు. గత రెండు పర్యాయాలు ప్రభుత్వ ఆసుపత్రికి అడ్వయిజరి కమిటీ సభ్యులుగా పనిచేసారు. ఆయన భౌతిక కాయానికి గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన మృతి పట్ల అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

## రంగురాళ్ల తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు

### చింతపల్లి అటవీశాఖ రేంజ్ అధికారి అప్పారావు



చింతపల్లి, జూన్ 25 ప్రభాతవార్త

చింతపల్లి మండలంలోని చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని సత్యవరం-గురుగూడెం గ్రామాల అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని కొంతమంది రంగురాళ్ల వ్యాపారులు, స్థానిక గ్రామస్తులను ప్రోత్సహించి అక్రమ తవ్వకాలు చేపడుతున్నట్టు సమాచారం అందిందని చింతపల్లి అటవీశాఖ రేంజ్ అధికారి బొజ్జ అప్పారావు తెలిపారు. ఈ నేపథ్యంలో చింతపల్లి డివిజన్ అటవీశాఖ అధికారి వై.వి. నర్సింగరావు ఆదేశాల మేరకు రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు, లోతైన గోతులను గుర్తించి వాటిని మద్దతుగా ఉన్న సీసా ముక్కలతో నింపి మూసివేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేంజ్ అధికారి అప్పారావు అటవీ ప్రాంతాల్లో జరగుతున్న అక్రమ తవ్వకాలు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించినవారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తామని, వన్యప్రాణులను వేటాడితే వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధిస్తామని స్పష్టం చేశారు. అక్రమ తవ్వకాలను నియంత్రించేందుకు అటవీశాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ నుండి భూషణం, అటవీశాఖ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## 27న విద్యుత్ అంతరాయం

పాడేరు,జూన్25,ప్రభాతవార్త

ఈ నెల 27 వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరు డివిజన్ లోని 33కేవీ పెదబయల ఫీడర్ మరమ్మతులు నిమిత్తం పెదబయలు మరియు ముంచింగిపుట్టు మండలాలలో అన్ని గ్రామాలకు మరియు 33 కేవీ చింతపల్లి ఫీడర్ మరమత్తులు నిమిత్తం సప్పర్ల, దారకొండ, కొంగపాకలు, దుప్పిలివాడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఇన్చార్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.సి.హెచ్ పాత్రుడు తెలియజేసినారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన గిరిజన ప్రాంత వైద్యారోగ్య ఉద్యోగుల సంఘం

పాడేరు,జూన్25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామ రాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమితులైన స్థానికుడైన విశ్వేశ్వర నాయుడుకి గిరిజన ప్రాంత వైద్యాఆరోగ్య ఉద్యోగుల సంఘం శుభాకాంక్షలు తెలియజేసింది. యూనియన్ అధ్యక్షుడు శెట్టి నాగరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి తొలితరం వ్యక్తుల్లో వైద్యాధికారులైన డాక్టర్ విశ్వేశ్వర్ నాయుడు గిరిజన ప్రాంతంలో సొంత ప్రజలకు సేవలు అందించే మంచి అవకాశం దొరికిందని ఆ అవకాశాన్ని ప్రజలకు సంపూర్ణంగా అందించేలాగా కృషి చేస్తారన్నారు. యూనియన్ నాయకులు కే.లక్ష్మణ్‌రావు, దొర, కామేష్, గోవింద్, రమేష్, పడాల్, నాగరాజు, పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ బిఎన్ పాత్రుడు

గాజువాక,జూన్ 25,ప్రభాతవార్త



జీవీఎంసీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్గ్‌ను జీవీఎంసీ 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్డులో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులను కమిషనర్ కు వివరించారు. పెండింగ్ పనుల వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వలస వచ్చిన వారు, పేదలు ఎక్కువగా తమ వార్డులో ఉన్నారని, ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లో అనేక సమస్యలు పరిష్కరించాల్సి ఉందని చెప్పారు. మెట్ల మార్గాల పునరుద్ధరణ, కాలువలు,రోడ్ల పనుల వివరాలను ఆయనకు తెలియజేసారు. వార్డు పర్యటనకు రావాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ పాత్రుడు తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యంతో, విద్యార్థుల అడ్మిషన్లకు స్కూళ్లు చుట్టూ ప్రదర్శనలు చేస్తున్న తల్లిదండ్రులు

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధకృష్ణ

పాడేరు, జూన్ 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతం పాడేరు మండలం అదేవిధంగా ఆదివాసి ప్రాంత 11 మండలాలలో విద్యార్థుల అడ్మిషన్లకు స్కూల్లో చుట్టూ తల్లితండ్రులు తిరుగుతున్న స్కూళ్లలో తమ పిల్లలకు జ్వాయినింగ్ చేయలేక పోతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు విద్యార్థులకు పాఠశాలల్లో జాయినింగ్ చేద్దామని తల్లితండ్రులు స్కూల్లో చుట్టూ తిరుగుతున్న ఆయా సంబంధిత స్కూల్లో హెడ్మాస్టర్లు స్కూల్లో సీట్లు ఖాళీ లేవని చెప్పటంతో విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు నరకయాతన పడుతున్నారని దీనికి అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమని, వారన్నారు ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థులకు అనుకూలంగా స్కూళ్లలో సీట్లు పెంచి విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వవలసిపోయి , విద్యార్థులకు తల్లిదండ్రులకు స్కూల్లో చుట్టూ తిప్పడం భావ్యం కాదని ఇది కేవలం అధికారులు నిర్లక్ష్యంతోనే ప్రతి సంవత్సరం విద్యార్థుల తల్లితండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. తల్లితండ్రులు తమ పనులు మానుకొని స్కూల్లో విద్యార్థుల జాయినింగ్ కోసం రోజుల తరబడి స్కూలు చుట్టూ విద్యార్థుల తల్లిదండ్రులు తిరుగుతున్న కనీసం ప్రభుత్వానికి అధికారులకు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా ప్రతి స్కూల్ పాఠశాలలో మూడవ తరగతి నుండి 8వ తరగతి వరకు ప్రతి విద్యార్థిని, విద్యార్థికి స్కూల్ అడ్మిషన్లు ఇప్పించాలని, లేనిపక్షంలో తల్లిదండ్రులతో ఆందోళన చేయవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాక్ ధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దడంలో అందరి భాగస్వామ్యం : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు,జూన్25, ప్రభాతవార్త

జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని, వాక్ ధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ సూచించారు. గంజాయి సాగును జీరో స్థాయికి తీసుకు వెళ్ళడమే అందరి లక్ష్యం కావాలని స్పష్టం చేసారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలసి అంతర్జాతీ య మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం ఏర్పాట్లపై పోలీస్, వ్యవసాయ, అటవీ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య, విద్యా, ఐసిడిఎస్, డ్వామా, డి.ఆర్.డి.ఏ శాఖల అధికారులతో రేపు అనగా జూన్ 26, గురువారం గుంటూరులో ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్నారు. అందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరులో) కార్యక్రమం విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. చింతూరు, పాడేరు, రంపచోడవరం ఐటిడిఎ పరిధిలో చేపట్టానున్న కార్యక్రమం నిర్వహణపై సంబంధిత ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడి ఆరా తీశారు. అందరూ భాగస్వామ్యులు కావాలని, అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఎస్.ఎచ్.జి సభ్యులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం మే కాకుండా వీధి నాటికలు ద్వారా అవగాహనా కల్పించాలన్నారు. పోలీసు శాఖ గంజాయి ఉత్పత్తి, వినియోగం ఎక్కడ ఉందొ గుర్తించి కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. మత్తు పదార్ధాలకు వ్యసనపరలైన వారికి గుర్తించి వారిని మార్చేదిశగా కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అధికారులు వారి క్రింద స్థాయి సిబ్బందితో సమావేశాలు చేపట్టి గంజాయి వాడుక మంచిది కాదు అది అరికట్టడానికి విస్తృత ప్రచారం చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. అలాగే డ్వామా, ఐసిడిఎస్ శాఖలు అందరూ సహకరించలన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులకు ఆహ్వానించాలన్నారు. అలాగే వివిధ రంగాలలో గుర్తింపు పొందిన వారికి కుడా ఆహ్వానించాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ షేక్ సహాబాద్ అహద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి : జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు,జూన్25,ప్రభాతవార్త

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, పాఠశాల పునః ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ .యస్ . దినేష్ కుమార్ 6 నుండి 14 ఏళ్ల వయసు గల బాలలంతా నిర్బంధ ఉచిత పాఠశాల విద్య అభ్యసించాలని తెలియజేయడం జరిగింది, బడి బయట పిల్లలు అందరూ బడిలో ఉండాలని పాఠశాల విద్యాశాఖ ఈ బృహత్తరమైన కార్యక్రమ న్నీ శ్రీకారం చుట్టింది, ఈ నెల 12వ తేది నుండి జూలై 13వ తేది వరకు నెల రోజుల పాటు ఈ ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్నామని ఎన్రోల్మెంట్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్ యొక్క విధివిధానాలు జిల్లా మరియు మండల అధికారులను ముందుగా సూచనలు చేసారు. మండల కమిటీ, గ్రామ స్థాయిలో కమిటీలు ఇంటింటికీ వెళ్లి సర్వే చెయ్యవలసి ఉంటుంది, వారు చదువు యొక్క ముఖ్య ఉద్దేశ్యంని తెలియజేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ, మరియు మండల కమిటీ వారు కూడా హాజరు అవ్వడం జరుగుతుంది, ఇది కాదని బడి ఈడు పిల్లలను ఎక్కడైనా పనిలో ఉంచినట్లయితే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోబడతాయని బాల్యాన్ని హరించే హక్కు తల్లిదండ్రులకు కూడా లేదని బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉపాధ్యాయుల పైన సంబంధిత అధికారుల పైన ఉందని అన్నారు. బడిలో చేర్పించడం కోసం జిల్లా అల్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని వారి దృష్టిలోకి వచ్చిన ప్రతి బిడ్డను పాఠశాలలో చేర్పించే కార్యక్రమం తీసుకుంటున్నామని అలాగే ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతానికి అందరూ కృషి చేసి. ఆయా కమిటీల్లో ఉండే వారు బాధ్యతగా తీసుకుని షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించాలని, బడి ఈడు బాలలంతా బడిలోనే ఉండాలని, బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్చి బడిబయట పిల్లలు లేని గ్రామంగా పరకటించాలని జిల్లా కలెక్టర్ ఏ.యస్. దినేష్ కుమార్ తెలిపారు. సమగ్ర శిక్ష అధికారి డా స్వామినాయుడు ఉన్నారు.

## విశాఖ గాదిరాజు ప్యాలస్‌లో 27 నుంచి 29 వరకు కనెక్ట్ ఏపీ ఎక్స్పో టెక్ సెమినార్

### ఎక్స్పో నిర్వాహకులు బండారు కృష్ణమూర్తి

విశాఖపట్నం,జూన్ 25, ప్రభాతవార్త



విశాఖలో మూడు రోజుపాటు నిర్వహిస్తున్న కనెక్ట్ ఏపీ ఎక్స్పో టెక్ 4వ సెమినార్ కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ ప్రొవైడర్స్, డిజిటర్ మార్కెటింగ్ ప్రతినిధులు, డిజిటల్ సాంకేతిక రంగ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సెమినార్ నిర్వాహకులు బండారు కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఈ నెల 27,28,29 తేదిలలో లాసన్స్ బే కాలనీ గాదిరాజు ప్యాలస్‌లో కనెక్ట్ ఏపీ పేరిట టెక్ ఎక్స్పో ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ ఎక్స్పో లో ఇంటర్నెట్ ప్రొవైడర్స్, కేబుల్ టీవీ ఆపరేటర్స్, డిజిటల్ మార్కెటింగ్ ప్రతినిధులకు సంభందించిన అత్యాధునిక టెక్నాలజీ తో రూపొందిన అన్ని రకాల డ్రోన్స్, సీసీ టీవీస్, స్ప్లిసింగ్ మిషన్స్ ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఎక్స్పో గత 4 సంవత్సరాలుగా తాము కొనసాగిస్తున్నమన్నారు. మారుతున్నా టెక్నాలజీకి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఇది ఒక ప్రముఖ్యత గల వేదికగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రపంచదేశాలలో మారుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ కి సమందించిన ప్రతీ ఒక్క పరికరం వినియోగదారులకు ఈ ఎక్స్పో లో దొరికే విధంగా అన్ని ప్రముఖ కంపినిల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వాహస్తున్న ఈ ఎక్స్పోను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేబుల్ ఆపరేటర్లు సుభద్రరాజు, గుంటూరు ప్రసాద్, చింతాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విత్తన ఎంపికే కీలకం ..

## పచ్చిరొట్ట ఎరువులతో భూసారం : శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



పొలం పిలుస్తోంది కార్యక్రమం దేవవరం చిన్నదొడ్డిగళ్లులో నిర్వహించారు. మన నేలలకు అనువైన, మేలు రకం విత్తనాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని పొలం పిలుస్తోంది కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, అధికారులు సూచించారు. మంగళవారం మండలంలోని దేవవరం, చిన్నదొడ్డిగళ్లు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి, ఖరీఫ్ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి కె. ఉమా ప్రసాద్ మాట్లాడుతూ ఖరీఫ్ కు అనువైన వరి రకాలను సూచించారు. ఆర్జీఎల్ 2537 (శ్రీకాకుళం సన్నాలు) రకాన్ని వేస్తున్న పొలాలలో ఎంటియు -1318, 1061, 1064, 1224 వంటి రకాలను వేసుకోవాలని వివరించారు. చౌడు భూములలో మరిటీపట్నం 103 రకం మంచి ఫలితాలు ఇస్తుందని అన్నారు. బిసిటి- కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నవధాన్యాల పచ్చిరొట్ట విత్తనాలను వేసుకొని, 45 రోజుల తర్వాత నేలలో కలిపేయడం ద్వారా భూసారం పెంచవచ్చునని అన్నారు. నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంచే పద్ధతులను వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందాలని మార్కెట్ యార్డు చైర్మన్ దేవవరం సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో భాగంగా నవధాన్య పచ్చి రొట్ట విత్తనాలు చల్లిన పొలాలను రైతులు అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు, విస్తరణాధికారి సత్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది సురేంద్ర, కృష్ణమోహన్, సన్యాసినాయుడు పాల్గొన్నారు.



# పారిశుధ్య పనులను పరిశీలించిన ఎండిఓ 'దెందుకూరి'

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



మండలంలోని గుల్లిపాడు గ్రామంలో బుధవారం ఉదయం ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు శానిటేషన్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామంలో ఎక్కడ చెత్త ఉండడానికి వీలులేదని, శానిటేషన్ సిబ్బందికి సూచించారు. వర్షం సైతం లెక్కచేయకుండా గ్రామంలో శుభ్రత -పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త సంపద కేంద్రానికి తరలించే విషయమై ఇంటింటికి అవగాహన కల్పించారు.

# ప్రభుత్వ పథకాలపై గిరిజనుల్లో అవగాహన

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



మండలంలోని చీడిక గ్రామం (100% జనాభా షెడ్యూల్ తెగలకు సంబంధించి గ్రామంలో దర్తి అబా జన్ భగీరది అభియాన్ అవగాహన కల్పించడంతోపాటు వాటి ప్రయోజన సంతృప్తి శిబిరం కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. అంగన్వాడీ, మెడికల్, వ్యవసాయ శాఖ స్టాల్స్ పెట్టి గ్రామస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలు ఇస్తున్న పథకాలు గురించి అవగాహనా కల్పించడం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు ఎంపీడీఓ దెందుకూరి సీతారామరాజు, మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది హాజరయ్యారు. ఈ మేరకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గ్రామంలోని పాఠశాల విజట్ చేసి భోజనం పథకం అమలను తనిఖీ చేశారు.

# పార్టీ అధ్యక్షుని నిర్ణయం మేరకు నడుచుకోవాలి

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ సూర్యచంద్ర

గొలుగొండ,జూన్ 25, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయాలు, ఆశయాల మేరకే జన సైనికులు నడుచుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. బుధవారం గొలు గొండలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీకి నష్టం కలిగించే చర్యలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవన్నారు. పార్టీకి చెందిన కొంత మంది తమ సొంత నిర్ణయాలతో పార్టీకి నష్టం కలిగించే పనులు చేస్తే, ఇటువంటివి మానుకోకపోతే చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను అనుగుణంగా పని చేసిన వారికి తగిన స్థానం, గుర్తింపు ఎప్పుడు ఉంటుందని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. పార్టీ ఆదేశాల మేరకు త్వరలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులను, నర్సీపట్నం మున్సిపాలిటీలో ప్రతి వార్డులో పార్టీ ఇన్ ఛార్జ్ లను నియమించినట్లు వెల్లడించారు. పార్టీ నిర్ణయాలకు తలొగ్గి జనసైనికులు నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, గొలుగొండ మండల బిసి సెల్ అధ్యక్షులు ముక్కలి మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, అబ్బానాయుడు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్, డి నెం.30-15-169, 1వ అంతస్తు, కె.ఎస్.టవర్, సరస్వతి పార్క్ దగ్గర, విశాఖపట్నం-530020 (ఏపీ)

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :

1. M/s SYAM ఇండస్ట్రీస్, ఫ్లాట్ నెం.77 & 78, APIIC గ్రోత్ సెంటర్, K K ఇంజనీరింగ్ వర్క్స్, గొల్లపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా.
2. శ్రీ కాంద్రేగుల శ్యామ్ గణేష్, డోర్ నెం.63-6-60A/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం వార్డ్ నెం.48, విశాఖపట్నం-530011.
3. శ్రీ కాంద్రేగుల కోటేశ్వరరావు, డోర్ నెం.63-6-60A/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం వార్డ్ నెం.48, విశాఖపట్నం-530011.
4. శ్రీమతి కాంద్రేగుల హేమ శాంతి లక్ష్మి, డోర్ నెం.63-6-60A/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం వార్డ్ నెం.48, విశాఖపట్నం-530011.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు/సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం – జారీ చేసిన 20.05.2023 నాటి నోటీసు మరియు తేది. 18.08.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది. 18.08.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

మెస్సర్స్ కె కె ఇంజనీరింగ్ ప్రొప్రయిటర్ కాంద్రేగుల కోటేశ్వరరావు పేరునగల ఆస్తి: విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, సర్వే నెం. 21 భాగం, ఫ్లాట్ నెం. 77 & 78, బొబ్బిలి ఏపిఐఐసి గ్రోత్ సెంటర్ నందు 3167.46 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 99 & 100, దక్షిణం: ఫ్లాట్ నెం. 76, పడమర: 24 మీ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 79.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా రూ.82,69,155.86 (అక్షరాల ఎనభై రెండు లక్షల అరవై తొమ్మిది వేల నూట యాభై ఐదు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 13.06.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/– ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# 21వ వార్డులో జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



విశాఖ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 32 జోన్ 21వ వార్డు చిన్న వాల్తేరులోని మసీదు వీధి ,విజయనగర్ కాలనీ ,నేతాజీ నగర్, కొయ్య వీధి ,చిన్న వాల్తేర్ అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత కాలువలలోని వ్యర్థాల తొలగింపు మొదలైనవి ప్రతిరోజు విధిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 21వ వార్డులో పలుచోట్ల కాలువలలో పారుతున్న మురుగునీటిని పరిశీలించి నిత్యం కాలువలు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులోని ఉన్న పుష్కొర్ణను పరిశీలించి వాటిని అన్నిచోట్ల వినియోగించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్‌ను ఆదేశించారు. కొయ్య వీధిలోని ప్రధాన కాలువలోని జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించి వర్షాకాలంలో గెడ్డలు పొంగిపొరలకుండా కాలువలోని వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు పూడిక తీత పనులు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎ. వి .నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. మసీద్ వీధిలోని కాలువలు, రోడ్డు పై భవన నిర్మాణ వ్యర్థాలను గమనించి వాటిని యుద్ధ ప్రాతిపదికన పై తొలగించి వాటి ఫోటోలను అప్లోడ్ చేయాలని శానిటరీ కార్యదర్శిని ఆదేశించారు. కొత్తగా భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణదారులు వారి భవనాలు పూర్తి అయ్యేవరకు ఆయా భవన నిర్మాణాలను పూర్తిగా కప్పి ఉంచాలని, అలాగే భవన నిర్మాణ సామాగ్రిని రోడ్లపై వేయకుండా భవనాల కాంపౌండ్ వాల్ లోపల వేసేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. వీధులలో తాగునీరు సమస్య పైన వీధి దీపాల నిర్వహణ పైన స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో సోలార్ వీధిలైట్లు తో సహా మొత్తం 331 వీధిలైట్లు ఉన్నాయని వాటిలో 16 వీధిలైట్లు వెలగడం లేదని వార్డు ఇమ్యూనిటీ కార్యదర్శి కమిషనర్ కి వివరించగా అన్ని వీధిలైట్లు వెలిగేలా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. దుకాణాల ముందు ఉన్న డస్ట్ బిన్లను పరిశీలించి ప్రతి దుకాణం దుకాణాలలో తప్పనిసరిగా డస్ట్ బిన్ను ఏర్పాటు చేసుకోవాలని రోడ్లను, ఫుట్ పాతులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించారాదని వ్యాపారస్తులను ఆదేశించారు. వార్డులోని ఎన్ని నివాసాలకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కలిగి ఉందని ఎమినిటీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని శత శాతం అన్ని నివాసాలకు భూగర్భమైనది వ్యవస్థ కలిగి ఉండాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.రోడ్డుపై ఉన్న మ్యాన్ హెూల్స్ లో వ్యర్థాలు పడకుండా జాలీలను అమర్చాలన్నారు. అనంతరం చిన్న వాల్తేరు లోని మెంటల్ హాస్పిటల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో పరిశుభ్రతతో పాటు వేడివేడిగా ఆహారాలను అందించాలన్నారు. రోజుకు ఎంతమంది అన్నా క్యాంటీన్ ను వినియోగించుకుంటున్నారని నిర్వాహకులను ఆరా తీశారు. వాష్ బేసిన్లు, టాయిలెట్లు, పరిసరాల పరిశుభ్రత,టోకెన్ సిస్టం, వడ్డింపులను స్వయంగా పరిశీలించి అన్న క్యాంటీన్లోని విధులు నిర్వహిస్తున్న వారికి సకాలంలో జీతాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిత్యం వేడి ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప ఏ ఎమ్ ఓ హెచ్- బి .ప్రసాద రావు, కార్యనిర్వాహక ఇంజనీరు గంగాధర్, సుధాకర్ ,పద్మావతి, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు విల్సన్, ఏపీడి రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



# జీవీఎంసీ కమీషనర్‌ను కలిసిన రెయ్యి వెంకటరమణ

మాధవధార, జూన్ 25, ప్రభాతవార్త

జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్‌ను 51వ వార్డు కార్పొరేటర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రెయ్యి వెంకటరమణ బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. 51వ వార్డులో పలు దీర్ఘకాళిక సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.వార్డులో పర్యటన చేసి వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు.



# విశాఖ జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం జూన్ 25 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా న్యాయమూర్తి చిన్నమశెట్టి రాజును మర్యాదపూర్వకంగా బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖపట్నం జిల్లా న్యాయమూర్తి కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా మహా విశాఖ నగర పాలక సంస్థకు సంబంధించి న్యాయపరమైన అంశాలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి ని కమిషనర్ కోరారు.

# అనకాపల్లి నీటి సరఫరా పైప్‌లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి



## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం జూన్ 25 ప్రభాతవార్త

అనకాపల్లి జోన్ లో చేపట్టిన ప్రధాన నీటి సరఫరా పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సరఫరాను సకాలంలో సంతృప్తి స్థాయిలో అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అనకాపల్లి జోన్, తుంపాల గ్రామంలో జీవీఎంసీ నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్స్ ను పరిశీలించారు. కమిషనర్ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న అనకాపల్లి ప్రధాన నీటి సరఫరా పైపులైన్ పనులు పై సమీక్షించి, ఇప్పటికే పనులు చాలా ఆలస్యం అయ్యాయని, ఆయా పైప్ లైన్ పనులు సెప్టెంబర్ 2025 నాటికి పూర్తి అయ్యేలా గుత్తేదారులను ఆదేశించి తగిన చర్యలు చేపట్టాలని జీవీఎంసీ నీటి సరఫరా పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్ రవిని ఆదేశించారు.నీటి సరఫరా క్లోరిన్‌ను పరిశీలించారు. నేటి సరఫరా సమయంలో నీటి నాణ్యతలో టర్బిడిటీ స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించాలన్నారు. హెడ్ వాటర్ వర్క్సులో ఎంతమంది ఉద్యోగులు, అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీసారు . తాగునీటి సరఫరాలో నిత్యం ప్రజలకు అందించే తాగునీటి నాణ్యతా పరీక్షలు ఏ సమయంలో చేపడుతున్నారని వార్డు ఎమినిటీస్ కార్యదర్శులను ఆరా తీస్తూ, వార్డులలో పర్యటిస్తూ నిత్యం ఉదయం సమయంలో ప్రజలకు అందిస్తున్న తాగునీరు నాణ్యత పరీక్షలు జరపాలని,రాత్రి సమయంలో వీధి దీపాలను పరిశీలించి అన్ని వీధిలోను వీధి దీపాలు వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు విధులు నిర్వహించేలా తగిన చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ కు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనరు బి.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజినీరులు, ఏడుకొండలు, శేఖర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు గోపాలక్రిష్ణ, వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది కాంగ్రెస్సే

గాజువాక,జూన్ 25,ప్రభాతవార్త



తన పాలనలో చీకటి సామ్రాజ్యాన్ని తీసుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది ఇందిరాగాంధీయేనని గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు.ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా పాత కర్నవానిపాలెం భాజపా కార్యాలయంలో ఆనాడు ఉద్యమం చేపట్టి జైలుపా లైన సుంకర నారాయణరావును ఘనంగా సన్మానించారు. నరసింగరావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వ్యవస్థలూ దగా పడ్డాయన్నారు. పత్రికా స్వేచ్ఛను సైతం హరించేలా ఆమె నిర్ణయాలు తీసుకొని నిరంకుశంగా వ్యవహరించారని తెలిపారు.ఆర్ఎస్ఎస్ వ్యవస్థను దెబ్బతీయాలనే ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రతి పౌరుడికీ స్వేచ్ఛా,స్వతంత్రం వచ్చిందన్నారు.సన్మాన గ్రహీత నారాయణ రావు మాట్లాడుతూ నాటి ఉద్యమాన్ని గుర్తించి జైలు శిక్ష అనుభవించిన తమ లాంటి వారిని సత్కరించటం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలతో అంబేద్కర్ విగ్రహాన్ని మూసివేశారు

## మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దద్దిమ కోటేశ్వరరావు



ఆరిలోవ, జూన్ 25, ప్రభాతవార్త

స్థానిక 13 వ వార్డు రామకృష్ణాపురం లో జరుగుతున్న శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర ను పురస్కరించుకొని గ్రామం లో ఉన్నటువంటి రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం కనబడకుండా ఫ్లెక్షలతో మూసి వేసి అంబేద్కర్ ను అవమానించారని ఈ విషయంపై గ్రామ పెద్దలు ఖచ్చితంగా సమాధానం చెప్పాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దద్దిమ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. అమ్మవారు పండుగ ప్రారంభమైనప్పటి నుండి స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఫోటోలతో పాటు కూటమి నాయకుల ఫ్లెక్సలతో అంబేద్కర్ విగ్రహాన్ని మూసి వేయడమే కాకుండా ఐరన్ తీగలతో విగ్రహానికి చుట్టడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామకృష్ణాపురం గ్రామానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభ్యుదయ సేవా సంఘం అని నామకరణం చేసి అంబేద్కర్ ను అవమానించిన వారిపై మాల మహానాడు మాజీ రాష్ట్ర ఎస్సీ, ఎస్‌టి కమిషన్ చైర్మన్ కారం శివాజీ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా పోరాడతానని తెలిపారు.

# మిగులు సీట్లు భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

గొలుగొండ జూన్ 25, ప్రభాతవార్త



స్థానిక గొలుగొండ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష రాసి, సీటు రాని విద్యార్థులం దరికీ ఈనెల 27వతేదీ, శుక్రవారం రోజున విశాఖపట్నంలో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో మిగులు ఖాళీలకొరకు అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. కనుక పరీక్ష రాసి సీటు పొందలేని విద్యార్థులందరూ, తమ ర్యాంక్ కార్డు, ఆధార్ కార్డులతో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో జరిగే కౌన్సెల్లింగ్‌కి హాజరవ్వవలసిందిగా ప్రిన్సిపాల్ యం.కోటేశ్వరరావు తెలియజేశారు. ఐతే, మిగులు ఖాళీల కోసం పరీక్షకు హాజరవ్వకుండా కేవలం దరఖాస్తు మాత్రమే ఇచ్చినవారికి 'జిల్లా కలెక్టర్ వద్ద నుండి అనుమతి పొందిన తరువాత మాత్రమే, పరీక్షకు హాజరు కాకుండా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రత్యేకంగా సమాచారం ఇచ్చి, 10వ తరగతి మార్కుల మెరిట్ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయటం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్, డి నెం.30-15-169, 1వ అంతస్తు, కె.ఎస్.టవర్, సరస్వతి పార్క్ దగ్గర, విశాఖపట్నం-530020 (ఏపీ)

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :

1. M/s యాక్సిస్ కమ్యూనికేషన్ సర్వీసెస్, డి నెం.39-16-58, APGVB ఎదురుగా, మాధవధార, మురళీనగర్, విశాఖపట్నం-530018.
2. శ్రీ పప్పల శ్యామసుందర్ రావు, తండ్రి : త్రినాథ రావు, డి నెం.39-19-39, మాధవధార, మురళీనగర్, విశాఖపట్నం-530018.
3. శ్రీ బుక్కపట్నం సురేష్, తండ్రి : జగ్గారావు, డి నెం.40-59-23, కంచరపాలెం, విశాఖపట్నం-530008.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు/సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం – జారీ చేసిన 05.10.2020 నాటి నోటీసు మరియు తేది. 18.01.2021 న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది. 18.01.2021 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

పప్పల శ్యామసుందర రావు, తండ్రి : త్రినాథ రావు గారి పేరున ఉన్న ఆస్తి :

విశాఖపట్నం, జివిఎంసి యొక్క పరిధి, వార్డు నెం.13, రేసపువానిపాలెం, సర్వే నెం.33/2, ఫ్లాట్ నెం.26, డి నెం.50-16-14 వద్ద మొత్తం విస్తీర్ణం 450 చ॥గ॥లలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న స్థలం విస్తీర్ణం 30 చ॥అ॥లలోని శ్రీ లక్ష్మి రెసిడెన్సీ-II నాల్గవ అంతస్తులోని బిల్టప్ ఏరియా 900 చ॥అ॥లతో ఫ్లాట్ నెం.FF-2 తో ఉన్న రెసిడెన్షియల్ ఫ్లాట్ మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో కలదు. సేల్ డీడ్ ప్రకారం స్థలం హద్దులు : తూర్పు: ఫ్లాట్ నెం.20, పడమర : 30 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.25, దక్షిణం: 30 అ॥ల వెడల్పు రోడ్డు. సేల్ డీడ్ ప్రకారం ఫ్లాట్ హద్దులు : తూర్పు: లాబీ భాగం & మెట్ల భాగం, పడమర: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: బహిరంగ ప్రదేశం, దక్షిణం: బహిరంగ ప్రదేశం.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా రూ.36,82,100.64 (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఎనభై రెండు వేల ఒక వంద రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 16.06.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/– ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్, డి నెం.30-15-169, 1వ అంతస్తు, కె.ఎస్.టవర్, సరస్వతి పార్క్ దగ్గర, విశాఖపట్నం-530020 (ఏపీ)

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :

1. శ్రీమతి అరసాడ నాగ జ్యోతి, భర్త: ఎ. ఆది శేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్సీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం-530001.
2. శ్రీమతి అరసాడ నాగ జ్యోతి, భర్త: ఎ. ఆది శేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజపురం, విజయనగరం-535002.
3. శ్రీ అరసాడ ఆది శేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్సీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం-530001.
4. శ్రీ అరసాడ ఆది శేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజపురం, విజయనగరం-535002.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు/సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం – జారీ చేసిన 03.02.2023 నాటి నోటీసు మరియు తేది. 12.05.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది. 12.05.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

విశాఖపట్నం, జివిఎంసి పరిధి, జోన్-V, అల్లిపురం, నరసింహనగర్, రైతు బజారు, వార్డు నెం.34, సర్వే నెం.538/6 & 7, ఫ్లాట్ నెం.11, డోర్ నెం.45-57-12/4, "ఎస్సీ సౌధ" మొదటి అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.202. ఆస్తికి హద్దులు (స్థలం/భూమి): తూర్పు: ఫ్లాట్ నెం.10 లోని ఆస్తి (శ్రీ సాయి నరసింహ టవర్స్), పడమర: రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.12ఎ లోని ఆస్తి, దక్షిణం: రోడ్డు. ఆస్తికి హద్దులు (ఫ్లాట్): తూర్పు: బహిరంగ ప్రదేశం, పడమర: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: బహిరంగ ప్రదేశం, దక్షిణం: వరండా, లిఫ్ట్ & మెట్లు తరువాత ఫ్లాట్ నెం.201.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా రూ.37,71,061.00 (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 17.06.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/– ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్, డి నెం.30-15-169, 1వ అంతస్తు, కె.ఎస్.టవర్, సరస్వతి పార్క్ దగ్గర, విశాఖపట్నం-530020 (ఏపీ)

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :

1. M/s దుర్గా శ్రీ రాఘవేంద్ర ఇంజినీరింగ్ సర్వీసెస్, ప్రొప్రయిటర్: శ్రీ వేప సత్య సుందరం, తండ్రి: రాజారావు, డి.నెం. 14-33-26, ఆశిష్ విల్లాస్, కెఎల్ రావు నగర్, బిసి రోడ్, గాజువాక, విశాఖపట్నం.
2. శ్రీ వేప సత్య సుందరం & శ్రీమతి వేప వెంకట పద్మజ, డి.నెం: 55-7-42, ఫ్లాట్ నెం: 22, వార్డ్ నెం: 9, సంజీవ్ గాంధీ కాలనీ, హెచ్ బి కాలనీ, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం-530022.
3. శ్రీ వేప సత్య సుందరం & శ్రీమతి వేప వెంకట పద్మజ, MIG 107, APHB కాలనీ, కొమ్మాడి, మధురవాడ, విశాఖపట్నం-530048.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు/సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం – జారీ చేసిన 28.04.2023 నాటి నోటీసు మరియు తేది. 01.08.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది. 01.08.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

(1). సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 565/2008, తేది: 16.02.2008 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి: లేటు వి. రాజారావు పేరునగల ఆస్తి: విశాఖపట్నం మరియు GVMC, వాల్తేరు వార్డు, రామ్‌నగర్, బ్లాక్ నంబర్: 55, టిఎస్ నెం: 1194, డోర్ నంబర్: 10-40-17/11, మొత్తం 1440 చ॥గ॥ లేదా 1204.027 చ.మీ. స్థలంలో 201 చ.గ॥ లేదా 168.062 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 30 చ॥గ॥ లేదా 25.05 చ.మీ.లు వాటాతో "జ్యోతి ఎన్‌క్లేవ్" లోని మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా 860 చ॥అ॥ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెంబర్: 309 (డి-9). ఆస్తికి హద్దులు: (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: రోడ్డు, పడమర: బొట్టా సూర్యనారాయణ ఆస్తి, ఉత్తరం: మోడర్న్ ఎలక్ట్రికల్ బిల్డింగ్, దక్షిణం: జి. చిట్టిబాబు & అన్నపూర్ణమ్మ గార్లకు చెందిన స్థలం. (సుమారు ప్రకారం): తూర్పు: రోడ్డు, పడమర: బొట్టా సూర్యనారాయణ ఆస్తి, ఉత్తరం: గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగిన బిల్డింగ్, దక్షిణం: బాలాజీ ఆర్కేడ్. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: మెట్లు & లిఫ్ట్, పశ్చిమం: ఫ్లాట్ నెం: డి-8, ఉత్తరం: సైడ్ ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం: ఉమ్మడి వరండా.

(2). సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 3000/2006, తేది: 13.06.2006 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి: లేటు వి. రాజారావు పేరునగల ఆస్తి: విశాఖపట్నం, జివిఎంసి, గాజువాక మున్సిపాలిటీ, గాజువాక సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెదగంట్యాడ గ్రామం, ఉడా లే-అవుట్, సర్వే నెం: 64/P, ఫ్లాట్ నెం: HIG-15, మొత్తం 580.42 చ॥గ॥ లేదా 485.92 చ.మీ. స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 25.70 చ॥గ॥ లేదా 21.488 చ.మీ.లు వాటా స్థలంతో ఆశిష్ విల్లాస్ నందు మూడవ అంతస్తులోని అనుపాత ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని సూపర్ బిల్టప్ ఏరియా 900 చ॥అ॥ గల యూనిట్ నెం. AT/2. స్థలానికి హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఫ్లాట్ నంబర్: HIG-16 లోని ఆశిష్ విల్లాస్-బి, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రైవేట్ ఖాళీ భూమి, దక్షిణం: ఫ్లాట్ నెం.HIG-18. (సుమారు ప్రకారం): తూర్పు: ఫ్లాట్ నంబర్: HIG-16 లోని ఆశిష్ విల్లాస్-బి, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రైవేట్ ఖాళీ భూమి, దక్షిణం: ఫ్లాట్ నెం. 18 లోని రాధా శ్రీ క్లాసిక్ అపార్ట్‌మెంట్స్. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్‌బ్యాక్, పశ్చిమం: మెట్లు, ఫ్లాట్ నెం. AT/3 యొక్క ఉమ్మడి గోడ, ఉత్తరం: ఉమ్మడి వరండా, దక్షిణం: ఓపెన్ సెట్‌బ్యాక్.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా రూ.1,27,45,286.87 (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 18.06.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/– ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

చీపురుపల్లి, జూన్ 25 ప్రభాతవార్త: చీపురుపల్లి ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వాసవి



క్లబ్ వనిత విమెన్ ఎంపైర్ ప్రెసిడెంట్ వజ్రపు సంతోషి ఆధ్వర్యంలో సుమారు 100 మందికి నోటు పుస్తకాలను అందజేశారు. సంస్థ కార్యదర్శి అమర శ్యాం కళాశాల ఏవో రామనాయుడు, కళాశాల సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులైన విద్యార్థులకు ఆర్థికసాయం

బలిజిపేట, జూన్ 25 ప్రభాతవార్త: వైకాపా పార్టీ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఎంతటి వారినైనా బలి పశువులు చేస్తున్నారని , పార్వతీపురం సమీపంలో విద్యార్థులతో ఆటో ప్రమాదం చాలా దిగ్భ్రాంతికరమని, మాజీ శాసన సభ్యులు అలజంగి జోగారావు తమ స్వార్థ రాజకీయాల కోసం అభం శుభం తెలియని



చిన్నారులను బలి పశువులు చేయడం ఎంతవరకు సమంజసమని మండల దేశం పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాల్ నాయుడు అన్నారు. బుధవారం ఆయన పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి వెళ్లి పెదపింకి గ్రామానికి చెందిన ప్రమాదానికి గురైన విద్యార్థులు తల్లిదండ్రులకు 7లక్షల రూపాయలు తన సొంత నిధులతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తం: సిడిపిఓ

పాచిపెంట, జూన్ 25 ప్రభాతవార్త : మాదకద్రవ్యాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి అనంత లక్ష్మి విద్యార్థులకు



సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని పనస పెద్దికోనవలసలో గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. గంజాయి మత్తుపదార్థాల వినియోగించిన, అమ్మకాలు, కొనుగోలు జరిపిన, రవాణా చేసిన వారిపై చట్టపరంగా కట్టిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## 5న మెగా లోక్‌అదాలత్

గజపతినగరం, జూన్ 25 ప్రభాతవార్త: వచ్చేనెల 5వ తేదీన నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో పోలీసులు తమ వంతు సహకారాన్ని అందజేయాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కే.విజయరాజ్ కుమార్ అన్నారు. స్థానిక కోర్ట్ ఆవరణంలో మెగా లోక్ అదాలత్‌పై



గజపతినగరం సీఐ, ఎస్సైలతో ఆయన సమావేశమయ్యారు. రాజీయే రాజమార్గమని కక్షిదారులకు సూచించాల న్నారు. వారికి సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిఏవి రమణ, సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## కొట్టక్కి పాఠశాల విద్యార్థులకు ట్రిబుల్ ఐటి సీటు అభినందనీయం

రామభద్రపురం జూన్ 25, ప్రభాతవార్త: మండల పరిధిలో జిల్లా పరిషత్ పాఠశాల కొట్టక్కి విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ సీటు రావడం శుభ చూచికం అని ప్రధానోపాధ్యాయులు అమిటి శ్రీనివాసరావు




తెలిపారు. అదే గ్రామానికి చెందిన సామిరెడ్డి ధర్మ తేజకి పదవ తరగతి లో 582 మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండలం లోనే మొదటిస్థానం సాధించారు. మొదటి కౌన్సిలింగ్ నూజివీడులో రావడం జరిగింది. కొట్టక్కి పాఠశాలలో విద్యావంతులు చాలామంది ఉన్నారని, వాళ్ళని చక్కదిద్దాల్సిన పని మనపై ఉందని పాఠశాల సిబ్బందికి తెలియచేసి, ధర్మతేజని అభినందించారు.



## రైతుసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి

### నాగార్జునకు సిఎం చంద్రబాబు సూచన

చీపురుపల్లి, జూన్ 25 ప్రభాతవార్త : రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిసిసిబి చైర్మన్ కిమిని నాగార్జునకు సూచించారు. అమరావతి కార్యాలయంలో బుధవారం నాడు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును డిసిసిబి చైర్మన్ కిమిని నాగార్జున కలిశారు. ఈ సందర్భంగా డిసిసిబి పరిధిలో రైతులకు అవసరమైన సేవలను త్వరితగతిన అందజేయాలని, అదేవిధంగా బకాయిలను కూడా వసూలు చేయాలని ఆయన సూచించారు. రైతులకు అవసరమైన సేవలకు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా నాగార్జున రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. అదే విధముగా బ్యాంకు ఖాతాదారులకు అందుబాటులో సేవలను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## పరిశ్రమల ఏర్పాటుకు మద్దతు పలకాలి

### మన ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది- బిజెపి నేత రాజేష్ వర్మ

శృంగవరపుకోట, జూన్ 25 ప్రభాతవార్త: పరిశ్రమల ఏర్పాటుకు మద్దతు పలకాలని మన ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ తెలిపారు. బుధవారం మండలంలోని కిల్తపాలెం పంచాయతీ పరిధిలో జిందాల్ సంస్థ కార్యాలయం వద్ద పరిశ్రమలు కావాలంటూ పలువురు జిందాల్ భూనిర్వాసితులు స్థానికులు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. రాజేష్ వర్మ మాట్లాడుతూ బొడ్డవర ప్రాంతంలో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా



ఉందని సుమారు పది పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారని దీంతో 45వేల మందికి పైగా ఉద్యోగవకాశాలు వస్తాయన్నారు. జిల్లాలో పెద్ద మొత్తంలో ఇలాంటి పరిశ్రమలు వస్తున్నప్పుడు అడ్డుకోవడం తగదన్నారు. జిందాల్ భూనిర్వాసితుల సమస్యలు ఏవున్నా సామరస్యంగా పరిష్కరించుకోవాలి తప్పా పరిశ్రమలను అడ్డుకోవడం మంచిది కాదని ఆయన తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, ఎస్.కోట నియోజకవర్గ బిజేపి పార్టీ కన్వీనర్ సీహెచ్ ఆర్కే ప్రసాద్ పలువురు కూటమి నాయకులు, పెద్ద ఎత్తున భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే.. మా భూములను అప్పగించాలి

శృంగవరపుకోట, జూన్ 25 ప్రభాతవార్త: సమస్యలను పరిష్కారించకపోతే మాభూములను అప్పగించాలి డిమాండ్ చేస్తూ మండలంలోని కిల్తపాలెం పంచాయతీ అడ్డతీగ వెళ్లే రహదారి పక్కన పలువురు జిందాల్ నిర్వాసితులు నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు చల్లా జగన్ జిందాల్ భూనిర్వాసిత తరుపున మాట్లాడుతూ జిందాల్



యాజమాన్యం పరిశ్రమను ఏర్పాటు చేస్తామని మోసం చేసిందని పరిశ్రమను ఏర్పాటు చేయకుండా మాభూముల్లో ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తామనడం సరికాదన్నారు. భూనిర్వాసితులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని వారికి మద్దతు పలికారు. మీసమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళతానని ఆయన భూనిర్వాసితులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బొడ్డవర, అమ్మపాలెం గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు పలువురు మద్దతుదారులు పాల్గొన్నారు.

## 'జ్వరాలు, అతిసార వ్యాధులపట్ల అప్రమత్తం'

కొత్తవలస, జూన్ 25 ప్రభాతవార్త: కొత్తవలస వియ్యంపేట పిహెచ్‌సి పరిధిలో గల గ్రామ ప్రజలకి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గునియా, పచ్చకామెర్లు, వాంతులు, విరోచనాలు ప్రబలే అవకాశం ఉంది. ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. వీరభద్రపురంలో సీజనల్ వ్యాధులపై హెల్త్ అసిస్టెంట్ సత్యారావు అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్వైజర్ ఈశ్వరరావు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, ఎమ్. ఎల్. హెచ్. పి. అనూషరాణి, హెల్త్ అసిస్టెంట్ స్కూల్ హెచ్. ఎమ్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సత్యారావు, ఏఎన్ఎమ్ సత్యవతి, ఆశ వర్కర్స్ వెంకటలక్ష్మి, గౌరీ, ఎర్రమ్మలు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధచూపాలి

### డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణరావు

పాచిపెంట, జూన్ 25 ప్రభాతవార్త :మండలంలో గల గ్రామపంచాయతీల్లో కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్య పనులపై అప్రమత్తంగా ఉండాలని డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణరావు పంచాయతీ కార్యదర్శులకు హెచ్చరించారు.



మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీల్లో గల గ్రామాల్లో ఇంటి పనులు వసూలు చేయడంలో అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ పరిధిలో పర్యవేక్షించాలని అన్నారు. ఈవోపిఆర్డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## 'పరిసరాల పరిశుభ్రత ప్రధాన లక్ష్యం'



చీపురుపల్లి, జూన్ 25 ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రత ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి మేజర్ పంచాయతీ అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చీపురుపల్లి పట్టణ పరిధిలోని రామాంజనేయ కాలనీ అంబేద్కర్ కాలనీ సమీపంలో గల ప్రధాన కాలువలను శుభ్రం చేశారు. పంచాయతీ పరిధిలో ప్రత్యేక హోదా ఇళ్ల వద్ద ఉన్న చెత్త చదారాలను తరలించడం జరుగుతుందని వారు వివరించారు. ప్రత్యేకించి అంబేద్కర్ కాలనీ పరిధిలోగల చెత్త నిలవలను పంచాయతీ అధికారులు ఈ సందర్భంగా తొలగించారు.

## ప్రకృతి వ్యవసాయం అమలు అమోఘం


గరుగుబిల్లి, జూన్ 25, ప్రభాతవార్త: మండలంలోని గిజబ, దత్తివలస గ్రామాలలో ఒడిస్సా రాష్ట్రం రాయగడకు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రధాన కోఆర్డినేటర్ దినేష్ కొర్నేత్ బాలకృష్ణ ఆధ్వర్యంలో 15 మంది రైతులు క్షేత్ర సందర్శన చేయడంతో పాటు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు పండిస్తున్న రైతులుతో మాట్లాడారు. క్షేత్రాలలో కార్యక్రమాలు వారి యొక్క అనుభవాలు, ఆచరించే పద్ధతులు, ఆదాయవ్యయాలు, దిగుబడులు



మొదలగునవి చర్చించి ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా నవధాన్యాలు వలన లాభాలు గురించి తెలుసుకున్నారు. ఈమేరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయం చేస్తున్న రైతు గంట మహాలక్ష్మి తన అనుభవాలను వివరిస్తూ గత ఐదు సంవత్సరాల నుంచి నవధాన్యాలు క్రమేపి పెంచుకుంటూ పోతూ ఈ సంవత్సరం 30 రకాలు విత్తనాలు మిశ్రమం, ఒక ఎకరానికి 25 నుంచి 30 కేజీలు వేయడం జరిగిందని తెలిపారు. రీజనల్ టెక్నికల్ అధికారి జి హేమసుందర్, ట్రాన్స్‌లేటర్ బాలకృష్ణ నార్త్ కోస్ట్ రీజనల్ పీఈ తరుణ్ ఆదిత్య ఎన్ఎఫ్ఎలు గొల్లు అన్నపూర్ణ, యస్. దేవిప్రసాద్, శ్రీనివాసు, మండల్ ఇన్చార్జి వెలమల పోలి నాయుడు, రైతులు గంట మహా లక్ష్మి, జెంజేటి పరమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'రెవెన్యూ సమస్యలపై దళారులను ఆశ్రయించొద్దు'

బొబ్బిలి, జూన్ 25 ప్రభాతవార్త : రెవెన్యూ సమస్యలపై దళారులను ఆశ్రయించవద్దని బొబ్బిలి తహసిల్దార్ ఎం.శ్రీను అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు వీఆర్వోలు, వీఆర్ఏలతో సమావేశం ఏర్పాటు చేసి రెవెన్యూ సంస్థలు ఉంటే దళారులను నమ్మవద్దని ఆయన వెల్లడించారు. రెవెన్యూ సిబ్బంది ఎక్కడైనా అవినీతి చేసినట్లు నా దగ్గరికి ఫిర్యాదు వస్తే



సహించేది లేదని అన్నారు. ఇకపై నేరుగా సమస్యలపై కార్యాలయం కొచ్చి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. సాయి, కృష్ణ, గౌరీ శంకరరావు, వీఆర్వోలు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

కురుపాం, జూన్ 25 ప్రభాతవార్త : మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో తాము భాగస్వామి అవుతామని ప్రతిజ్ఞ చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ జిల్లా కమిటీ సభ్యులు పెరెడ్డి సరోజ పతిజ్ఞ చేయించారు. పాఠశాల సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గున్నారు.



## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు

కోటబొమ్మాళి, జూన్ 25 ప్రభాతవార్త: మండలంలో గల జాతీయరహదారి తర్లిపేట జంక్షన్ వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాధంలో మండలం తర్లిపేటకు చెందిన బుడత రత్నాలమ్మ (36) మృతిచెందగా అమె భర్త బుడత లోకనాధం తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన



వివరాలు ప్రకారం మృతురాలు రత్నాలమ్మ, తన భర్త లోకనాధంతో కలిసి ట్రాలి రిక్షాపై వారు పండించిన సారి కంద (కూరగాయలు) శ్రీపురం కూరగాయల మార్కెట్‌కు విక్రయిం చుందుకు వెలుతుండగా అదే రహదారిలో టెక్కలి నుంచి శ్రీకాకుళం వెలుతున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాధం జరిగింది. రత్నాలమ్మ, లోకనాధంలు తీవ్రంగా గాయపడడంతో వీరికి 108 వాహన సహాయంతో టెక్కలి జిల్లా అసుపత్రికి తరలించగా రత్నాలమ్మ చికిత్స పొందుతు అక్కడ మృతి చెందగా, లోకనాధంకు మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ అసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై వి. సత్యన్నారాయణ తెలిపారు. కాగా వీరికి 10వ తరగతి చదువుతున్న చిన్నారి, 7వ తరగతి చదువుతున్న గౌతం ఉన్నారు.

## ఉద్యానవన పంటలపై దృష్టి సారించాలి

కోటబొమ్మాళి, జూన్ 25 ప్రభాతవార్త: తక్కువ ఖర్చుతో రైతులకు ఎక్కువ నికర ఆదాయం ఇచ్చే ఉద్యానవన పంటలపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి ఎన్. గోవిందరావు అన్నారు. బుధవారం



వాంగ్రాడ సచివాల యంలో రైతుల కు పంట మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ చల్ల అప్పలనాయుడు, ఏఈవో డి. మధుకిరణ్, రైతులు పాల్గొన్నారు.

## శాఖాంబరిగా కొత్తమ్మతల్లి దర్శనం

కోటబొమ్మాళి. జూన్ 25 ప్రభాతవార్త: శ్రీ కొత్తమ్మతల్లిని శాఖాంబరి అమ్మవారి రూపంలో పలు రకాల కూరగాయలతో బుధవారం సాయంత్రం అలంకరించారు. యేటాలాగే ఈ



యేడాది ఆలయ పూజారి కమ్మకట్ల రాజేష్ భక్తులు సమర్పించిన కూరగాయలతో అమ్మవారిని శాఖాం బరిగా అలంకరించారు.

## రేపు కొన్నిగ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం, జూన్ 25 ,ప్రభాతవార్త: గజపతినగరం విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా 27వ తేదీ శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి డివిజన్ కార్య నిర్వహక ఇంజనీర్ ఏ.అనంతరావు తెలిపారు

## క్లస్టర్ విధానాన్ని రద్దుచేయాలి

గుర్ల, జూన్ 25 ప్రభాతవార్త: క్లస్టర్ విధానాన్ని రద్దుచేసి సర్వేయర్లను ఆదుకోవాలని మండల సర్వేయర్లు ఆందోళన చేపట్టారు. బుధవారం తహసిల్దార్



కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. క్లస్టర్ విధా నంతో సర్వర్ల సంఖ్య తగ్గి పని భారం పెరుగుతుందని వ్యక్తపరిచారు. జాబ్ చార్ట్ అమలు చేసిన తర్వాత బదిలీలు చేపట్టాలని వారంతా డిమాండ్ చేశారు. మండల సచివాలయ సర్వేయర్ల సిబ్బంది పాల్గొన్నారు.

## 'పశు అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకోండి'

గుర్ల, జూన్ 25 ప్రభాతవార్త: మండలంలో పలు గ్రామాల నుండి కబేళాలకు పశువుల అక్రమ రవాణా జరుపుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని గుర్ల మండల తహసీల్దార్, మండల జంతు



సంక్షేమ కమిటీ అధ్యక్షులు పి.ఆదిలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల జంతు సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. అచ్యు తాపురం సంతపై విచారణ జరిపి అధికారుల అనుమతులు లేకుంటే మూసి వేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు "జీవబంధు" లోగిశ రామక్రిష్ణ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేదార్‌శెట్టి సత్యనారాయణ, వుజూరు ఝాన్సీ, డిప్యూటీ తహసీల్దార్ నారాయణమ్మ, మండల పశువైద్యుడు డాక్టర్ సతీష్, అభివృద్ధి అధికారి శేషుబాబు, రవాణా శాఖ అధికారి, పోలీస్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన 'చింతాడ'

ఆమదలవలస, జూన్ 25 ప్రభాతవార్త:మాజీ ముఖ్యమంత్రి, వైకాపా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిని ఆమదాలవలస నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన వైకాపా కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజవర్గం సమన్వయకర్తలు, పార్లమెంటు, నియోజక వర్గ పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు రీజనల్ కోఆర్డినేటర్లుతో కలిసి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి



సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చింతాడ రవికుమార్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వైకాపా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఏ ఎన్నికలు వచ్చినా వైకాపా విజయానికి కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో కార్యకర్తలందరును సమన్వయపరిచి గతంలో వైకాపా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారని చింతాడ రవికుమార్ తెలిపారు.

## నర్సిపురంలో పట్టాలిచ్చిన పేదలకు భూములు అప్పగించాలి

### -వీరఘట్టం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

వీరఘట్టం, జూన్ 25 ప్రభాతవార్త: 2008-09 సంవత్సరంలో వీరఘట్టం మండలం నర్సిపురం గ్రామంలో 151 మంది పేదలకు పట్టాలు ఇచ్చినప్పటికీ భూములు అప్పజెప్పలేదని ఆనాటి నుంచి నేటి వరకు లబ్ధిదారులైన పేదలు అనేక పర్యాయాలు స్థానిక తహసిల్దార్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి పాలకొండ మరియు ఉమ్మడి జిల్లా శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి చివరగా భూములు లబ్ధిదారులకు పంచుటకు సిద్ధమైన సమయంలో మరల వాయిదా పడిందని అప్పట్నుంచి ఇప్పటివరకు పేదలు పలుమార్లు తమ హక్కుగా ఉన్న భూములు కోసం ఆందోళన చేస్తూ అందులో భాగంగా బుధవారం స్థానిక వీరఘట్టం




తహసీల్దార్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో సిపిఐ పార్టీ ఆదోనిలో ధర్నా జరిగింది. తహసీల్దార్‌కు సమస్యను వివరించారు. దీనిపై వారు స్పందిస్తూ వాస్తవ విషయాలను పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పట్టాలిచ్చిన లబ్ధిదారులకు భూములు అప్పజెప్పాలని అనేకమార్లు పేదలు మండల తహసిల్దారుకు, డివిజన్ రెవెన్యూ అధికారికి, జిల్లా అధికారికి అనేకమార్లు విన్నవించినా ఆ సమస్యను పరిష్కరించకుండా కాలయాపన జరుగుతుంది. ఇప్పటికైనా నర్సిపురం గ్రామ పేదలకు ఇచ్చిన పట్టాలకు భూములు అప్పజెప్పాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేద పట్టాదారులు పాల్గొన్నారు.

## 'అక్రమాలపై తగిన చర్యలు తీసుకోవాలి'

చీపురుపల్లి, జూన్ 25 ప్రభాతవార్త: చీపురుపల్లి ఆర్ఇసిఎస్ పరిధిలో అక్రమాలకు పాల్పడి అధికారుల పరిశీలనలో తేటతెల్లమైన ఆర్ఈసిఎస్ ఎండిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా సామాజిక ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా అప్పారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యో గాలను నియమించి



కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడిన ఆర్ఈసెస్ ఎండిపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చీపురుపల్లి ఆర్ఇసిఎస్‌లో జరుగుతున్న అక్రమాల పైన దృష్టి సారించాలని, చీపురుపల్లి ఆర్ఇసిఎస్ పరిధిలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగ నియమకాలు జరిపిన ఉన్నత అధికారులందరినీ విచారించి నివేదిక అనంతరం చర్యలు చేపట్టాలన్నారు.

## కొండగుంపాం గ్రామాన్ని సందర్శించిన డిఎల్‌పిఓ శిరీషరాణి



నెల్లిమర్ల, జూన్ 25 ప్రభాతవార్త : మండలంలోని కొండగుంపాం గ్రామాన్ని విజయనగరం డివిజనల్ పంచాయతీ అధికారి శిరీష రాణి బుధవారం ఉదయం పరిశీలించారు. గ్రామంలో ప్రతిరోజు జరుగుతున్న చెత్త సేకరణ విధానంపై ఆరా తీశారు. గ్రామ పెద్దల సమక్షంలో చెత్త సేకరణ విధానంపై వివరించారు. గ్రామంలోని రక్షిత నీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంక్‌ను పరిశీలించారు. ట్యాంకును పరిశుభ్రం చేస్తున్న తీరుపై సమీక్ష చేశారు. ఎస్.డబ్ల్యు.పి.ఈ కేంద్రాన్ని వారం రోజుల్లో పూర్తిస్థాయి వినియోగంలోనికి తీసుకురావాలని ఆమె పంచాయతీ కార్యదర్శిని, సిబ్బందిని ఆదేశించారు. గ్రామ సర్పంచ్ పతివాడ అప్పన్న, డి ఆర్ పి సి జిల్లా కోఆర్డినేటర్ బి. సుద ర్శన్ పట్నాయక్, ఈ.ఓ.పి.ఆర్.డి శంకర్ జగన్నాథం, పంచాయతీ కార్యదర్శి ఎల్.తవుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.సుప్రజ, రహీం తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా నివారణపై అవగాహన: సిడిపిఓ రాజ్యలక్ష్మి

బలిజిపేట, జూన్ 25 ప్రభాతవార్త: జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వరంలో బలిజిపేట ప్రాజెక్టు సిడిపిఓ కే రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లా బాలల సంరక్షణ విభాగం మిషన్ వాత్సల్య సిబ్బంది కలిసి బుధవారం బలిజపేట గవర్న మెంట్ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ హై స్కూల్



మరియు కస్తూర్బా స్కూల్ మరియు కాలేజీలో సిడిపిఓ కే.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యకలాపాల అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్య రహిత బలిజిపేట మండలం, పార్వతిపురం మన్యం జిల్లాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా లీగల్ ప్రొఫెషన్ ఆఫీసర్ పి శ్రీధర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు బి. పద్మావతి, ఎస్. సులేఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం రావాడ హరికృష్ణ మహిళా సంరక్షణ అధికార లు సంధ్య రాణి, రేవతి, జూనియర్ కాలేజ్ లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి : ఎక్సైజ్ సీఐ రాజేష్



శృంగవరపుకోట, జూన్ 25 ప్రభాతవార్త : మత్తు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్.కోట ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ సీహెచ్. రాజేష్ తెలిపారు. బుధవారం ధర్మవరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.కోట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.కనకలక్ష్మి ఆధ్వర్యంలో "మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యమే ముద్దు" కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ దస్తగిర్, ఎక్సైజ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న బొబ్బిలి ఇందిరా డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

బొబ్బిలి, ప్రభాతవార్త : ఇందిరా డిగ్రీ కాలేజీలో ఈ నెల 28న క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ వాళ్లకు అప్పల నాయుడు తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకులు టెన్త్ నుండి బీటెక్ డిగ్రీ వరకు చదివిన విద్యార్థులు పాల్గొనవచ్చుని అన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్,
డి.నెం.30-15-169, 1వ అంతస్తు, కె.ఎస్.టవర్,
సరస్వతి పార్క్ దగ్గర, విశాఖపట్నం-530020 (ఏపీ)

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :
1. M/s SYAM ఇండస్ట్రీస్, ప్లాట్ నెం.77 & 78, APIIC గ్రోత్ సెంటర్, K K ఇంజనీరింగ్ వర్క్స్, గొల్లపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా.
2. శ్రీ కాంద్రేగుల శ్యామ్ గణేష్, డోర్ నెం.63-6-60A/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం వార్డ్ నెం.48, విశాఖపట్నం-530011.
3. శ్రీ కాంద్రేగుల కోటేశ్వరరావు, డోర్ నెం.63-6-60A/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం వార్డ్ నెం.48, విశాఖపట్నం-530011.
4. శ్రీమతి కాంద్రేగుల హేమ శాంతి లక్ష్మి, డోర్ నెం.63-6-60A/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం వార్డ్ నెం.48, విశాఖపట్నం-530011.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు/సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం – జారీ చేసిన 20.05.2023 నాటి నోటీసు మరియు తేది. 18.08.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది. 18.08.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

మెస్సర్స్ కె కె ఇంజనీరింగ్ ప్రొప్రయిటర్ కాంద్రేగుల కోటేశ్వరరావు పేరునగల ఆస్తి: విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, సర్వే నెం. 21 భాగం, ప్లాట్ నెం. 77 & 78, బొబ్బిలి ఎపిఐఐసి గ్రోత్ సెంటర్ నందు 3167.46 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 99 & 100, దక్షిణం: ప్లాట్ నెం. 76, పడమర: 24 మీ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 79.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా రూ.82,69,155.86 (అక్షరాల ఎనభై రెండు లక్షల అరవై తొమ్మిది వేల నూట యాభై ఐదు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోవలని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 13.06.2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## కోళ్ల ఫారం షెడ్లు ఎత్తివేయాలి: స్థానికుల ఆందోళన

దత్తిరాజేరు. జూన్ 25 ప్రభాతవార్త :మండలంలోని కోమటిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో కోళ్ల ఫారం షెడ్లు నిలుపుదల చేయాలని లేకపోతే అనారోగ్యాలుతో గురై మా కుటుంబాలు నాశనం అవుతామని అదే గ్రామానికి చెందిన మార్పిన అప్పలనాయుడు, కామేష్, సిహెచ్ అప్పారావు, చుట్టుపక్కల నివాసముంటున్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి పది మీటర్ల దూరాన చుట్టూ ఇళ్లల మధ్యలో మూడు కోళ్ల ఫారం షెడ్లు నిర్మించారు. ఫారం కోళ్లకి వ్యాక్సిన్ వేయడం వాటికి మేతలు పెట్టడం దాని



ద్వారా కోళ్ళుగెత్తం తయారై విపరీతమైన చెడు వాసన మా ఇళ్లల్లోకి వచ్చి ఆ కంపుని భరించ లేకపోతున్నామని ఈగలు, దోమలు చేరి ఆహార పదార్థాలు తినడం వల్ల మేము అనారోగ్యాలకు గురవుతున్నామని మాకు షుగరు బీ.పీ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నామని వాటికి తోడు కోళ్ల ఫారం షెడ్లు పెట్టి మమ్మల్ని ఆరోగ్యపరంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కోళ్ల ఫారం షెడ్ ఎత్తివేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 8మందికి జరిమానా

మక్కువ, జూన్ 25 ప్రభాతవార్త: మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఎనిమిది మంది వాహనదారులకు సాలూరు జూనియర్ సివిల్ జడ్జి ఒక్కో వ్యక్తికి 10,000 రూపాయలు చొప్పున జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని, అపరాధ రుసుము చెల్లించిన వ్యక్తులు మరల మద్యం తాగి వాహనాలు నడిపితే లైసెన్సులు క్యాన్సిల్ చేస్తామని, అపరాధ రుసుముతో పాటు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని వాహనదారులకు జడ్జి సూచించారని స్థానిక ఎస్ఐ వెంకటరమణ తెలిపారు.



బుధవారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్టోళ్ల ప్రశాంత్ పాటిల్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న హారీష్‌రావు

# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అధికారం తథ్యం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హారీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అబద్దాల్లో సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పోటీ పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్టోళ్ల ప్రశాంత్‌పాటిల్ ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేటలో హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రశాంత్ పాటిల్‌కు బిఆర్ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ 18 నెలలపాలనలో చేసిందేమిలేదన్నారు. కెసిఆర్ పేదలకు ఇచ్చిన పథకాలను రద్దు చేశారని తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలన మాటలు ఎక్కువ పాలన తక్కువగా మారిందన్నారు. పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ బహిరంగ చర్చకు పోదాం అంటున్నారు ఎక్కడికి రమ్మంటాడో చెప్పాలని తాను సిద్దంగా ఉన్నానని తెలిపారు. సర్కారుకు దమ్ముంటే 40రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించుకొని అందరం ఐక్యతతో ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, విఠల్, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




బుధవారం జలసాధన కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

# రైతుల కోసం ఎంతవరకైనా వెళ్తా

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, జూన్ 25, ప్రభాతవార్త :** రైతులకు న్యాయం చేయడానికి ఎంతవరకైనా వెళ్తానని, అవసరమైతే ఎమ్మెల్యే పదవి త్యాగానికి సిద్ధంగా ఉన్నానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో బుధవారం జలసాధన కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తాను రైతు బిడ్డను వ్యవసాయంపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి 12 గ్రామాల రైతులకు సాగునీరు అందించే బాధ్యత తనపై ఉందన్నారు. ఉమ్మడి జిల్లా మంత్రికి, ఇన్‌చార్జి మంత్రికి సిద్దిపేట ప్రాంతంలోని మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయక సాగర్ రిజర్వాయర్లపై కనీస అవగాహన లేదన్నారు.

దుబ్బాక నియోజక వర్గంలో ఉన్న మల్లన్నసాగర్ నుంచి ఈ ప్రాంత రైతులకు సాగు నీరు ఎందుకు అందివ్వరని ప్రశ్నించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న ఆర్. కృష్ణయ్య

# తొలగించిన కేర్ టేకర్లను మళ్లీ తీసుకోవాలి

## రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి తొలగించిన అసిస్టెంట్ కేర్ టేకర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం అసిస్టెంట్ కేర్ టేకర్ల (అగనెస్ట్ వార్డెన్) ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పది సంవత్సరాలుగా పనిచేస్తూ, పిల్లలకు తల్లి తండ్రులకు మాదిరిగా సేవలు అందించిన 263 మంది అసిస్టెంట్ కేర్ టేకర్లను విధుల నుండి తొలగించటం అన్యాయమన్నారు. తక్షణమే ప్రభుత్వం తొలగించిన కేర్ టేకర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ కేర్ టేకర్లను అకారణంగా తొలగించటం ఏమి న్యాయమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగంలో చేరిన వీరిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం పునః ఆలోచన చేసి, తొలగించిన గురుకుల ఉద్యోగస్తులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో అసిస్టెంట్ కేర్ టేకర్ల ఐక్యవేదిక అధ్యక్షులు ప్యాందుల జయేందర్, ఉపాధ్యక్షులు నర్సింగ రావు, విరూప, ప్రధాన కార్యదర్శి బి.కరుణాకర్, కార్యదర్శి వలియేటి రాజు, కోశాధికారి బి.రాజు, ప్రచారకార్యదర్శి వి.మల్లేష్, మహిళా నాయకులు మమత, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసు.. కుటుంబం అక్రమ నిర్బంధం

# ఇల్లందు ఇన్‌స్పెక్టర్‌పై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పోలీసు స్టేషన్‌లో వరకట్న వేధింపుల కేసుకు సంబంధించి ఒక కుటుంబం మొత్తాన్ని పోలీసు స్టేషన్‌లో 12 గంటల పాటు నిర్బంధించి వారిపై ఒత్తిడితెచ్చి, రాజీ కుదుర్చుకోవాలని భయభ్రాంతులకు గురిచేసినందుకు ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణను మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి సస్పెండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 19వ తేదీన రాంరెడ్డితో పాటు ఆయన భార్య ఇతర కుటుంబ సభ్యులను ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఎలాంటి కేసు నమోదు చేయకుండానే 12 గంటల పాటు అక్రమంగా నిర్బంధించా రని ఫిర్యాదు అందింది. రాంరెడ్డి కోడలు చేసిన ఫిర్యాదుపై ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఎలాంటి విచారణ చేయకుండానే, కేసు నమోదు చేయకుండానే అందరిని నిర్బంధించి, భయభ్రాంతులకు గురిచేసినట్లు దీనిపై విచారించిన జిల్లా పోలీసు అధికారులు తేల్చారు. ఈ క్రమంలో రాంరెడ్డి భార్య పద్మజ పోలీసు స్టేషన్‌లోనే అనారోగ్యానికి గురై స్పృహతప్పగా ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆమె ప్రస్తుతం కోలుకుంటోంది. ఈ ఘటనపై విచారించిన జిల్లా పోలీసు అధికా రులు ఇందులో ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ చట్ట వ్యతిరేకంగా వ్యవహరించినట్లు తేల్చారు. దీనిపై అందిన నివేదిక ఆధారంగా ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణను ఐజి చంద్రశేఖర్ రెడ్డి సస్పెండ్ చేశారు.

# హోంగార్డులకు ఉన్ని జాకెట్లు, రెయిన్ కోట్లు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** వర్షాకాలం మొదలవడంతో రాష్ట్రంలోని ఆయా జిల్లాలలో విధులు నిర్వహించే హోంగార్డులకు ఎలాంటి ఇబ్బందులు లే కుండా వుండేందుకు పోలీసు శాఖ ఉన్ని జాకెట్లు, రెయిన్ కోట్లు అందించింది. డిజిపి కార్యాలయంలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో హోంగార్డుల విభాగం అదనపు డిజి స్వాతి లక్రా వీటిని హోంగార్డులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోంగార్డుల సంక్షేమం కోసం సర్కారు ఎన్నో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తం గా వున్న అందరు హోంగార్డులకు ఉన్ని జాకెట్లు, రెయిన్ కోట్లు అందజేస్తామని ఆమె తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా బడ్జెట్ మంజూరయ్యిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పి అండ్ఎల్ ఐజి రమేష్‌తో పాటు హోంగార్డుల కమాండంట్ వెంకటేశ్వర్లు, డిఎస్‌పి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రణాళికలు

## మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా మంత్రి జూపల్లి సోమశిల, అమరగిరి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నార్లాపూర్ రిజర్వాయర్, కొల్లాపూర్‌లోని మాధవస్వామి ఆలయం, జెటప్రోలు మదనగోపాల స్వామి దేవాలయాన్ని సందర్శించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్నఅవకాశాలనుక్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్టమెంట్(సాస్కి) పథకం కింద రూ.68.10 కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో పర్యావరణం, జల వనరులు, ఆలయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ గేమ్స్ కు పుష్కలమైన వనరులు ఉన్న సోమశిల, అమరగిరి ద్వీపం, ఈగలపెంటను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పర్యాటక శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు సంబంధించిన ప్రతిపాదనలు, కార్యాచరణపై పర్యాటక శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని, రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వ యంతో ముందుకు వెళ్లాలన్నారు. త్వరలో టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకెళ్తామని, ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్టమెంట్(సాస్కి) పథకంకింద రూ.68.10 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఆ నిధులతో పర్యావరణం, జల వనరులు, ఆలయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ గేమ్స్‌కు పుష్కలమైన వనరులు ఉన్న సోమశిల, అమరగిరి ద్వీపం, మల్లేశ్వరం, ఈగలపెంటను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. క్లస్టర్ 1: ఈగల పెంట అరైవల్ జోన్, ఈగలపెంట విహార యాత్ర, ఈగలపెంట రివర్ క్రూయిజ్, చెంచు ట్రైబల్‌ఎక్స్పిరియన్స్, క్లస్టర్ 2: సోమశిల వెల్నెస్ అండ్ స్పిరిచ్యువల్ రిట్రీట్ ఉంటాయని అన్నారు. సోమశిలలో బోటింగ్ జెట్టి, అమరగిరి ద్వీపంలో బోటింగ్ జట్టి, కాటేజీలు, స్విమ్మింగ్ పూల్, కేఫ్టేరియా, స్పా, వెల్ నెస్ సెంటర్, ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్, ఇతర సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్ర మంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు, కలెక్టర్ బదావత్ సంతోష్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఘనంగా డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం..




**హైదరాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మాదక ద్రావ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణ వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అందరితో కలిసి డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాల్ని జరుపుకున్నారు. నక్లెస్ రోడ్డు జల వీహార్ ముందు నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక దినోవత్సవంలో తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ పాల్గొన్నారు. ఎక్సైజ్ శాఖ పోలీసులు, అధికారులు సీనియర్ సిటిషన్లు, విద్యార్థులు, యువత, పలు స్వచ్చంద సంస్థలతో కలిసి అన్ని జిల్లా కేంద్రాల్లో డ్రగ్‌ను వినియోగించ వద్దని ప్లా కార్డులతోను, బ్యానర్లతో ర్యాలీలు నిర్వహించారు. సభలు, సమావేశాలు నిర్వహించిడ్రగ్స్ వాడకం, అమ్మకం, రవాణ ఎన్‌పీడీఎస్ యాక్ట్ కింద నేరంగా పరిణనించబడుతుందని ప్రజలకు సమాచారం అందించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, జీవితాలు ఎలా ఉంటాయనే విషయాలపై ఎక్సైజ్ పోలీసులు యువతకు అవగహన కలిపించారు. నిజామాబాద్, వరంగల్ అర్బన్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, సిద్దిపేట, జనగామ, సిరిసిల్ల, నిర్మల్‌తో పాటు ఇతర జిల్లాల డిప్యూటి కమిషనర్లు, ఎక్సైజ్ సూపరిండెంట్లు పోలీసులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్ పై ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించి డ్రగ్స్ పై అవగాహన కల్పిన ఎక్సైజ్ అధికారులకు, సిబ్బందికి అబ్కారీ శాఖ కమిషనర్ సి.హరికిరణ్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం డ్రగ్స్ నిషేదత దినోత్సవాన్ని తెలంగాణ వ్యాపంగా ఘనంగా నిర్వహించినందుకు అభినందించారు.

# ఏనుగుదంతాలు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

**హైదరాబాద్, జూన్25, ప్రభాతవార్త:** ఏనుగులకు దంతాలు కట్‌చేసి అక్రమంగా విక్రయాలు జరుపుతున్న ముఠాను రాచకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై బుధవారం ఎల్బీనగర్ సీపీ క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. ఏపీలోని రాయచోటికి చెందిన రేకులకుంట ప్రసాద్, లోకేశ్వర్‌రెడ్డిలు ఒక ముఠాగా ఏర్పడి ఏనుగుదంతాలను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ క్రమంలో తిరుపతి శేషాచల అడవుల్లో ఏనుగుల దంతాలను కొల్లగొట్టి నగరానికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా వారిపై అటవీశాఖ, ఎస్వోటీ పోలీసుల నిఘా ఏర్పాటు చేసి జాయింట్ ఆపరేషన్ చేయగా బస్సులో 5.6కేజీల రెండు ఏనుగు దంతాలను తరలిస్తుండడంతో తనిఖీ చేసి వెలుగుచూసిందన్నారు. ప్రసాద్‌ను అరెస్ట్ చేసి దంతాలను స్వాధీనం చేసుకున్నారు. ఇది అంతర్జాతీయ మార్కెట్లో సుమారు రూ.3కోట్ల పైబడే ఉంటుందని పేర్కొన్నారు. రూ. 60లక్షల వరకు బహిరంగమార్కెట్లో విక్రయిస్తున్నారన్నారు. అయితే ఇవి ఒరిజినల్ దంతాలా కాదా అని ఫారెస్ట్ వాళ్ళతో చెక్ చేయించినట్లు వివరించారు. వారిద్దరికీ జైల్లో పరిచయం కావడంతో విడుదలై ముఠాగా ఏర్పడి అక్రమదందాకు తెరలేపారని తెలిపారు. వైల్డ్ లైఫ్ యాక్ట్ 1972 ప్రకారం ఇది చట్టరీత్యా నేరమన్నారు. అక్రమకలాపాలపై ప్రత్యేకదృష్టిసారించామని పేర్కొన్నారు. లోకేశ్వర్‌రెడ్డి పరారీలో ఉన్నాడు. త్వరలో పట్టుకుంటామని వివరించారు. గతంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో ప్రసాద్ నిందితుడిగా ఉన్నాడని సుధీర్‌బాబు తెలిపారు.

# రాష్ట్రంలో భారీగా భూ సమస్యలు, 8 లక్షలకు పైగా దరఖాస్తులు

**హన్మకొండ బ్యూరో, జూన్ 25 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ఇటీవల ముగిసిన విషయం తెలిసిందే. భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. 3 దశల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నాలుగు మండలాల్లో ముందుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆ తర్వాత రెండో దశ కింద మరో 28 మండలాల్లో దరఖాస్తులను స్వీకరించారు. మూడో విడతగా మిగిలిన మండలాల్లో నిర్వహించారు. మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు అందాయి. రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు అందాయి. సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపారు. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42వేల దరఖాస్తులు అందాయి. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను పంపిణీ చేశారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేశారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

## తక్షణమే 42 బిసి రిజర్వేషన్‌తో స్థానిక సంస్థల ఎన్నికలు జరపండి

## బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీలోపు జరిపించాలని ఇచ్చిన తీర్పు, ప్రజాస్వామ్యాన్ని అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక చెంపపెట్టు లాంటిదని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ తొలి నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని, 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు కల్పించిన ఘనత భారతీయ జనతా పార్టీదే అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో గత 18 నెలలుగా స్థానిక ఎన్నికలు జరపకపోవడం అప్రజాస్వామికం అన్నారు. ప్రజా ప్రతినిధి లేకపోవడం వల్ల గ్రామాల్లో ఎక్కడికక్కడ అభివృద్ధి కుంటుపడిందని, కనీస సౌకర్యాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 బిసి రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల్లో అమలు చేస్తూ వెంటనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.

# హారీష్! ధైర్యం ఉంటే బనకచర్లపై ప్రత్యేక చర్చకు డిమాండ్ చెయ్

## పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహాన్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్25, ప్రభాతవార్త:** హరీష్‌రావు నీకు దమ్ము, ధైర్యం ఉంటే ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి మీ పార్టీ నుంచి లేఖ ఇచ్చి డిమాండ్ చేయ్ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల పైన చర్చకు సిద్ధమా అని సూటిగా, స్పష్టంగా సవాల్ విసిరారని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి కోరారు. సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడూతూ హరీష్‌రావు నువ్వు నోటికొచ్చినట్లు వాగుతున్నవు బనకచర్ల పైన అసెంబ్లీ సమావేశానికి ఎందుకు నువ్వు, నీ మామ భయపడుతున్నరని నిలదీశారు. తెలంగాణకు గత పదేళ్లలో నీటి వాటాల విషయంలో మీరు చేసిన ద్రోహాన్ని అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు చేస్తామన్న భయమా? అనిఆయన నిలదీశారు. మీరు పెట్టిన అడ్డగోలు సంతకాలతో కృష్ణా జలాల్లో కేవలం 299 టిఎంసిల వాటా మాత్రమే తెలంగాణ కు వచ్చిం దన్న విషయంపైన నిలదీస్తమని భయమా.? అని ఆయన అన్నారు. గోదావరిలో 3000 టీఎంసీ ల మిగులు జలాలు ఉన్నాయని, అవి వాడుకొని రాయలసీమను రతనాల సీమ చేయమని నీ మామ చెప్పిన బడాయి కబుర్లు బయటకు వస్తాయని టెన్షనా మీకు?!! అని ఎద్దేవా చేశారు. గోదావరిలో మిగులు జలాలు మీ ఇష్టం వచ్చినట్లు వాడుకోమని నాటుకోడి, రాగి సంగటి కింద రాసిచ్చిన విషయాలు చర్చకు వస్తాయని చర్చకు రాకుండా తప్పించుకొంటున్నారాఅని ఆయన ఎద్దేవా చేశారు. కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరాన్ని కూల్చిన దద్దమ్మలు, సన్నాసులు మీరని విమర్శించారు. దద్దమ్మ హరీష్ రావు ముందు మేడి గడ్డ ఎందుకు కుంగిపోయిందో సమాధానం చెప్పు అని ఆయన కోరారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ఎంత వరకు వచ్చిందో అందరూ చూస్తున్నారు? కల్వకుర్తి, నెట్టెం పాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడితే మీరు పూర్తి చేయలేకపోయారని ఆవేదన చెందారు.

# బూర్గంపాడు ఘటనలో నివేదిక కోరాం

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ జూన్ 25 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని ఇరవెండి ఫారెస్ట్ బీట్లో లోని కొసగుంపు వలస ఆదివాసీ గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనపై తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఫారెస్ట్ భూమికి కందకాలు తవ్వేందుకు వెళ్లిన జేసీబీని కొసగుంపుకు చెందిన వలస ఆదివాసీ మహిళలు అడ్డుకున్న నేపథ్యంలో చోటు చేసుకున్న ఘర్షణ విషయంలో మంత్రి సురేఖ, జిల్లా అటవీ అధికారులను, జిల్లా ఉన్నతాధికారులను నివేదిక కోరుతానని చెప్పారు. ఈ మేరకు మంత్రి సురేఖ మీడియాకి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కందకాలు తవ్వకుండా జేసీబీకి అడ్డుగా మహిళలు బైఠాయించగా, ఫారెస్ట్ అధికారులు మహిళలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వలస ఆదివాసీ మహిళలకు, ఫారెస్ట్ అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నదని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కాగా, ఇదే విషయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి అనసూయ సీతక్క కూడా మంత్రి సురేఖతో ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడారు. నివేదిక వచ్చిన తర్వాత తదనుగుణంగా ముందుకు వెళదామని అటవీ మంత్రి సురేఖ, సీతక్కకు హామీనిచ్చారు.

# ఢిల్లీలో జరిగే బోనాల ఉత్సవాలకు రండి

## టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌కు మహంకాళీ దేవాలయ కమిటీ ఆహ్వానం



**హైదరాబాద్, జూన్25, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీ తెలంగాణ భవన్ లో ఈ నెల 30, జులై 1,2 తేదీల మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలకు రావాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయం కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. బుధవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ ను ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్లు కె.విష్ణు గౌడ్, కె.వెంకటేష్, సాంస్కృతిక కార్యదర్శి ఎ.వినోద్ కుమార్, గడ్డం రవి, కాంగ్రెస్ నేత డి.ఎల్.నర్సింగ్ గౌడ్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఢిల్లీలో గత పది సంవత్సరాల నుండి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయనకు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలియజేశారు.

# నక్సలైట్ల హత్యలపై మాట్లాడే పౌరహక్కుల సంఘం లవ్ మర్డర్లపై ఎందుకు గొంతు విప్పరు?

## ఎన్ఎస్‌యుఐ కో-లివింగ్‌పై దృష్టి సారించాలి

## మాజీ ఎంపి వి.హనుమంతరావు



**హైదరాబాద్, జూన్ 25,ప్రభాతవార్త:** నక్సలైట్ల హత్యలపై మాట్లాడే పౌరహక్కుల సంఘం వాళ్ళు లవ్ మర్డర్లపై ఎందుకు గొంతు విప్పరని మాజీ ఎంపి వి. హనుమంతరావు ధర్మసందేహం వ్యక్తంచేశారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ హైటెక్ సిటీలో కొలివింగ్‌ను ఆపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ను కోరినారు. ఒకే హాస్టల్ లో ఆడపిల్ల, మగ పిల్లలు కలిసి ఉంటున్నారని హనుమంతరావు ఆవేదన చెందారు. హైదరాబాద్ నెంబర్ వన్ సిటీ కావాలంటే ఇలాంటి వాటిని కట్టడి చేయాలని ఆయన కోరారు. ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం కోలివింగ్ మీద దృష్టి పెట్టాలని అన్నారు. గతంలో ఫ్యాక్షన్ మర్డర్స్ ఉండేవి, ఇప్పుడు సొంత భర్తను, కూతురు తల్లిని చంపడం అనేది దారుణం అన్నారు. ఇప్పుడు లవ్ మర్డర్స్ జరుతున్నాయని అన్నారు. ఇలాంటి వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయొద్దని రిక్వెస్ట్ చేశారు. సమాజం ఎటు వైపు పోతుందని భయమేస్తుందని ఆవేదనచెందారు. ఇలాంటి మర్డర్స్‌ను హ్యూమన్ రైట్స్ టేక్ అప్ చేయాలి సైకాలజిస్టులు, ఇంటలెక్చవల్స్ ఆలోచన చేయాలని అన్నారు. తప్పు జరుగు తుందని అన్నారు. సవిత్రిభాయ్ పూలే ను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.

26- 6pg 9 chel.qxd:26- 6pg 9 chel.qxd 1/1/02 6:44 AM Page 1



# మహిళల ఆరోగ్య సమస్యల కోసం..



నెలసరి.. ప్రతి నెలా మహిళల్లో ఇది సహజంగా జరిగే ప్రక్రియ అయినా ఇప్పటికీ దీని చుట్టూ ఎన్నో **అపోహలు, మూఢనమ్మకాలు, వీటి కార ణంగా ఎంతోమంది మహిళలు తమ ఆరోగ్య సమస్యలను బయటపెట్టలేకపోతున్నారు.** అందుకే ఈ మౌనాన్ని బద్దలుకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. గుజరాత్‌కు చెందిన గీత సోలంకి. ప్లాస్టిక్ శ్యాని టరీ ప్యాడ్స్ కారణంగా టీనేజ్‌లోనే తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్న ఆమె. దీన్ని ప్రత్యామ్నాయంగా, స్కిన్ ఫ్రెండ్లీగా,పార్యావరణహితంగా ఉండేలా శ్యానిటరీ ఫ్యాడ్స్ తయారు చేయాలన్న ఆలోచన చేసింది. ఇదే క్లాత్ ప్యాడ్స్ తయారీకి శ్రీకారం చుట్టింది. ఇవే ఇప్పుడు లక్షల మంది గ్రామీణ మహిళలకు నెలసరి నేస్తాలుగా మారిపోయాయి.

**ఓపెన్‌గా మాట్లాడుకునే వాళ్లం...** గుజరాత్‌కు చెందిన గీతది వ్యవసాయాధారిత కుటుంబం, టీనేజ్‌లోనే బార్తోలిన్ సిస్ట్ (వెజైనాకు దగ్గరలో ఉంటే బార్తోలిన్ గ్రంథుల్లో ఏర్పడే కణితి) అనే సమస్య బారిన పడిందామె. దీనివల్ల తీవ్ర నొప్పి ఉండటం వెదుర్కొన్న ఆమెకు పిరియడ్స్ సమయంలో మరింత ఇబ్బందిగా అనిపించేది. ముఖ్యంగా బయట దొరికే శ్యానిటరీ ప్యాడ్స్ వాడడం వల్ల ఆ భాగంలో నొప్పి మరింత తీవ్రమవుతుంది. ఇదే సమస్య గురించి తన తల్లితో పంచుకోగా క్లాత్ వాడమని సూచించింది. అయితే, మొదట్లో దీన్ని తిరస్కరించినా.. ఆ తర్వాత క్లాత్ వాడకం వల్లే తన సమస్య క్రమంగా తగ్గుతుందని చెబుతోందామె. మాది ఉమ్మడి కుటుంబం.. ఇంట్లో ఆడవాళ్లమందరం ఒకచోట చేరి అన్ని విషయాల గురించి మాట్లాడుకునేవాళ్లం. శ్యానిటరీ ప్యాడ్స్ వాడకం గురించి తరచూ మా కజిన్స్ తమ అనుభవాలు, అభిప్రాయాలు పంచుకునే వారు ప్లాస్టిక్‌తో తయారుచేసిన ప్యాడ్స్ వాడడం వల్ల తామెంత అసౌకర్యానికి గుర్చి చెప్పేవారు. ఇదిలా ఉంటే నాకున్న వెజైనల్ సమస్య కారణంగా ఈ ప్యాడ్ కంటే క్లాత్ ఉత్తమమనిపించింది. నెలసరి సమయంలో అమ్మ సలహాతో దీన్ని వాడడం మొదలుపెట్టాకే సమస్య నక్రమంగా తగ్గుముఖం పట్టడం గమనించా. ఈ ఆలోచనతోనే 2018లో 'యునీ ప్యాడ్స్' అనే సంస్థను ప్రారంభించా. అప్పటికే మార్కెట్లో ఉన్న క్లాత్ ప్యాడ్స్‌ని పరిశీలించి.. వాటిలోని లోపాల్ని గుర్తించి నెలసరి రక్తాన్ని సమర్థంగా పీల్చుకొనే క్లాత్ మెటీరియల్ గురించి లోతుగా పరిశోధన చేశాకే.. నా సోదరితో కలిసి ఈ వ్యాపారాన్ని ప్రారంభించా.. అంటోంది గీత.

**ఎవరూ ముందుకు రాలేదు..!** సాధారణంగా వ్యాపారమంటే ఒకరిద్దరి వల్ల అయ్యే పని కాదు.. దీన్ని ముందుకు తీసుకెళ్లాలంటే విభిన్న నైపుణ్యాలున్న వ్యక్తులు బృందంగా కలిసి పనిచేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా క్లాత్ "ప్యాడ్స్ కుట్టాలంటే కుట్టు పని తెలిసిన మహిళలు కావాలి. కానీ ఇప్పటికే నెలసరిపై ఉన్న అపో హాలు, మూఢనమ్మకాల కారణంగా ఎవరూ ముందుకు రాలేదు.. ఆ సమయంలోనే ఓ ఆలోచన చేశానంటోంది గీత. శ్యానిటరీ ప్యాడ్స్ కుట్టడానికి రమ్మంటే మహిళలెవరూ ముందుకు రాలేదు. కొంతమంది ఆసక్తి ఉన్నా ఇంట్లో వాళ్లు రానివ్వ లేదు. అందుకే తెలివిగా ఆలోచించా.



కుట్టుపని నేర్పిస్తామని చెప్పి ఆసక్తి ఉన్న వారిని పనిలో చేర్చుకున్నాం. అప్పటిదాకి ఎండలో కూలి పనిచేసి చెమటోడ్చిన వారు అలా నీడలో పనిచేయడానికి వీలుగా భావించారు. తయారీలో శిక్షణ ఇచ్చాం. ఆ తర్వాత తమ నెలసరి అనుభవాల గురించి చర్చకు వచ్చేవి. ఆపై తమ నెలసరి అనుభవాల గురించి ఒకరితో ఒకరు బహిరంగంగా పంచుకోవడమూ గమనించా మార్పు మొదలైందనిపించింది. అలా 11 మంది మహిళా సిబ్బందితో మొదలైన మా సంస్థలో ఇప్పుడు సుమారు 200 మంది దాకా పనిచేస్తున్నారు.

**మా 'కిట్'లో ఏముంటాయంటే...** తొలుత తయారుచేసిన క్లాత్ ప్యాడ్స్‌ని పలువురు స్థానిక మహిళలకు అందించి.. వాళ్లిచ్చిన ఫీడ్‌బ్యాక్ సహాయంతో అందులో మార్పులు చేర్పులు చేశారు గీత. అలా తుది ఉత్పత్తిని తీసుకొచ్చారామె. అయితే కేవలం క్లాత్ ప్యాడ్స్ అందించడంతోనే సరిపెట్టుకోవాలనుకోలేదు గీత. నాలుగు క్లాత్ ప్యాడ్స్, లీక్‌ప్రూఫ్ స్టోరేజ్ పౌచ్, హాట్ వాటర్ బ్యాగ్, సబ్బు, వంటి వస్తువులన్నీ కలిపి యునీప్యాడ్ కిట్‌గా రూపొందించి మార్కెట్లోకి తీసుకొచ్చారు. తేమను పీల్చుకునే గుణం ఉన్న నాలుగు లేయర్లతో మా క్లాత్ ప్యాడ్‌ని రూపొందించాం. ఆఖరి లేయర్లో పియుఎల్ ఫ్యాబ్రిక్ వాడాం. ఇది లీక్ కాకుండా రక్షణ కల్పిస్తుంది. ఇక సాధారణ ప్యాడ్స్‌కి వింగ్స్ అనుసంధానమై ఉన్నట్లు.. మా ప్యాడ్‌కీ క్లాత్‌తో తయారుచేసిన వింగ్స్ ఉంటాయి. వాటికి రెండు బటన్స్ అమర్చాం. ఈ బటన్స్‌తో ప్యాడ్‌ని ప్యాంటీక అనుసంధానించుకోవచ్చు. ఈ క్లాత్ ప్యాడ్స్‌ని శుభ్రం చేసుకొని తిరిగి ఉపయోగించుకోవచ్చు. ఏడాది పాటు మన్నేలా నాణ్యమైన మెటీరియల్స్‌తో వీటిని తయారుచేశాం. అంటూ తాము రూపొందించిన క్లాత్ ప్యాడ్ గురించి చెబుతున్నారు గీత.

ప్రస్తుతం గుజరాత్ వ్యాప్తంగా సుమారు 190 మంది కల్యాణీలు పనిచేస్తున్నారు. ఇక మరోవైపు 'అడేలీ' పేరుతో మరో కార్యక్రమాన్ని ప్రారంభించిన గీత.. ఈ వేదికగా నెలసరి అపోహల కారణంగా వివిధ పనులకు దూరమై ఉపాధి కోల్పోయిన మహిళలకు చేయూతను అందిస్తున్నారు. ఈ క్రమంలో స్కూళ్లు రెస్టరంట్లలో వారికి వంట పనులు అప్పగిస్తూ నెలసరి సహజ ప్రక్రియే కానీ కళంకం కాదని నిరూపిస్తున్నారు. ఇక ఇదే నేపథ్యంలో ఇదే పేరుతో రూపొందించిన డాక్యుమెంటరీకి 2022లో 'కేన్స్ క్రియేటివిటీ ఫెస్టివల్‌'లో 'సిల్వర్ గ్లాస్ లయన్' అవార్డు దక్కింది. ▫

# ఆ ఆహారంతో అతివలకు దీర్ఘాయుష్షు!



ప్రపంచంలో ది బెస్ట్ ఆహార విధానమేదీ? అని ప్రశ్నిస్తే మెడిటెరేనియన్ పుడ్డే అనేస్తున్నారు ఇప్పుడు ఏ ఆహార నిపుణులైనా. ఆ ఆహారం మగవాళ్లందరికీ అందించే మేలుని అటుంచితే- ఆడవాళ్ల విషయంలో నిజంగా అద్భుతమే చేస్తుందని చెబుతోంది తాజా పరిశోధన ఒకటి. హృద్రోగం, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులొచ్చే ప్రమాదాన్ని కూడా 23 శాతం తగ్గిస్తోందని అంటోంది. రోజువారీ ఆహారంలో పండ్లూ కాయగూరలూ, ధాన్యాలూ, గింజల్ని తీసుకోవడమూ.. చేపలకి, గుడ్లకీ ప్రాధాన్యం ఇవ్వడమూ. వంటల్లో ఆలివ్ నూనెనే ప్రధానంగా వాడటమూ.. ఎప్పుడోకానీ మటన్ లాంటివాటిని ముట్టక పోవడమూ.. క్లుప్తంగా ఇదే మెడిటెరేనియన్ ఆహార విధానమంటే కచ్చితంగా ఇలాగే ఉండాలని లేదు. దీనికి కాస్త దగ్గరగా ఉన్న ఆహారాన్ని తీసుకున్నా సరే మహిళల ఆరోగ్యాల్లో చక్కటి మార్పులు వచ్చాయంటున్నారు ఈ పరిశోధకులు. అమెరికాలోని నరబిగమ్ అండ్ విమెన్స్ హాస్పిటల్ శాస్త్రవేత్తలు ఇందుకోసం 25 వేల మంది స్త్రీలని.. పాతికేళ్ల పాటు పరిశోదించారు. వాళ్లలో ఈ ఆహారాన్ని తీసుకుంటున్నవారిలో జీవక్రియ (మెటబాలిజం) రేటు చక్కగా ఉండటం, నడివయసు దాటినా సహజం ఇన్సులిన్ తగ్గక పోవడం, చెడు కొవ్వు పెరగక పోవడం చూశామంటున్నారు. ఆ కారణంగానే ప్రాణాంతక వ్యాధులు వాళ్ళదరికి రాలేదని చెబుతున్నారు. ▫

# చిన్నారుల మ్యాచింగ్ రెయిన్‌కోట్స్















'వానావానా వల్లప్పా. వాటిట తిరుగు చెల్లప్పా' అంటూ చినుకుల్లో తడుస్తూ.. చిన్నారుల తెగ సంబరపడిపోయే వర్షాకాలం. ఈ సందడితోపాటు పిల్లల్లో ఉత్సాహం నింపడం కోసం రకరకాలుగా వస్తున్న రెయిన్‌కోట్స్ ఇవి. అవేంటో తెలుగుసుకుందాం.

ఒంటినంతా కప్పే మోడల్ మాత్రమే కాకుండా రెయిన్‌కోట్ ఇప్పుడు డైనోసార్, ఫైర్‌ఫైటర్ డిజైన్లలో సూట్, గౌను, బ్లేజర్, కాలర్ షర్ట్, పోంఛో, హుడెడ్ జాకెట్ అంటూ, సరికొత్త డిజైన్లలో చిన్నారులను ఆకర్షిస్తున్నాయి. సాధారణ దుస్తుల్లాగే అనిపిస్తూ, పిల్లలను వర్షను చినుకుల్లో తడవకుండా రక్షిస్తాయి. లోపలి దుస్తులను పొడిగానూ ఉంచుతాయి. జత కడుతున్నాయి... చెక్స్ పూల డిజైన్లు పరచుకున్న రెయిన్‌కోట్‌కు మ్యాచింగ్‌గా గొడుగు, బూట్లు కూడా వస్తున్నా



చిన్నారుల మనసుకు నచ్చే కార్టూన్లు, జంతువుల బొమ్మల ప్రింట్స్‌తో రెయిన్‌కోట్, గొడుగు మరింత ఆకర్షణీయంగా ఉంటున్నాయి. అలాగే సాధారణ వర్షాకాలం బూట్లులాంటివి మాత్రమే కాకుండా, నచ్చిన బూట్లకు కవర్స్‌లా తొడుక్కునేలా సౌకర్యంగా జిప్స్‌తో ఉండే కవర్లూ.. వస్తున్నాయి. దీంతో ఖరీదైన బూట్లు పాడవకుండా ఉంటాయి. అంతేకాదు మోకాళ్లపై వరకు వచ్చే ప్లాస్టిక్ సాక్సు లాంటివి మార్కెట్లో లభ్యమవుతున్నాయి. పలు డిజైన్ల పింట్‌తో వస్తున్న ఇవి ప్యాంటును తడవనివ్వకుండా ఉంచగలవు. ఈ సౌకర్యాలన్నీ పిల్లలను వర్షాకాలంలోనూ సరదాగా గడిపేలా చేస్తాయి. ▫









# సుగుణాల పండు నేరేడు



నల్లగా నిగనిగలాడే నేరేడు పండును చూస్తేనే నోరూరిపోతుంది. కండ తక్కువ, గింజ పెద్దది కనుక ఎన్ని తిన్నా తిన్నట్టే ఉండదు. ఇవి రుచిలోనే కాదు, ఆరోగ్యం అందించడంలోనూ ముందుంటాయి. వీటితో ఎన్ని లాభాలున్నాయంటే.

- నేరేడుపండ్లు తినటం వల్ల శరీరానికి అవసరమైన క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, భాస్వరం, పొటాషియం, సోడియం, సల్ఫర్, థియామిన్, రిబోఫ్లేవిన్, ఫోలిక్ యాసిడ్, ఎ,బి1, బి2, బి3, బి5, బి6, సి-విటమిన్లు అందుతాయి.
- రక్తపోటును తగ్గిస్తాయి, కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రిస్తాయి. గుండెకు మేలు చేస్తాయి.
- .బరువు తగ్గటంలో తోడ్పడతాయి.
- కీళ్లనొప్పులను నివారిస్తాయి.
- . కంటిచూపును మెరుగుపరుస్తాయి. గొంతులో వచ్చే సమస్యలను నివారిస్తాయి.
- . జుట్టు రాలదు. కుదుళ్లు దృఢంగా ఉంటాయి.
- శరీరంలో చేరిన మలినాలను హరింపచేస్తాయి.
- . కాలేయాన్ని సంరక్షిస్తాయి.
- మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.
- చర్మం కాంతితో మెరిసేలా చేస్తాయి.
- మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.
- రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
- జీర్ణ ప్రక్రియ సాఫీగా ఉంటుంది.
- రక్త హీనతతో బాధపడుతున్న వారు వీటిని తీసుకోవటం వల్ల సత్వర ప్రయోజనం ఉంటుంది.
- రక్తహీనతతో బాధపడుతున్న వారు వీటిని తీసుకోవటం వల్ల సత్వర ప్రయోజనం ఉంటుంది. ▫

## చెలి చిట్కా

జీలకర్రను దోరగా వేయించి మెత్తగా చూర్ణంచేసి 2 గ్రాముల మోతాదుతో కొద్దిగా నెయ్యికలిపి రోజూ రెండుసార్లు సేవిస్తే బాలింతలకు పాలు వృద్ధి చెందుతాయి. ▫

# వ్యథ: యోగాలో జాగ్రత్తలు పాటించాలి !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** నేను ఉన్నత లక్ష్యంతో యోగాసనాలు సాధన చేశాను. అయితే మరుసటి రోజు జ్వరం, కీళ్ళు, కండరాల నొప్పులు వచ్చాయి. విపరీతమైన అలసట, నీరసం ఆవహించింది. డాక్టరును కలసి మందులు వాడితే రెండు రోజుల తరువాత పూర్తిగా తగ్గింది. నా వయస్సు 45 ఏళ్ళు. ఎత్తు ఐదు అడుగుల నాలుగు అంగుళాలు, బరువు 70 కిలోలు ఉన్నాను. ఒక పెద్ద కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పని చేస్తున్నాను. ఇటీవల ఎక్కువగా ఒత్తిడికి గురవుతున్నాను. మధుమేహం బార్డర్‌లో ఉంది. రక్తపోటు కొద్ది ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగదినోత్సం రోజున యోగసాధన లక్ష్యంగా పెట్టుకున్నాను. యూట్యూబ్‌లో పలు క్లిష్టమైన యోగాసనాలు చూసి, వాటిపై అవగాహన పెంచుకున్నాను. అందులో ఆసనాలకు రారాజైన శీర్షాసనం, కొద్ది కష్టమైన మయూర ఆసనం, సర్వాంగాసనం, హలాసనం పశ్చిమోత్తానాసనం తదితర పది ఆసనాలను ఎంపిక చేసుకున్నాను. ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట సాధన చేశాను. అయితే మరుసటి రోజు జ్వరం వళ్ళు నొప్పులు వచ్చాయి. సహజంగా యోగ సాధన చేస్తే కీళ్ళు, కాళ్ల కండరాలు, నరాలు శక్తివంతం అవుతాయని అంటారు. మరి నాలో ఇలాంటి ప్రతికూల సమస్యలు ఎందుకు వచ్చాయో అర్థం కావాడం లేదు. అయితే తిరిగి యోగా సాధన కొనసాగించాలని భావిస్తున్నాను. దీనికి తగిన జాగ్రత్తలు సూచించగలరు. - ఒక సోదరి, గుంటూరు.



**జవాబు :** అమ్మా యోగాసనాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శారీరక శక్తి, మానసిక ప్రశాంతత చేకూరుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పలు శారీరక రుగ్మతలు నియంత్రణలో ఉంటాయి. తొలి నుంచి యోగ సాధన చేసే వారిలో రోగాలు, రుగ్మతలను ఎదుర్కొనే శక్తి ఉంటుంది. యోగాసనాలు నివారణ, నియంత్రణ చికిత్సా సాధనాలుగా ఉపయోగపడతాయి. అయితే ప్రారంభ దశలోనే యోగాను అతిగా సాధన చేయడం వల్ల దుష్ఫలితాలు తలెత్తే ప్రమాదం ఉంది. శారీరక స్థితి, శక్తి సామర్థ్యం తదితర అంశాలను బట్టి ఈ నష్టాలు ఉంటాయి. ముఖ్యంగా అతిసాధన వల్ల అంతర్గత గాయాలు అయ్యే అవకాశం ఉంది. కండరాల నొప్పులు బెణుకులు, కండరాలు పట్టేయడం, తలనొప్పి, అలసట వకారం లాంటివి రావచ్చు. అరుదుగా జ్వరం కూడా రావచ్చు. అయితే యోగాను సురక్షితంగా చేయడానికి పలు జాగ్రత్తలు పాటించాలి. ప్రాథమిక దశలో యోగ నిపుణుల సలహాలు తీసుకుని వారి పర్యవేక్షణలో సాధన ప్రారంభించాలి. ఎవరికి వారు తమ శారీరక సామర్థ్యం, సాగుడు గుణం పట్ల అవగాహన కలిగి ఉండాలి. యోగాసనాలలో ఎక్కువ వంగడం, సాగడం, మెలికలు తిరగడం లాంటి బంగిమలు ఉంటాయి. వాటిని ఒక రోజులో సాధించడం వీలు కాదు. నెమ్మది నెమ్మదిగా సాధన చేస్తుంటే పరిపూర్ణత రావడానికి నెల, రెండు నెలలు పట్టవచ్చు. యోగ సాధన సమయంలో నొప్పులు, బాధలు అనిపిస్తే ఆపేయాలి. నెమ్మది నెమ్మదిగా స్థాయి పెంచాలి. నొప్పులు, అలసట అనిపించినపుడు శవాసనంలో విశ్రాంతి తీసుకోవడం మంచిది. మీరు తొలి రోజే కష్టమైన ఆసనాలను ఉదయం, సాయంత్రం గంట చొప్పున సాధన చేయడం వల్ల సమస్యలు వచ్చాయి. ఇక మీదట జాగ్రత్తలు పాటిస్తూ సాధన ప్రారంభించండి. యోగ సాధన ఖాళీ కడుపుతో చేయాలి. ఆసనాలు చేయడానికి ముందు వాకింగ్ అప్ చేయాలి. అంటే శరీరాన్ని సంసిద్ధం చేయాలి. దీనికి కొన్ని పద్ధతులు ఉన్నాయి. గాలి వెలుతురు పరిశుభ్రత ఉండేలా ప్రదేశాన్ని ఎంచుకోండి. నెమ్మది, నెమ్మదిగా సాధన చేస్తూ వారం, వారం సమయం కొద్దిగా పెంచుకుంటూ పరపూర్ణత సాధించండి. ▫


# పావ్‌భాజీ మసాలా



వీధుల్లో దొరికే తినుబండారాల్లో చిన్నా పెద్దా అందరికీ నచ్చేస్తుంది పావ్ భాజీ. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. ఆ మసాలా పొడి గనుక సిద్ధంగా ఉంటే.. ఈ వర్షాకాలం ఎప్పుడంటే అప్పుడు వేడివేడిగా పావ్‌భాజీ తిని ఆనందించవచ్చు. పావ్‌భాజీ మసాలా కోసం.. ధనియాలు-4 టేబుల్ స్పూన్లు, జీలకర్ర- 2 టేబుల్ స్పూన్లు, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాలు-టేబుల్ స్పూన్ చొప్పున, సోంపు-ముప్పావు టేబుట్ స్పూన్, కశ్మీరీ ఎండుమిర్చి-8, లవంగాలు-10, యాలకులు-2, ఒక బిర్యానీ ఆకు, రెండు అంగుళాల దాల్చినచెక్క, చెంచా పసుపు సిద్ధంగా ఉంచుకోవాలి. కడాయిలో ధనియాలు, జీలకర్రలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. వాటిని పళ్లెంలోకి తీసి.. బిర్యానీ ఆకు, దాల్చినచెక్క, మిరియాలు, యాలకులు, లవంగాలు, సోంపులను వేయించాలి. చివర్లో కశ్మీరీ ఎండుమిర్చిని కూడా వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఆమ్‌చూర్ పౌడర్, పసుపు చేర్చి మెత్తడి పొడి చేయాలి. ఇక తినాలనిపించి నప్పుడు ఉల్లి, టొమాటో, క్యాప్సికం, బంగాళదుపం, బఠాణీలతో చేసే భాజీలో-పావ్‌భాజీ మసాలా జోడించాలి. పావ్‌లను వెన్నతో వేయించి.. భాజీతో తింటే మస్ట్ మజానే కదా! ▫



# ఓం సత్యనారాయణ స్వామినే నమః





ఆధ్యాత్మికం

**సాయిబాబా** ద్వారకామాయిలో దర్శనమిస్తున్న చిత్రాన్ని భావితరాలకు అందించిన కీర్తి శ్యామరావు జయకర్‌కు చెందుతుంది. ఆయన అనేక అనుభవాలను సాయి సన్నిధిలో పొందాడు. 1917 ఆషాడమాసం (సుమారు జూలై నెలలో వచ్చేది)లో జరిగిన సంఘటన ఆయన తెలిపారు. వర్దే అనే భక్తుడు సత్యనారాయణ పూజను చేసుకుంటాను అనుమతి ఇవ్వమన సాయిని అర్థించాడు. సాయి సరే అన్నాడు. వర్దే చాలా గడుసు పిండం. వర్దే నా దగ్గర డబ్బు లేదు ఇవ్వమని సాయినే అడిగాడు. సాయిబాబా వద్ద ఆ సమయంలో డబ్బు లేదు. సాయిబాబా అప్పుడు శ్యామరావ్ జయకర్‌ను చూపారు. అతడు ద్వారకామాయి సభామండపంలో కూర్చుని ఉన్నాడు. జయకర్ అనేకసార్లు సాయి సన్నిధిలో చూచాడు వర్దేను. అంతేగాని ఎట్టి పరిచయం లేదు ఆయనకు. వర్దే సరాసరి జయకర్ వద్దకు వచ్చి తాను సత్యన్నారాయణ పూజ చేసుకోవటానికి డబ్బును జయకర్ వద్ద నుండి తీసుకోమన్నారు సాయి అన్నాడు. డబ్బు ఎంతకావాలని అడిగాడు జయకర్ రెండు రూపాయల అయిదు అణాలు అవుతుందని వర్దే చెప్పాడు. జయకర్ జేబుల్లో ఉన్న డబ్బంతా తీసి లెక్కించాడు. సరిగ్గా రెండు రూపాయల అయిదు అణాలు మాత్రమే ఉన్నాయి. ఇది సాయినాథుని చమత్కారమని భావించాడు జయకర్. ఆ డబ్బును వర్దేకు ఇచ్చాడు. పూజలకు కావలసిన సరంజామా తెచ్చాడు వర్దే. వర్దే గడుసరి భక్తుడు. సాయిబాబానే సత్యనారాయణునిగా భావించి పూజ చేసుకుంటానన్నాడు వర్దే. కుదరదన్నాడు సాయి. కానీ భక్తుని ఒత్తిడికి సరే నన్నాడు సాయి. సాయిబాబాకు రెండు వైపులా అరటి పిలకలను పెట్టి, పాలవెల్లిని కూడా కట్టి పూజించాడు. సత్యనారాయణ వ్రత కథను మటపంలో పురోహితుడు చదివాడు. అందరూ శ్రవణం చేశారు. అది ఒక మధుర మనోహర దృశ్యం. దానిని ఊహించుకొని మనం ఆనందించాలి. సాయిబాబా మహాసమాధి అనంతరం ఎంబి. సహస్ర బుద్దే అను భక్తునకు సాయి సమాధి మందిరంలో సత్యనారాయణ పూజ నిర్వహించి నట్లు, నివేదనలు సాయి సమాధిలోనికి చేరినట్లు కల వచ్చింది. సత్యనారాయణ పూజ ఆ రోజు జరిగినట్లు సంస్థానం వారు ధృవీకరించారు.


'ఓం శ్రీ సాయి సత్యనారాయణ స్వామినే నమః ▫

- యం.పి.సాయినాథ్

26-6-25 TERA PAGE 8.qxd:26-6-25 TERA PAGE 8.qxd 1/1/02 6:01 AM Page 1



# ఆగస్టులో 'ఓజీ' సినిమా గ్రాండ్ లాంచ్



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుంది అన్నది ఆసక్తికరంగా మారింది. గురూజీతో ప్రాజెక్ట్ విషయంలో కొన్ని సందేహాలు కూడా వ్యక్తమవ్వడంతోఉంటుందా? ఉండదా? అన్న దానిపై క్లారిటీ లోపించింది. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందుతోంది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి ముహూర్తం కూడా పెట్టేసినట్లు వినిపిస్తుంది. ఫినిషింగ్ ఇవ్వడానికి వచ్చిన విలన్ ఓజీ ఆగస్టులో సినిమాను గ్రాండ్‌గా లాంచ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారుట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా హీరోయిన్ ఎంపికపై టీమ్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. కొంత మంది బాలీవుడ్ భామల పేర్లు పరిశీలిస్తున్నారుట. వాళ్లతో పాటు సౌత్ బ్యూటీలు కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. వెంకటేష్ నటించిన సినిమాలకు త్రివిక్రమ్ రైటర్‌గా పనిచేసిన సంగతి తెలిసిందే. మల్లీశ్వరి, నువ్వు నాకు నచ్చావ్ సినిమాలకు గురూజీ రైటర్‌గా పనిచేసారు. ఇప్పుడు ఏకంగా డైరెక్టర్‌గా వెంకీని డైరెక్ట్ చేయడంతో? అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇద్దరి కాంబినేష్ లో మంచి ఫ్యామిలీ కమ్ కామెడీ ఎంటర్ టైనర్ అయితే బాగుంటుందని ప్రేక్షకులు కోరుకుంటున్నారు. గతలో ఇదే జానర్ వర్కౌట్ అయింది. ఈ నేపథ్యంలో కొత్త కథతోనో... యాక్షన్ కంటెంట్‌తోనే అద్భుతాలు చేయడం కంటే ఇద్దరికీ కలిసొచ్చిన పాయింట్‌నే కథావవుస్తుగా తీసుకుంటే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకు అవకాశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వెంకీతో గురూజీ నేల విడిచి సాము చేసే అవకాశాలు చాలా తక్కువే. సంక్రాంతి వస్తున్నాం సినిమాతో వెంకటేష్ మార్కెట్ కూడా భారీగా పెరిగింది. ఆ సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా అనూహ్య వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే.

# 'డొక్కా సీతమ్మ' లాంటి సినిమాలు భారీ విజయం సాధించాలి: మురళీ మోహన్

మురళీ మోహన్, ఆమని ప్రధాన పాత్రధారులుగా ఉషారాణి మూవీస్ బ్యానర్ మీద వల్లూరి రాంబాబు, మట్టా శ్రీనివాస్ నిర్మాతలుగా టి.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ. ఈ చిత్రానికి రాహుల్ శ్రీవాత్సవ్ కెమెరామెన్‌గా పనిచేశారు. కార్తిక్ కోడకండ్ల సంగీతాన్ని అందించారు. ఎం. రవి కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. గతంలో రిలీజ్ చేసిన మూవీ టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ఇక తాజాగా మురళీ మోహన్ బర్త్ డే సందర్భంగా ఈ చిత్రం నుంచి స్పెషల్ పోస్టర్‌ను, గ్లింప్స్ నీ రిలీజ్ చేశారు. ఈక్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో మురళీ మోహన్ మాట్లాడుతూ, నా పుట్టిన రోజుని ఎప్పుడూ కూడా ఆశ్రమాల్లో చేసుకుంటూ ఉంటాను. దివ్యాంగులు, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో సెలెబ్రేట్ చేసుకుంటూ ఉంటాను. కూడా అంధుల ఆశ్రమానికి వెళ్లాల్సి ఉంది. కానీ ఓ అర గంట వచ్చి వెళ్లండని డొక్కా సీతమ్మ టీం పిలిచింది. అందుకే ఇలా వచ్చాను. చిన్న నిర్మాతలే అయినా నా బర్త్ డేను ఇలా సెలెబ్రేట్ చేస్తున్నందుకు థాంక్స్. రేలంగితో నా అనుబంధం మరువలేనిది. రామ సత్యనారాయణ ఎంతో మంది నిర్మాతలకు అండగా నిలుస్తుంటారు. డొక్కా సీతమ్మ మీద సినిమా తీయాలని చాలా మంది అనుకున్నారు. కాటన్ దొర సైతం డొక్కా సీతమ్మని పొగిడారు. సన్మానం చేస్తామని లండన్‌కు రమ్మని పిలిస్తే సైతం డొక్కా సీతమ్మ వెళ్లలేదు. ఖినేను అక్కడికి వస్తే ఇక్కడ వారి ఆకలి ఎవరు తీరుస్తారు? అని డొక్కా సీతమ్మ నిరాకరించారు. అలాంటి ఓ గొప్ప మనిషి మీద సినిమాను తీస్తుండటం ఆనందంగా ఉంది. ఇప్పుడు అంతా కమర్షియల్‌గా మారింది. అలాంటి టైంలో రాంబాబు, రవి నారాయణ ముందుకు వచ్చారు. ఇలాంటి చిత్రాలు పెద్ద విజయాన్ని సాధించాలి అని అన్నారు. దర్శకుడు టి.వి. రవి నారాయణ్ మాట్లాడుతూ, నా మొదటి హీరో మురళీ మోహన్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు. ఈ కథను చేయాలని మురళీ మోహన్ చెప్పిన క్షణం నుంచీ ఇప్పటి వరకు ఆయన నన్ను ఎంకరేజ్ చేస్తూనే ఉన్నారు. ఆయన వల్లే ఈ మూవీ ఇక్కడి వరకు వచ్చింది. ఆయన సహకారాన్ని ఎప్పటికీ మర్చిపోలేన్ను అని అన్నారు. దాసన్న మాట్లాడుతూ, డొక్కా సీతమ్మ సినిమా నుంచి రిలీజ్ చేసిన మురళీ మోహన్ ఫస్ట్ లుక్ బాగుంది. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ కార్తిక్ మాట్లాడుతూ, 'మురళీ మోహన్ లాంటి గొప్ప వ్యక్తి నటిస్తున్న చిత్రానికి నేను పని చేస్తుండటం ఆనందంగా ఉంది. డొక్కా సీతమ్మ గారు అంటే ధర్మం.. ధర్మం అంటే మురళీ మోహన్. ఇలాంటి గొప్ప చిత్రంలో పని చేసే అవకాశం ఇచ్చిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాల్లు అని అన్నారు. శివ నాగు మాట్లాడుతూ,మురళీ మోహన్ డొక్కా సీతమ్మ చిత్రంతో మరో విజయాన్ని అందుకోబోతోన్నారు. నేను త్వరలోనే ఆయన్ను డైరెక్ట్ చేయబోతోన్నాను. ఆయన మహా నటులు అని అన్నారు. లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, మురళీ మోహన్ ప్రతీ రంగంలో విజయాన్ని సాధించారు. ఇలాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఆయనెప్పుడూ కూడా సర్వేజనా సుఖినోభవంతు అని అంటుంటారు. అందుకే ఆయన అంత ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు.




# హాలీవుడ్‌లోకి వరలక్ష్మి శరత్ కుమార్

ప్రముఖ నటి వరలక్ష్మి శరత్‌కుమార్ హాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ప్రఖ్యాత బ్రిటిష్ నటుడు జెరెమీ ఐరన్స్ సరసన నటిస్తున్నారు. వెటరన్ దర్శకుడు చంద్రన్ రత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం శ్రీలంకలో చిత్రీకరించబడింది. రిజానా ఎ కేజ్‌డ్ బర్డ్ అనే ఈ సినిమా ఒక నిజమైన కథ ఆధారంగా రూపొందించబడుతోంది.

ఈ ప్రాజెక్ట్ గురించి వరలక్ష్మి మాట్లాడుతూ, ఆస్కార్ అవార్డు




గెలు చుకున్న జెరెమీ ఐరన్స్ వంటి గొప్ప నటుడితో కలిసి పనిచేయడం నిజంగా ఒక కల నెరవేరినట్టు అనిపిస్తోంది. లయన్ కింగ్ సినిమాలో స్కార్ పాత్రకు ఆయనే వాయిస్ ఇచ్చారు. ఆ సినిమా నాకు ఇష్టం. అన్ని డైలాగులు నాపక్కా గుర్తుండి పోతాయంతగా చూసాను. ఇప్పుడా సినిమాకు వాయిస్ ఇచ్చిన ఆయనతో నేనునటించడం అనేది ఒక గొప్ప అవకాశం.చంద్రన్ రత్నం దర్శకత్వంలో పని చేయడం కూడా నాకు గర్వకారణం. శ్రీలంకలోనే కాదు, ప్రపంచ సినిమాకే ఆయన కొత్త దారులు చూపిన దర్శకుడు. ఇలాంటి అద్భుతమైన అంతర్జాతీయ స్టార్స్‌తో కలిసి పనిచేసే అవకాశం నాకు దొరికినందుకు ఆనందంగా వుంది.

# ఒకే ఒక్క హిట్ అయినా పెద్ద హీరోలతో ఛాన్స

టాలీవుడ్‌లో ఆమె ఓ క్రేజీ హీరోయిన్.. ఇప్పటి వరకు సినిమాలు చేసింది. కానీ ఓన్లీ ఒకే ఒక్క సినిమా హిట్ అయ్యింది. అయినా కూడా ఈ అమ్మడికి ఛాన్స్‌లు మాత్రం తగ్గడం లేదు.. ఇప్పుడు ఇద్దరు బడా హీరోల సినిమాల్లో నటిస్తుంది. అందంలో అప్సరస ఆమె.. సోషల్ మీడియాలో ఆమె ఫోటోలకు ఫుల్ క్రేజ్. టాలీవుడ్‌లో యంగ్ బ్యూటీల హడావిడి మామూలుగా లేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ జోరు మీదున్నారు. సినిమాల రిజల్ట్‌తో సంబంధాలు లేకుండా వరుసగా ఛాన్స్‌లు అందుకుంటూ దూసుకుపోతున్నారు. ఈ అమ్మడు కూడా అంతే .. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు వచ్చింది ఈ చిన్నది. తెలుగులో వరుసగా ఆఫర్స్ అందుకుంది. సినిమాలు హిట్స్ అవ్వకపోవడంతో గ్లామర్ గేట్లు ఎత్తేసింది. తన అందాలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇండస్ట్రీలో ఎనిమిది సినిమాలు చేసింది కానీ ఒకే ఒక్క సినిమా హిట్ అయ్యింది. అయినా కూడా ఈ చిన్నదానికి క్రేజ్ తగ్గలేదు. ఇప్పుడు రెండు పాన్ ఇండియా సినిమాలు చేస్తుంది ఆమె.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇది కూడా అప్పుడు మాస్ రాజా సినిమాలో సైడ్ రోల్.. ఇప్పుడు స్టార్ హీరో.. ఏకంగా రవితేజ మూవీలో గెస్ట్‌గా.. అందంలో అప్సరస ఆమె.. నటనలోనూ ప్రేక్షకులను మెప్పించింది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు వచ్చింది. తక్కువ సమయంలోనే స్టార్‌గా మారింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ నిధి అగర్వాల్. మున్నా మైఖేల్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆతర్వాత తెలుగులో సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలుచేసింది. మిస్టర్ మజ్ను, ఆతర్వాత ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. కానీ ఈ సినిమాలో తన అందంతో ఆకటుకుంది.




# 'తమ్ముడు' నుంచి సాంగ్ రిలీజ్

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న తమ్ముడు సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తమ్ముడు సినిమా నుంచి జై బగళాము.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. జై బగళాము.. పాటకు జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు సాహిత్యాన్ని అందించగా, అజనీష్ లోకనాథ్ డివైన్ ట్యూన్‌తో కంపోజ్ చేశారు. సింగర్ అబీ వీ ఆకట్టుకునేలా పాడారు. జై బగళాము.. పాట ఎలా ఉందో చూస్తే జై బగళాము, జై శివనాయకీ, జై వనరూపిణీ, జై జయకారిణీ, విద్రుమ రూపిణి, విభ్రమ కారిణి, గగనఛత్ర వింధ్యాచలవాసిని, వీర విహారిణి, క్షుద్ర విదారిణి, సర్వజీవ సంరక్షిణి జననీ... అంటూ సాగుతుందీ పాట. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి మహిమను కీర్తిస్తూ గ్రామ జాతర వేడుక సందర్భంగా జై బగళాము.. పాటను చిత్రీకరించారు. నటీనటులు నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, బేబీ శ్రీరామ్ దిత్య, తదితరులు.

టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి మ్యూజిక్: అజనీష్ లోకనాథ్ పీఆర్వో: వంశీ కాకా, నిర్మాత దిల్ రాజు, శిరీష్.





కియారా అద్వానీ నయా లుక్

# 'వర్జిన్ బాయ్స్' నుంచి సాంగ్ లాంచ్

రాజ్ గురు బ్యానర్‌పై రాజా దారపునేని నిర్మాతగా దయానంద్ గడ్డం రచనా దర్శకత్వంలో జూన్ 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జెన్నీఫర్ ఇమాన్యుల్, రోనిత్, అన్షుల ముఖ్య పాత్రలు పోషించనున్నారు. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా జేడీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. బబ్లు, కౌశల్ మంద, ఆర్జె సూర్య, సుజిత్ కుమార్, కేదార్ శంకర్, ఆర్జె శరన్, శీతల్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం నుండి విడుదలైన దం దిగా దం పాటకు ప్రణవ్ చాగంటి లిరిక్స్ అందించగా యాసిర్ నిసర్ తన స్వరాన్ని అందించారు. మార్తాండ్ కె వెంకటేష్ చిత్రానికి ఎడిటింగ్ పని చేశారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ చిత్ర పాటలు మార్కెట్లోకి విడుదలయ్యాయి. ఈ సందర్భంగా వర్జిన్ చిత్ర నిర్మాత రాజా దారపనేని మాట్లాడుతూ, సాంగ్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చిన అందరికీ నా ధన్యవాదాలు. ఇప్పటికే వర్జిన్ బాయ్స్ చిత్రం నుండి టీజర్ ఇంకా ఒక పాటకు మంచి స్పందన లభించింది. సినిమా యూత్ ఫుల్‌గా ఉండబోతుంది. ఇప్పటికే ఈ చిత్రాన్ని చూసిన సెన్సార్ సభ్యులు ఈ చిత్రాన్ని ఎన్నో ప్రశంసలతో కొనియాడారు. ఆడవారు కూడా చిత్రాన్ని ప్రశంసించడం ప్రత్యేకంగా కనిపించింది. చిత్రంలో ఎంటర్టైన్మెంట్‌తో పాటు మంచి లవ్ స్టోరీ కూడా ఉంటుంది. చిత్రానికి సెన్సార్ నుండి ఏ సర్టిఫికెట్ వచ్చింది. చిత్రాన్ని నైజంలో ఏషియన్ సునీల్ గారు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. జులై 11వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అన్నారు. నటి జెన్నీఫర్ ఇమాన్యుల్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. మీడియా వారిని మరోసారి కలవడం నాకెంతో ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నాకు అవకాశం ఇచ్చినందుకు చిత్ర బంధం అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ చిత్రంలో నటించిన వారితో పనిచేయడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. జెడి మాస్టర్ తో కలిసి పనిచేయడం ప్రత్యేకంగా కనిపించింది అన్నారు. నటుడు శ్రీహాన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. నాకు ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన బాలుకి, మిత్రకి, రాజాకి ధన్యవాదాలు. ఈ సినిమా పూర్తిగా యూత్‌కు ఎంటర్టైన్మెంట్ కోసం చేసింది. ఈ చిత్రంలో ఏది మంచిది ఏది కానిది అనేది ఎన్నో విషయాలు చెప్పాము. ఈ సినిమా చూస్తే పూర్తిగా ఎంటర్టైన్ అవుతారు. జూలై 11వ తేదీన తప్పకుండా థియేటర్లో ఈ చిత్రంని చూడండి అన్నారు. చిత్ర దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ, సాంగ్ లాంచ్ కార్యక్రమానికి హాజరైన అందరికీ నా ధన్యవాదాలు. ఈ చిత్రం ఒక మంచి లవ్ స్టోరీతో యూత్ ఫుల్‌గా ఉండబోతుంది. సినిమా చూసినంతసేపు మీ కాలేజీ రోజు గుర్తొస్తాయి. ఈ చిత్రం కోసం నిర్మాత రాజా అలాగే నటీనటులు అందరితో పని చేయడం నాకు ఎంత సంతోషకరంగా కనిపించింది. మీరందరితో కలిసి పనిచేసి మంచి సినిమాను ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ఎంతో గర్వ పడుతున్నాను. విడుదలైన పాట ప్రేక్షకులందరికీ నచ్చిం దని అనుకుంటున్నాను. జులై 11వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్రానికి మంచి సంగీతాన్ని అందించిన స్మరణ్ సాయికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. చిత్రంలో మంచి బిజీఎంతో పాటు మొత్తం ఆరు పాటలు ఉంటాయి. అలాగే చిత్రం కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి మరోసారి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. నటుడు గీతానంద్ మాట్లాడుతూ, నేను ఇంతకుముందు చేసిన రథం సినిమాకు కూడా ఇదే నిర్మాత రాజా నిర్మించారు. గత సంవత్సరం గేమ్ ఆన్ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాను. ఇప్పుడు వర్జిన్ బాయ్స్ చిత్రం ద్వారా మరోసారి మీ ముందుకు రాబోతున్నాను. విడుదలైన ఈ దం దిగ దం పాటలు ఎంతటి పార్టీ మూడ్ ఉందో సినిమా అంతా కూడా అలాగే ఉంటుంది. సినిమా చూసి ఎంతో మంచి అనుభూతిని పొందుతారు.




# శ్రీలీల తల్లి చాటు బిడ్డే!

శ్రీలీల తల్లి చాటు బిడ్డ. కూతురంటే ఎంత గారబమో! కోపం వస్తే శివంగిలా మారిపోతుందని కొన్ని ఫన్నీ వీడియోలు చూస్తేనే వాళ్లిద్దరి మధ్య అనుబంధం ఎంత గొప్పగా ఉందన్నది అర్థమవుతుంది. అమ్మ మాటను శ్రీ లీ జవదాటదు. శ్రీలీలను హీరోయిన్ని చేసింది కూడా తల్లే. అమ్మ ప్రణాళిక ప్రకారం శ్రీలీల నడుచుకోవడంతోనే నేడు ఈ స్థానంలో ఉంది. చిన్నప్పుడే డాన్సింగ్ పై స్పెషల్ ట్రైనింగ్ ఇప్పించింది. అటుపై క్లాసికల్ డాన్స్ సహా రకరకాల డాన్సులను ఆ వయసులోనే అవపోశాన పట్టేసింది. నటిగా అవసరమైన ట్రైనింగ్ లన్నీ ఇప్పించింది మామ్. వెండి తెరపై హీరోయిన్‌గా చూసుకుని ఎంతో మురిసిపోతుంది ఆ తల్లి. తాను సాధించలేనిది కుమార్తె రూపంలో సాధించిందా? అన్న సందేహం వచ్చేస్తుంది ఒక్కోసారి. అంతగా తల్లి ప్రభావం శ్రీలీలపై ఉంది. శ్రీలీలను తానే స్వయంగ హీరోయిన్‌ని చేసింది. ఇది నిజంగా గొప్ప విషయమే. సినిమా అంటే రకర కాల అపోహాలుంటాయి. వాటి వేటిని పట్టించుకోకుండా స్వర్ణలత కుమార్తెను ముందుకు నడిపించారు.గేమ్ ఛేంజర్.. అప్పుడే నా సిక్స్ సెన్స్ చెప్పింది. దిల్ రాజు అలా శ్రీలీల కెరీర్‌లో మామ్ కీ రోల్ పోషించారు. ఇండస్ట్రీలో ఇలాంటి గైడెన్స్ ఎంతో పనికొస్తుంది. బాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌ను కూడా ఇలాగే డాడ్ బోనీ కపూర్ వెనుకుండి నడిపిస్తున్నాడు. టాలీవుడ్‌లో తరుణ్ ఫాంలో ఉన్నం కాలం మామ్ రోజా రమణి గైడెన్స్‌తోనే అంత పెద్ద స్టార్ అయ్యాడని అంటారు.కెరీర్ పట్టాలు తప్పడానికి కారణం కూడా ఆమె కారణంగా అప్పట్లో వార్తలొచ్చాయి. తాజాగా శ్రీలీల అఖిల్ హీరోగా నటిస్తోన్న లెనిన్ సినిమా నుంచి తప్పుకుందనే వార్తలొస్తున్నాయి. అందుకు కారణం శ్రీలీల తల్లి పేరు తెరపైకి వస్తోంది. మహావతార్ యూనివర్స్‌తో హోంబలే సంచలనం శ్రీలీలకు టాలీవుడ్ కంటే బాలీవుడ్ ఇతర భాషల్లోనే మంచి కెరీర్ ఉంటుందని భావించి ఆ దిశగా మూవ్ చేస్తున్నారనివినిపిస్తుంది. మరి ఈప్రచారంలో నిజమెంతో తేలాలి. తెలుగు అమ్మాయిలకు తెలుగు నిర్మాతలు అవకాశాలివ్వరు అనే ఆరోపణ చాలా కాలంగా ఉంది. కానీ శ్రీలీల విషయంలో ఇదితప్పే. శ్రీలీలకు కొన్ని మంచి అవకాశాలు కల్పించింది అన్నది వాస్తవం. ప్రస్తుతం చేతిలో కొన్ని తెలుగు సినిమాలున్నాయి. కానీ శ్రీలీలభవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే హిందీ, తమిళ చిత్రాల వైపు ఆసక్తిగా ఉన్నట్లు కనిపిస్తుంది.



26-6pg10.qxd OK:26-6pg10.qxd 1/1/02 6:14 AM Page 1



# ర్యాంకింగ్స్‌లో 7వ స్థానానికి రిషబ్







## ఆల్ రౌండర్ల అగ్రస్థానంలో రవీంద్ర జడేజా

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో తొలి టెస్టుల్లో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలతో చెలరేగిన భారత స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా ఏడో ప్లేస్‌కు చేరుకున్నాడు. ఈ మేరకు ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ సైతం టాప్20లోకి ప్రవేశించాడు. లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గిల్ సెంచరీ చేశాడు. టాప్ 20 టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో భారతదేశం నుంచి ముగ్గురు బ్యాట్స్‌మెన్ మాత్రమే ఉన్నారు. పంత్, గిల్‌తో పాటు యశస్వి జైస్వాల్ నాలుగోస్థానంలో ఉన్నాడు. లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి సైతం సెంచరీ చేశాడు. అయితే టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు జరుగలేదు. హెడింగ్లీ టెస్ట్‌లో 14వసారి ఐదు వికెట్లు తీసిన తర్వాత భారత ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ విజయంలో కీలకపాత్ర పోషించిన బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ ఓలీ పోప్ మూడు స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి, జామీ స్మిత్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 27వ స్థానానికి చేరుకున్నారు. ఇంగ్లండ్ సీనియర్ ప్లేయర్ జో రూట్ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. హ్యారీ బ్రూక్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ మూడోస్థానంలో ఉన్నాడు. లీడ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బాల్, బ్యాట్‌తోనూ రాణించగా, ఆల్‌రౌండర్ల జాబితాలో మూడుస్థానాలు మెరుగుపరుచుకొని ఐదోప్లేస్‌కు చేరాడు. టెస్ట్ ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా ప్లేయర్ రవీంద్ర జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. గాలె టెస్టులో 163 పరుగులు చేసిన బంగ్లా ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోగా, నజ్ముల్ హుస్సేన్ శాంటో ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేసి 21 స్థానాలు ఎగబాకి 29వ స్థానానికి చేరుకున్నాడు.

## ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్ల పతకాల జోరు

**న్యూఢిల్లీ:** సీనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో 3వ రోజు భారత్ అథ్లెట్ల పతకాల జోరు కొనసాగింది. వివిధ ఈవెంట్లలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధించారు. ఈ టోర్నీలో కర్ణాటకకు చెందిన ఎస్ రుజుల అత్యంత వేగవంతమైన ఈత అమ్మాయిగా నిలిచి అత్యుత్తమ భారతీయ ప్రదర్శన ఇచ్చింది. 2008లో సింగపూర్‌లో శిఖా టాండన్ నెలకొల్పిన 0.01 సెకన్ల రికార్డును రుజుల 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో 26.36 సెకన్లలో పూర్తి చేసి బద్దలు కొట్టింది. రైల్వేస్‌కు చెందిన అవంతిక సుధీర్ చవాన్ (26.58సె), కర్ణాటకకు చెందిన దేశింఘు (26.69సె) వరుసగా రజత మరియు కాంస్య పతకాలతో సరిపెట్టుకున్నారు. పురుషుల 400 మీటర్ల ఫ్రీస్టైల్‌లో గుజరాత్‌కు చెందిన ఆర్యన్ నెహ్రా 3:55.96 సెకన్ల సమయంతో స్వర్ణాన్ని సాధించాడు. ఢిల్లీకి చెందిన కుషాగ్ర రావత్ (3:56.84సె), కర్ణాటకకు చెందిన అనీష్ ఎస్ గౌడ (3:57.17సె) వరుసగా రజత, కాంస్యం గెలుచుకున్నారు. మహిళల 200 మీటర్ల బటర్‌ఫ్లై పోడియంను రైల్వేకు చెందిన ఆస్తాచౌదరి (2:20.63సె), తమిళనాడుకు చెందిన రోషిణి బాలసుబ్రమణియన్ (2:20.77సె), ఒడిశాకు చెందిన శ్రుష్టి ఉపాధ్యాయ (2:23.11సె) సొంతం చేసుకున్నారు. పురుషుల 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో శ్రీహరి నటరాజ్ 25.70 సెకన్లలో సాధించాడు. మహారాష్ట్రకు చెందిన రిషబ్ అనుపమ్ (26.02సె), కర్ణాటకకు చెందిన ఆకాష్ మణి (26.12సె) వరుసగా రజత, కాంస్యం గెలుచుకున్నారు. 200 మీటర్ల బటర్‌ఫ్లైలో ఒలింపియన్ సజన్ ప్రకాష్ 1:58.98 సెకన్లతో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. రైల్వేకు చెందిన బిక్రమ్ చాంగ్‌మై (2:02.13 సెకన్లు), కర్ణాటకకు చెందిన దర్శన్ ఎస్ (2:03.11 సెకన్లు) వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. మహిళల 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో కర్ణాటకకు చెందిన విహిత (29.99 సెకన్లు) స్వర్ణం, గోవాకు చెందిన సంజన ప్రభుగాంకర్ (30.68 సెకన్లు) రజతం, బెంగాల్‌కు చెందిన సౌబ్రిటీ మండల్ (30.70 సెకన్లు) రజతం సాధించారు. ఢిల్లీకి చెందిన భవ్య సచ్‌దేవా 17:35.07 సెకన్లలో గమ్యాన్ని చేరుకోవడం ద్వారా 10 ఏళ్ల మహిళల 1500 మీటర్ల ఫ్రీస్టైల్ మీట్ రికార్డును బద్దలు కొట్టింది. ఇది ఛాంపియన్‌షిప్‌లలో భవ్యకు రెండవ స్వర్ణం మరియు మొత్తం మీద మూడవ పతకం. అంతకుముందు ఆమె 400 మీటర్ల ఫ్రీస్టైల్‌లో స్వర్ణం మరియు 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో రజతం సాధించింది. ఇక రజతం కోసం హోరాహోరీగా జరిగిన రేసులో తెలంగాణకు చెందిన వృత్తి అగర్వాల్ (17:41.36) కర్ణాటకకు చెందిన తాన్య షడక్షరిని (17:41.45) ఓడించింది.

## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మురాద్, అనుష్కలకు స్వర్ణాలు



**న్యూఢిల్లీ:** జాతీయ అండర్ 20 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో మురాద్ కొత్త మీట్ రికార్డును నెలకొల్పగా, మహిళల హ్యామర్ త్రోలో అనుష్క అదే స్థానాన్ని దక్కించుకుంది. ప్రయాగ్‌రాజ్ లోని మదన్ మోహన్ మాలవ్య స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన 23వ జాతీయ జూనియర్ (అండర్ 20) ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లలో గుజరాత్‌కు చెందిన మురాద్ సిర్మాన్ మరియు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అనుష్క యాదవ్ కొత్త మీట్ రికార్డులను సృష్టించారు. పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో మురాద్ 50.75 సెకన్ల అద్భుతమైన సమయంతో స్వర్ణం సాధించాడు, 2012లో దుర్గేష్ కుమార్ పాల్ నెలకొల్పిన 51.26 సెకన్ల మీట్ రికార్డును బద్దలు కొట్టాడు. అలాగే మహిళల హ్యామర్ త్రోలో, అనుష్క 60.46 మీటర్ల దూరం నమోదు చేయడం ద్వారా అంచనాలను అధిగమించింది. 2022 నుండి తాన్యచౌదరి కలిగి ఉన్న 57.09 మీటర్ల మీట్ మార్కును అధిగమించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన 2025 ఉత్తరాఖండ్ జాతీయ క్రీడలలో 62.89 మీటర్లు విసిరి అనుష్క ఇప్పటికే జూనియర్ జాతీయ రికార్డును కలిగి ఉండగా, ఇక్కడ ఆమె ఫామ్ ఆమె ఆధిపత్యాన్ని మరింత ధృవీకరించింది.




## టెస్టుల్లో టీమిండియా చెత్త రికార్డు

### బ్యాటర్లు రాణించినా ఫీల్డింగ్, బౌలర్ల వైఫల్యం

**న్యూఢిల్లీ:** టెస్టు క్రికెట్‌లో టీమిండియా చెత్త రికార్డును నమోదు చేసుకుంది. అంతకుముందు ఈ చెత్త రికార్డు ఆస్ట్రేలియా పేరిట ఉండేది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఓటమి చెందడంతో టెస్టు క్రికెట్‌లో భారత్ చెత్త రికార్డు సంపాదించింది. ఒక టెస్టు మ్యాచ్‌లో ఐదు సెంచరీలు చేసి ఓటమిపాలైన తొలి జట్టుగా భారత్ నిలిచింది. ఐదు టెస్టు మ్యాచ్‌ల్లో భాగంగా లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో ఇండియా ఓటమిపాలైంది. ఇందులో భారత్ బ్యాటర్లు అద్భుతంగా రాణించి సెంచరీల మోత మోగించారు. కానీ, ఫీల్డింగ్, బౌలింగ్‌లో ఆశించిన స్థాయిలో ప్రదర్శన కనబర్చలేదు. రెండో ఇన్నింగ్స్‌లో 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఐదోరోజు మ్యాచ్‌లో ఇంగ్లాండ్ సునాయసంగా ఛేదించింది. దీంతో తొలి టెస్టులో విజయాన్ని అందుకుంది. తొలి ఇన్నింగ్స్ రిషబ్ పంత్ 134, రెండో ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశాడు. యశస్వీ జైస్వాల్ తొలి ఇన్నింగ్స్‌లో 101, శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో 147, కేఎల్ రాహుల్ రెండో ఇన్నింగ్స్‌లో 137 పరుగులు. ఇలా రెండు ఇన్నింగ్స్‌లలో ఐదుగురు బ్యాటర్లు సెంచరీలు చేసినా టెస్టు మ్యాచ్‌లో భారత్ జట్టు ఓటమిచెందింది. అయితే ఈ చెత్త రికార్డు ఇప్పటి వరకూ ఆస్ట్రేలియా పేరిట ఉండేది. 1928-29లో జరిగిన యాషెస్ మ్యాచ్‌లో నాలుగు సెంచరీలు చేసినప్పటికీ ఆ జట్టు ఓడిపోయింది. డాన్ బ్రాడ్‌మాన్ ఆ మ్యాచ్‌లో తన తొలి సెంచరీ చేశాడు. ఇక ప్రస్తుత టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 471 పరుగుల భారీస్కోరు చేయగా, ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌటైంది. ముఖ్యంగా ప్రసిద్ధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. కర్ణాటక పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ తొలి ఇన్నింగ్స్‌లో 20 ఓవర్లు బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టినప్పటికీ, ఏకంగా 128 పరుగులు ఇచ్చాడు. అతని ఎకానమీ రేటు 6.40గా నమోదైంది. ఇది టెస్ట్ క్రికెట్‌లో అత్యంత చెత్త గణాంకాలలో ఒకటిగా నిలిచింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ ప్రసిద్ధ్ తన వైఫల్యాన్ని కొనసాగించాడు. 6 ఓవర్లు వేసి వికెట్ తీయకుండా 38 పరుగులు ఇచ్చాడు. మరోవైపు, పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన లార్డ్ శార్దూల్ ఠాకూర్ బంతితో పాటు బ్యాట్‌తోనూ విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో కెప్టెన్ అతనికి కేవలం 6 ఓవర్లు మాత్రమే ఇచ్చాడు. అందులో శార్దూల్ వికెట్ తీయకుండా 38 పరుగులు సమర్పించుకున్నాడు (ఎకానమీ 6.33)గా ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో అయితే పరిస్థితి మరింత దారుణంగా మారింది. కేవలం 3 ఓవర్లు వేసి 17 పరుగులు ఇచ్చాడు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయాడు.

## 'నేషన్స్ హాకీ'లో భారత్ ఓటమి

### 1-5 తేడాతో స్పెయిన్ విజయం

**న్యూఢిల్లీ:** 4నేషన్స్ హాకీ టోర్నమెంట్‌లో భారత జూనియర్ పురుషుల జట్టు స్పెయిన్ చేతిలో పరాభవం చెందింది. ఈ టోర్నీలో భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు తమ మూడవ మరియు చివరి పూల్ దశ మ్యాచ్‌లో స్పెయిన్ చేతిలో 1-5 తేడాతో ఓడిపోయింది. స్పెయిన్ ఫ్రంట్ ఫుట్ ద్వారా ఆటను ప్రారంభించింది, మొదటి నిమిషాల్లోనే వరుసగా రెండుసార్లు గోల్ చేసింది. 2వ నిమిషంలో పెరె అమాట్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత శాంటి మార్టిన్ 3వ నిమిషంలో ఫీల్డ్ గోల్ చేసి స్పెయిన్‌కు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. రెండవ క్వార్టర్‌లో రెండు జట్లు ఎండ్‌టుఎండ్ హాకీలో పాల్గొన్నాయి. ఇరు జట్లు గోల్ కోసం ప్రయత్నిస్తూ ఆధిక్యాన్ని పెంచుకోవాలని చూసినా ఏ జట్టు కూడా తమ అవకాశాలను మలచుకోలేకపోయింది. దీంతో హాఫ్ టైం ముగిసే సమయానికి స్కోరు 2-0తో స్పెయిన్‌కు అనుకూలంగా ఉంది. మూడో క్వార్టర్‌లో స్పెయిన్ తిరిగి నియంత్రణ సాధించి,



భారత్ రక్షణాత్మక లోపాలను సద్వినియోగం చేసుకుంది. పెరే అమత్ (42వ నిముషం) మరో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడం ద్వారా మ్యాచ్‌లో తన రెండవ గోల్‌ను జోడించాడు. ఒక నిమిషం తర్వాత, జోసెప్ మార్టిన్ (43వ నిముషం)తో స్పెయిన్ ఆధిక్యాన్ని 4-0కి పెంచి ఫీల్డ్ గోల్ చేశాడు. ఇక నాల్గవ మరియు చివరి క్వార్టర్‌లో, మారియో మెనా (51వ నిముషం) చేసిన మరో పెనాల్టీ కార్నర్ ద్వారా స్పెయిన్ ఐదవ గోల్‌తో అంతరాన్ని మరింత పెంచింది. అరైజీత్ సింగ్ హుండాల్ (52వ నిముషంలో) ఫీల్డ్ గోల్ చేసి లోటును తగ్గించి క్లీన్ స్వీప్‌ను నివారించడంతో భారత్ దాదాపు వెంటనే ఒక గోల్‌ను వెనక్కి తీసుకోగలిగింది. ఈ ఫలితంతో, భారతదేశం తన పూల్ దశ మ్యాచ్‌లను ముగించింది.

# వాణిజ్యం

## టాటాప్లేకు పెరుగుతున్న నష్టాలు

### ఈ యేడాదిలోనే 529.43 కోట్ల నష్టం

**ముంబై, జూన్ 25:** డిజిటల్ రంగంలో మూడో అతిపెద్ద కంపెనీగా ఉన్న టాటాప్లే నష్టాలు పెరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం నష్టం 529.43 కోట్లకుపెరిగింది. ఇతర డిటిహెచ్ ఆపరేటర్లు డిష్‌టివి, ఎయిర్‌టెల్ డిజిటల్‌టివి, డివి ఫ్రీడిష్‌లతో ఇపుడు పోటీపడుతోంది. 2024లో కంపెనీకి 353.88 కోట్లనష్టం వాటిల్లింది. కార్యకలాపాల ద్వారా వచ్చే రాబడులు 5.15 శాతం తగ్గి 4082.5కోట్లకు పెరిగాయి. నష్టాలకు తగిన కారణాలు మాత్రం కంపెనీ చెప్పలేకపోతోంది. మొత్తం ఆదాయం అన్ని వనరులనుంచి వచ్చిన రాబడులు కూడా 5.03శాతం తగ్గి 4109.3 కోట్లకు చేరింది. టాటాప్లే వ్యాపార ప్రకటనల ప్రమోషన్ ఖర్చులు 29.2 శాతం తగ్గి 124.28 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది 175.54 కోట్లుగా ఉన్నాయి. మొత్తం వ్యయాలు కూడా గణనీయంగా తగ్గించుకోగలిగింది. 3శాతం తగ్గి 4619.22కోట్లకు చేరాయి. అయితే కంపెనీ తన రుణభారాన్ని గణనీయంగా తగ్గించుకుంటున్నది. 3445.60 కోట్లనుంచి 4010.21 కోట్లుగా ఉంది. కంపెనీ మాతృసంస్థ టాటాసన్స్‌కు 60శాతం వాటాలున్నాయి. గత ఏడాది టాటాప్లేలో బైట్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా 10శాతం వాటాలు కొనుగోలు చేసింది. ఈ డీల్‌లో 100 మిలియన్ డాలర్ల డీల్‌గా నిలిచింది. టాటాసన్స్ తర్వాత నెట్‌వర్కక డిజిటల్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసెస్ ఎఫ్‌జడ్, టిఎస్ ఇన్వెస్ట్ మెంట్స్ కంపెనీలో రెండో అతిపెద్ద వాటాదారులు వారు 20శాతంచొప్పున వాటాలు కలిగి ఉన్నారు. ప్రస్తుతం టాటాసన్స్, టిఎస్ ఇన్వెస్ట్ రెండే అతిపెద్ద ప్రమోటర్లుగా ఉన్నారు. ఎయిర్‌టెల్, టాటాప్లేరెండింటినీ విలీనంచేయాలని గతంలో చర్చలు జరిగాయి. తర్వాత సంతృప్తి కరంగా చర్చలు లేకపోవడంతో విలీనం డీల్‌ను రద్దు చేసుకుంటున్నట్లు తెలిపారు.




## అనిల్ అంబానీ బకాయిలు చెల్లింపు

**న్యూఢిల్లీ, జూన్ 25:** ఒకప్పుడు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న అనిల్ అంబానీ కంపెనీ ఇప్పుడు సరికొత్తగా మార్కెట్లోకి తిరిగొస్తోంది. అనిల్ అంబానీ కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనుబంధ సంస్థ జెఆర్ టోల్ రోడ్ ప్రైవేట్ లిమిటెడ్ (జెఆర్‌టిఆర్) ఇటీవల వడ్డీతో సహా రూ.273 కోట్ల బకాయి రుణాన్ని తిరిగి చెల్లించింది. ఇది యెస్ బ్యాంక్ ఇచ్చిన రుణం. ఇది మాత్రమే కాదు, గ్రూప్‌లోని మరో కంపెనీ ఇప్పుడు ఫ్రాన్స్‌కు చెందిన ప్రసిద్ధ ఏరోస్పేస్ కంపెనీ డసాల్ట్ ఏవియేషన్‌తో కలిసి ఇండియాలో బిజినెస్ జెట్‌లను తయారు చేయబోతోంది. 2013 సంవత్సరంలో జెఆర్‌టిఆర్ జైపూర్ నుండి రింగాస్ వరకు 52 కి.మీ పొడవైన హైవేను నిర్మించింది. ప్రారంభంలో అంతా బాగానే జరిగింది, కానీ కాలక్రమేణా ఖర్చు పెరిగింది, ఆదాయం తగ్గింది. రుణం తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్‌లు జరిగాయి. బ్యాంక్ ఈ రుణాన్ని విశితి అంటే బ్యాడ్ లోన్‌గా ప్రకటించింది. పరిస్థితి చాలా తీవ్రంగా మారింది, కంపెనీ ఎన్‌హెచ్ఎఐపై కూడా కేసు వేసింది. జెఆర్‌టిఆర్ ఎస్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకుని మొత్తం రుణాన్ని తిరిగి చెల్లించింది. ఇప్పుడు ఆ గ్రూప్‌లోని మరో కంపెనీ రిలయన్స్ ఏరోస్ట్రక్చర్ లిమిటెడ్ (ఆర్ఎఎల్), డస్సాల్ట్ ఏవియేషన్‌తో కలిసి నాగ్‌పూర్‌లో




ఫాల్కన్ 2000 బిజినెస్ జెట్‌లను తయారు చేయనున్నట్లు ప్రకటించింది. మొదటి మేడ్ ఇన్ ఇండియా ఫాల్కన్ జెట్ 2028 నాటికి విమానాలను తయారు చేస్తుందని అంచనా. ఈ ప్లాంట్ ఫాల్కన్ 2000 తయారీకి మాత్రమే కాకుండా, దస్సాల్ట్ ఫాల్కన్ 6ఎక్స్, 8ఎక్స్ వంటి ఇతర మోడళ్ల తయారీకి కూడా అత్యుత్తమ కేంద్రంగా మారుతుంది. ఇది భారతదేశం అమెరికా, ఫ్రాన్స్, కెనడా, బ్రెజిల్ వంటి సొంత వ్యాపార జెట్‌లను తయారు చేసే దేశాల లీగ్‌లోకి తీసుకువస్తుంది.

## 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్: పియూష్ గోయల్

**న్యూఢిల్లీ, జూన్ 25:** 2027 నాటికి భారత్ మూడో అతి పెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో భారత్ 5 లక్షల కోట్ల డాలర్ల ఎకానమీని సాధించే దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం, వ్యాపార సంఘాలు, పరిశ్రమలు సహా 140 కోట్ల మంది భారతీయులు.. ప్రధాని మోడీ వికసిత్ భారత్ దార్శనికతతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. శక్తివంతమైన ఆర్థికవ్యవస్థగా మారేందుకు భారత్ సున్నితమైన సమస్యలు ఉన్న ప్రతిచోటా.. ప్రపంచదేశాలతో పోటీపడగలిగేలా తనను తాను మలుచుకుందని గోయల్ అన్నారు. నేడు భారత్ అంతర్జాతీయంగా అత్యున్నతస్థాయిలో ఉందని పేర్కొన్నారు. విదేశాలలో భారతీయ పౌరుల భద్రతకు ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు ఇటీవల కేంద్రప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధు ఉదాహరణ అని తెలిపారు. ఆపరేషన్ సింధు ద్వారా ఇరాన్, ఇజ్రాయెల్‌లలో చిక్కుకున్న భారతీయులను మోడీ ప్రభుత్వం సురక్షితంగా తమ స్వస్థలాలకు తీసుకువచ్చిందని అన్నారు.




బలమైన స్థూల ఆర్థిక పునాదితో దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థ దృఢంగా ఉందని గోయల్ అన్నారు. ఇప్పటివరకు లేని విధంగా దేశంలో ద్రవ్యోల్బణం అత్యల్పంగా 3 శాతానికి తగ్గిందని తెలిపారు. భారత్ 5 లక్షల కోట్ల డాలర్ల ఎకానమీని అందుకోవడం కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, వ్యాపార నిర్వహణ ఖర్చులు తగ్గడం, కార్మికులతో తయారీకి ప్రాధాన్యం, ప్రపంచ మార్కెట్‌పై దృష్టిసారించడం వంటి చర్యలు ఎంతో కీలక మని పేర్కొన్నారు. ప్రస్తుతం వృద్ధి చెందుతున్న దేశీయ డిజిటల్ మార్కెట్.. రాబోయే దశాబ్ద కాలంలో భారత్‌కు చాలా కీలకమన్నారు. మార్చి కల్లా వైమానిక దళానికి 6 తేజస్ విమానాలు ప్రపంచంలో జపాన్‌ను అధిగమించి భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించిందని ఇటీవల నీతిఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. దేశ స్థూల దేశీయోత్పత్తి 4.19 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.356 లక్షల కోట్ల)కు చేరుకుందని.. జపాన్ కంటే 4.187 బిలియన్ డాలర్లు (సుమారు రూ.35,600 కోట్లు) అధికంగా మన ఆర్థికవ్యవస్థ ఉందన్న అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) అంచనా గణాంకాలను ఆయన ఉదహరించారు.

## రాణించిన అన్ని రంగాల షేర్లు




**ముంబై, జూన్ 25:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారిన వేళ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ రాణించాయి. చమురు ధరలు దిగి రావడమూ మన మార్కెట్ సూచీలకు కలిసొచ్చింది. అన్ని రంగాల షేర్లు రాణించగా.. ఐటీ, మీడియా రంగ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లు కూడా ఒకటిన్నర శాతం మేర రాణించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా లాభ పడగా, నిఫ్టీ 25,250 స్థాయికి చేరువైంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలమైన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 82,448.80 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,055.11) వద్ద ఓ మోస్తరు లాభాల్లో ప్రారంభమైందది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 82,815.91 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 700 పాయింట్ల లాభంతో 82,755.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 200 పాయింట్ల లాభంతో 25,244.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.07గాఉంది. బీఈఎల్, కోటక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్ టెల్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.60 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3340డాలర్లవద్ద ట్రేడవుతోంది.

## ఇంధన రంగంలో అతిపెద్ద జాయింట్ వెంచర్!

**ముంబై, జూన్ 25:** అదానీ టోటల్‌గ్యాస్, జియో బిపిలు వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి వచ్చాయి. ఇకపై సంయుక్తంగా రిటైల్ ఔట్‌లెట్ల మార్కెటింగ్‌లో కొనసాగుతాయి. పెట్రోలు, డీజిల్, సిఎన్‌జిలను వాటి చమురు ఔట్‌లెట్లలో జాయింట్ విక్రయాలు జరుపుతాయి. దీని ప్రకారం అదాని టోటల్‌గ్యాస్ పెట్రోలు బంకుల్లో జియోబిపి హైలెవ్ పెట్రోలు, డీజిల్‌లను కూడా విక్రయిస్తారు. అలాగే జియోబిపి ఔట్‌లెట్లు అదానీ టోటల్‌గ్యాస్‌కు సంబంధించిన సిఎన్‌జిని విక్రయిస్తాయి. అదానీగ్రూప్, ఫ్రెంచ్ మేజర్ టోటల్ ఎనర్జీస్ సంస్థలు జాయింట్ వెంచర్‌లో అదానీ టోటల్ కొనసాగుతోంది. ఇపుడు ఈ కంపెనీ బయోగాస్, ఈవీఛార్జింగ్ స్టేషన్‌లు, రవాణా రంగానికి ఎల్ఎన్‌జిలను సరఫరా చేస్తోంది. అలాగే జియో బిపి అంటే రిలయన్స్, గ్లోబల్ ఎనర్జీ దిగ్గజం బ్రిటిష్ పెట్రోలియం కంపెనీతో జాయింట్ వెంచర్‌లో నడుస్తోంది. ఇంధన రిటైలింగ్, తక్కువ కర్బన ఉద్గారాలు వదిలే ఇంధన ఉత్పత్తులు తమతమ స్టోర్లలో విక్రయిస్తోంది. ఇకపై జాయింట్ వెంచర్ వల్ల కస్టమర్లకు హైక్వాలిటీ ఇంధన ఉత్పత్తులను అందించగలుగుతామని జియోబిపి ఛైర్మన్ శార్థక్ మెహూరియా వెల్లడించారు. అదానీ గ్యాస్‌కు సంబంధించి సిఇఒ సురేష్ పి మంగ్లాని మాట్లాడుతూ, కస్టమర్లకు మరిన్ని ప్రయోజనాలు అందించ గలుగుతున్నట్లు వెల్లడించారు. ఆదానికంపెనీకి ప్రస్తుతం 650 సిఎన్‌జి స్టేషన్లు ఉన్నాయి. జియోబిపికి 2000 కుపైగా ఇంధన స్టేషన్లున్నాయి. ఈ రెండు కలిపి జాయింట్ వెంచర్‌లో ఇపుడు మొబిలిటీ రంగానికి అత్యంత విలువైన ఇంధన ఉత్పత్తులు అందించ గలుగుతున్నట్లు వెల్లడించాయి. కంపెనీకి 125 జిల్లాల్లో 53 జిఎ స్టేషన్లు ఉన్నాయి.



## ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ

**ముంబై, జూన్ 25:** ఎఐ 171 విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ చేతుల్లోకి తీసు కొన్నారు. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈనిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల సురక్షితను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగం లోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటి నుంచో వస్తున్నసంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ఫైనాన్స్ కుంభ కోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయట పడేసిన రికార్డు ఉంది. ఎయిరిండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్, టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో కలిసి పనిచేయనున్నారు. ఆ గ్రూపులో ఎయిరిండియా సంస్థకు ఇప్పుడు ప్రజల విశ్వాసం చూరగొనేందుకు వేగంగా, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. అది గ్రూప్ ఛైర్మన్ మాత్రమే చేయగలరు. ఈ నేపథ్యంలో ఆయనే ఎయిర్‌లైన్స్ ప్రధాన కార్యాలయం నుంచి పనిచేయనున్నట్లు తెలుస్తోంది. భద్రతకు సంబంధించినఅంశాలపై ప్రస్తుతం సీఈవో వివిధ విభాగాల అధిపతులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.